సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 261

శనివారం | 12 జూలై 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ విదియ రా.1.47 వరకు, ఉత్తరాషాఢ ఉ.7.28 వరకు వర్జ్యం ఉ.11.31 నుంచి 1.08
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.32 నుంచి 7.17 వరకు

## నేడు భారీ
# రోజ్‌గార్ మేళా

● ప్రభుత్వ విభాగాలు - వివిధ సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు ప్రధాని అభినందనలు ● 51,000కిపైగా నియామక లేఖలను పంపిణీ చేయనున్న ప్రధానమంత్రి మోడీ ● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు


6 లో

## ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

● ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో ● ఈనెల 27వ తేదీన అర్హత పరీక్ష ● ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి ● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


3 లో

## 14 నుండి
# రేషన్ కార్డులు

● తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల జారీ ● రాష్ట్ర వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ● 11.30 లక్షల మందికి ప్రయోజనం ● తుంగతుర్తిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా 11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. త్వరలో పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది.


2 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

● ఐటీ షేర్ల ఎఫెక్ట్ ● మెప్పించలేకపోయిన టీసీఎస్ క్యూ1 ఫలితాలు ● 689 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 205 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## అమెరికా స్వయంకృతాపరాధం


6 లో

● ప్రస్తుతం డాలర్‌కు ప్రత్యామ్నాయ పరిస్థితి ● గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ

ప్రత్యర్థి దేశాలను బెదిరించేందుకు అమెరికా చేపట్టే ఆర్థిక చర్యలే.. వాటిని డాలర్ ప్రత్యామ్నాయం వైపు నెడుతున్నట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటీవ్ సంస్థ అభిప్రాయపడింది.

## 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

వివరాలు 6లో

## మయన్మార్‌లో మఠంపై దాడి
## 23 మంది మృతి

● గత కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధం ● సైన్యం, ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం ● స్థానిక మఠంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులైన ప్రజలు

## భారత్‌కు నష్టం అంటే ఆధారం చూపండి


6 లో

### అజిత్ దోభాల్ సవాల్

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు.

## పర్యావరణహిత నిర్మాణాలే
# పరిష్కారం

● 2024-25లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం ● కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం ● యువ సివిల్ ఇంజనీర్లు వినూత్నంగా ఆలోచించాలి ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు


2 లో

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## తెలంగాణలో మరో 18 దత్తత కేంద్రాలు


2 లో

● రెండు బాలల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు ● ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు, 2 బాలల సంరక్షణ కేంద్రాలు (చిల్డ్రన్ హోమ్స్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

## రోహిత్ వేముల ఆత్మహత్యకు
# రాంచంద్రరావు కారణం

● ఆతనికి రాష్ట్ర బిజేపీ అధ్యక్ష పదవా? ● ఉప ముఖ్యమంత్రి భట్టి సంచలన ఆరోపణలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావును నియామించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్యలో ముఖ్య పాత్ర పోషించిన రాంచందర్ రావుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఢిల్లీ లో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై ఏఐసీసీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న వేముల రోహిత్ అనే దళిత యువకుడిని దేశ ద్రోహిగా చిత్రీకరించిన ఆనాటి ఏబీవీపీ లీడర్ సుశీల్ కుమార్, నాటి ఎమ్మెల్సీ రాంచందర్ రావులకు కీలక బాధ్యతలు ఇవ్వడం దుర్మార్గమన్నారు.


2 లో

## సీఎం సిద్దూను అవమానించిన కాంగ్రెస్

రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు

6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## బీసీ రిజర్వేషన్లపై
# బీసీ సంఘాల హర్షం

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల కృతజ్ఞతలు ● ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో సీఎం కలిసిన బీసీ నేతలు


3 లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ సంఘాల నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య.

## మాకు మార్గదర్శి
# రాహుల్ గాంధే

● సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ ● బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వండి ● రెండు చేతులు జోడించి దండం పెడుతున్నాం ● స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు మేము రిజర్వేషన్లు ఇస్తే మీరు నోటి కాడి ముద్దను లాక్కోవద్దు ● గత ప్రభుత్వం బీసీలను మోసం చేసింది ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లను క్యాబినెట్ ఆమోదించినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.


2 లో

## భారతీయ విద్యార్థులకు
# ట్రంప్ షాక్


6 లో

● నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల ఫీజును పెంచిన ట్రంప్ ● రూ. 16 వేల నుండి రూ. 40 వేలకు పెరిగిన టూరిస్ట్ వీసా ఫీజు ● యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజు కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాలి



# తెలంగాణలో మరో 18 దత్తత కేంద్రాలు

- రెండు బాలల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు
- ఫైల్ పై సంతకం చేసిన మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మరో 18 ప్రత్యేక దత్తత కేంద్రాలు, 2 బాలల సంరక్షణ కేంద్రాలు (చిల్డ్రన్ హోమ్స్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పూర్తి కాగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆ ఫైల్పై శుక్రవారం నాడు సంతకం చేశారు. సీఎం ఆమోదం లభించిన వెంటనే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణలో శిశు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనాథలు లేదా తల్లిదండ్రులు వదిలి వేసిన పిల్లలను దత్తత కేంద్రాల్లో సంరక్షిస్తూ, వారికి అన్ని అవసరాలను అందించడంతో పాటు, నిబంధనల ప్రకారం దత్తత ఇచ్చే ప్రక్రియను చేపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 15 జిల్లాల్లో 17 దత్తత కేంద్రాలు ఉన్నాయి. వీటికి అదనంగా 18 కొత్త కేంద్రాల ఏర్పాటుతో మొత్తం దత్తత కేంద్రాల సంఖ్య 35కి చేరనుంది. పిల్లల అక్రమ విక్రయాలు, అనధికార దత్తతలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. దీనికి కొనసాగింపుగా దత్తత కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటయ్యే కేంద్రాల నిర్వహణ, పిల్లల బాగోగుల కోసం ఏటా రూ. 5.44 కోట్లు ఖర్చు అవుతాని తెలంగాణ ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసింది. అందులో 60 శాతం (రూ. 3.26 కోట్లు) కేంద్ర ప్రభుత్వం, మిగిలిన 40 శాతం (రూ. 2.17 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఈ కేంద్రాల్లో సేవలందించేందుకు 228 మంది సిబ్బందిని అవుట్సోర్సింగ్ విధానంలో నియమించనున్నారు. ముఖ్యమంత్రి సంతకం అనంతరం ఈ ప్రాజెక్టు అమలు ప్రారంభమవుతుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని నిరాశ్రయ పిల్లల భద్రతకు, దత్తత ప్రక్రియ పారదర్శకతకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# రోహిత్ వేముల ఆత్మహత్యకు రాంచంద్రరావు కారణం

- ఆతనికి రాష్ట్ర బిజేపీ అధ్యక్ష పదవా?
- ఉప ముఖ్యమంత్రి భట్టి సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావును నియామించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్యలో ముఖ్య పాత్ర పోషించిన రాంచందర్ రావుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఢిల్లీ లో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై ఏఐసీసీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న వేముల రోహిత్ అనే దళిత యువకుడిని దేశ ద్రోహిగా చిత్రీకరించిన ఆనాటి ఏబీవీపీ లీడర్ సుశీల్ కుమార్, నాటి ఎమ్మెల్సీ రాంచందర్ రావులకు కీలక బాధ్యతలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. దళితుల పై దాడులు చేసిన వాళ్లకు బీజేపీ ఉన్నత పదవులు, ప్రమోషన్లు ఇస్తోందన్న భట్టి ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ యూనివర్శిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని భట్టి ఆరోపించారు. రోహిత్ వేముల ఘటన జరిగినప్పుడు కాంగ్రెస్ అధినేత రాహుల్గాంధీ హెచ్సీయూ కి వచ్చి విద్యార్థుల ఆందోళనకు సంపూర్ణ మద్దతును ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాటి విషయాలను వివరిస్తూ రోహిత్ వేముల తాను ఆత్మహత్యకు పాల్పడిన కారణాలను తన సూసైడ్ నోట్లో వెల్లడించారని పేర్కొన్నారు. ఆ సమయంలో నేడు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాంచందర్ రావు హెచ్సీయూకి వెళ్లి విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దేశంలో బతికే హక్కు ఉందని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయనే విషయాన్ని బీజేపీ నేతలు గుర్తెరగాలన్నారు. కానీ, రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన వారికి బీజేపీలో ప్రమోషన్లు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఏది ఏమైనా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు నియామకం కరెక్ట్ కాదని డిప్యూటీ సీఎం మల్లు భట్టు విక్రమార్క కామెంట్ చేశారు. ఈ విషయంలో బీజేపీ పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరువుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. దీన్ని బట్టి దళితుల పై దాడులు చేసిన వాళ్లకు బీజేపీ ఉన్నత పదవులు, ప్రమోషన్లు ఇస్తోందన్న విషయం స్పష్టమవుతోందని భట్టి ఆరోపించారు. కాగా భట్టి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారాయి.

# ముహూర్తం ఖరారు



- ఈ నెల 14 నుంచి తెలంగాణలో కొత్త రేషన్కార్డుల జారీ
- రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్కార్డుల పంపిణీ
- 11.30లక్షల మందికి ప్రయోజనం
- తుంగతుర్తిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో కొత్త రేషన్కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈనెల 14న తుంగతుర్తిలో సీఎం రేవంతడ్డి చేతులమీదుగా రేషన్కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్కార్డులను పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా 11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. త్వరలో పంపిణీ చేయనున్న వాటితో కలిపి రేషన్కార్డుల సంఖ్య 94,72,422కి చేరనుంది. మొత్తంగా 3.14కోట్ల మందికి లబ్ధి చేకూరనుంది.

# పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం

- 202425లో నిర్మాణ రంగం వృద్ధి రేటు 11.97 శాతం
- కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం
- యువ సివిల్ ఇంజనీర్లు వినూత్నంగా ఆలోచించాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని
ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నెక్స్ట్ – జెన్ హైరైస్ బిల్డింగ్స్ (అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్) అనే అంశంపై నిర్వహించిన రెండజుల జాతీయ సదస్సును ఆయన శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. 202425 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఛ80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.
ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది.
ఈ తరహా భారీ భవనాల నిర్మాణంలో రీన్ఫోర్స్ సిమెంట్ కాంక్రీట్(ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది అని అభిప్రాయపడ్డారు. కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది అని చెప్పారు. తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావితరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని
పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హై-రైజ్ డిజైన్పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు(కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లవుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్కు అభినందలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర హోం శఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉప రాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలువుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలి పారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతిలు బండి సంజయ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాకు మార్గదర్శి రాహుల్ గాంధీ

- సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ
- బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వండి
- రెండు చేతులు జోడించి దండం పెడుతున్నాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు మేము ఇస్తే మీరు నోటి కాడి ముద్దను లాక్కోవద్దు
- బీసీలకు ఇచ్చిన హామీని చట్టం చేశాం
- బీజేపీ నేతలు ప్రధాన మంత్రి దగ్గరకు తీసుకెళ్లి.. ఆమోదింపజేయాలి
- గత ప్రభుత్వం బీసీలను మోసం చేసింది
- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లను క్యాబినెట్ ఆమోదించినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. తెలంగాణ కాంగ్రెస్ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు పీసీసీ అధ్యక్షుడు గా రేవంత్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి డిక్లరేషన్ పై తీర్మానం చేశామని, దానిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. శుక్రవారం గాంధీభవన్లో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ,మెట్టు సాయికుమార్లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రాష్ట్రంలో డిసెంబర్ 7 న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఫిబ్రవరి 4 ,2024 న శాసన సభలో కుల గణన పై తీర్మానం చేసుకున్నాం. పార్లమెంట్ ఎన్నికల కారణంగా కొంత ఆలస్యం అయింది. ఫిబ్రవరి 4,2025 న శాసన సభలో నివేదిక ఆమోదించుకున్నాం..నిర్ణయం నుండి నివేదిక వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు అంత కలిసి చట్ట రూపంలో శాసనం చేయడం జరిగింది. బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ కి పంపడం జరిగింది. అక్కడి నుండి రాష్ట్రపతి కి పంపడం జరిగింది
బీజేపీ నేతలు ప్రధాన మంత్రి దగ్గరకు తీసుకెళ్లండి..దానిని ఆమోదించండి. ఢిల్లీ వెళ్లి ముఖ్యమంత్రి తో సహా అందరం కేంద్ర ప్రభుత్వం ను కోరాం. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లక్ష్యంలో డెడికెట్ కమిషన్ ఏర్పాటు చేసుకొని.. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. బీజేపీ ముఖ్యమంత్రి పదవి బీసీ లకు ఇస్తామని చెప్పి కీలక సమయంలో బీసీ నేత బండి సంజయ్ ను తొలగించారు. నలుగురు పార్లమెంట్ సభ్యులు బీసీ నేతలున్న ,రాజసింగ్ లాంటి వాళ్లు ఉన్న వారిని కాదని వేరే వాళ్ళకి ఇచ్చారు..రాజసింగ్ రాజీనామాను ఆమోదించారు. బీజేపీ బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పని చేస్తుంది. కేశవరావు తో సహా అందరం రెండు చేతులు జోడించి దండం పెడుతున్నాం..మద్దతు ఇవ్వండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఇస్తే నోటి కాడి ముద్దను లాక్కండి. మీ పార్టీలో మీకే వ్యతిరేకత తెచ్చుకోకోండి. కామారెడ్డి డిక్లరేషన్ నుండి 42 శాతం రిజర్వేషన్లు వరకు ఎక్కడ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గలేదు. మా ఒత్తిడి కి తలొగ్గి కేబినెట్ నిర్ణయం తీసుకుంది.
మీ పార్టీలో దయ్యాలు ఉన్నాయని మీరే అన్నారు..
దానిపై మీ పార్టీలో చర్చ చేయండి కానీ బలహీన వర్గాల బిల్లుకు మద్దతు ఇవ్వండి
మా పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి అయితే అధ్యక్షుడు బలహీన వర్గాల బిడ్డ ఉన్నారు..సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం. కేశవరావు లాంటి పెద్ద మనిషి గాంధీ భవన్ వచ్చి రెండు చేతులు జోడించి రిజర్వేషన్లు కు మద్దతు ఇవ్వండి తప్పుడు ఆలోచనలతో ముందుకు తీసుకోవద్దు అని వేడుకుంటన్నారు. ఇప్పటికే పంచాయతీ రాజ్ ఎన్నికలు 18 నెలల ఆలస్యం అయింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో కుల సంఘాల పేరు మీద ,జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడి తెలంగాణ ఉద్యమంలో ఎలా ఉన్నారో... ఇప్పుడు ఉక్కు కవచం లాగ కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల నేతలు ,కుల సంఘాల నేతలు ముందుకు పోవాలి.
మాకు మార్గదర్శి రాహుల్ గాంధీ, ఈ కార్యక్రమం జరగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సామాజిక న్యాయం చేయడానికి ముందున్నారు. సామాజిక న్యాయానికి చాంపియన్ కాంగ్రెస్ పార్టీ .. రాహుల్ గాంధీ సారధ్యంలో సామాజిక న్యాయం చేయడానికి కుల గణన చేసి ,రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గవర్నర్ దంపతులకు ఘనస్వాగతం పలికిన మంత్రి పొన్నం

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులకు ఘన స్వాగతం పలికిన హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్. అమ్మవారికి బోనం సమర్పించి, పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ దంపతులు. శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దంపతులు ,మంత్రి పొన్నం ప్రభాకర్. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత ,దేవాదాయ శాఖ కమిషనర్ ,ఇతర అధికారులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. జంట నగరాల్లో ఆషాఢ మాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గత నెల 26 న గోల్కొండ జగదాంబ తొలి బోనాలు ప్రారంభమై జూలై 1 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరిగింది. ఆదివారం 13 వ తేదీ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలు జరుగుతాయి.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లష్కర్ బోనం సమర్పిస్తారు. ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్ ,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం అవసరం. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవి. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలి. రాష్ట్రమంతా మంచి వర్షాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా.
గవర్నర్ సతి సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు. 13 న బోనాలు ,14 భవిష్యవాణి రంగం కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ ప్రజల బాగు కోసం ఆషాఢ మాస బోనాలు వేడుకగా జరుపుకోవాలి అని మంత్రి పొన్నం పిలువునిచ్చారు.

# డ్రగ్స్ నివారణకు ప్రహరీ క్లబ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలా పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేలతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావుకి, బాలల హక్కుల పరిరక్షణా కమీషను మెంబర్లు బి. వచన్ కుమార్, ఎం. చందన, కే. వందన గౌడ్, ప్రేమలత అగర్వాల్ గారికి కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్ రూపుమాపడంలో రాష్ట్ర అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్రను పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ సభ్యులు పి.ఎల్. ప్రవీణ్ కుమార్, ఎన్. సాయి కృష్ణ, వి. సంతోష్, జి. జనీష్, మైతి, పూజ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నా

- రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన సీఎంకు,పిసిసి ఛీఫ్,బిసి మంత్రులకు ధన్యవాదాలు
- తప్పని పరిస్థితిలోనే చివరికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించడం అభినందనీయం
- బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్ష పార్టీలు రాజకీయం చేయొద్దని కోరుతున్నాం
- బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- అగ్రకులాలు బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలి లేదంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం రోడ్డెక్కాల్సి వస్తుంది
- న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని బీసీల అవకాశాలను కాలరాస్తే, వారి మూలాలను పెకిలించి బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం
- క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల పోరాట విజయమే
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; నిన్న రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీల విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని,2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. క్యాబినెట్ నిర్ణయానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,బిసి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి,ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నేతలు కుల సంఘాలు మేధావులతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచాలని గత 18 నెలలుగా అనేక రూపాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గల్లీ నుండి ఢిల్లీ వరకు నిర్వహించిన పోరాట ఫలితమే ఈ 42 శాతం రిజర్వేషన్ల ప్రకటన, ఇది ముమ్మాటికి బీసీల విజయంగా భావిస్తున్నామన్నారు, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మొదటగా తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన చేపట్టాలని, ఆ తర్వాత బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశామని తమ డిమాండ్ ను గౌరవించి తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర గవర్నర్ ద్వారా గత ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్రపతికి పంపించడం జరిగిందని, రాష్ట్రం ప్రభుత్వం పంపించిన బిల్లు ఈరోజు జూలై 11 నాటికి మూడు నెలలు పూర్తయిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో కనీసం స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు ముగించాలని కోర్టు తీర్పులు ఇంకొక వైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కనీసం పరిగణలోకి తీసుకోకపోవడంతో ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్నటువంటి సర్వ అధికారాలు ఉపయోగించి గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచడానికి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ ద్వారా ఆమోదించుకొని బీసీ రిజర్వేషన్లు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఇలాంటి సమయంలో రాజకీయ పార్టీలు బీసీల రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను రాజకీయంగా బలిపీఠం ఎక్కించకుండా బీసీ రిజర్వేషన్ల పెంపుకు అన్ని పార్టీలు సహకరించాలని శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లను ఆట కెక్కించాలని చూస్తే ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని కొంతమంది కోవర్టుల ద్వారా లేనిపోని న్యాయపరమైన చికాకులు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తే కచ్చితంగా వారికి తగిన బుద్ధి చెప్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అగ్రకుల సమాజం సంపూర్ణంగా మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని, గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడానికి కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు 34% అమలు కాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు కూడా అదే వైఖరితో వ్యవహరిస్తే బీసీలు కూడా అగ్రవర్ణాలకు కల్పిస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయించాలని రోడ్లపైకి రావలసి వస్తుందని రద్దు చేసే వరకు కచ్చితంగా సమరశీలమైన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు రాజకీయ పార్టీల వైఖరి రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఆర్డినెన్స్ ఆమోదం తదితర విషయాలపై రెండు మూడు రోజుల్లోనే హైదరాబాదులో బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, న్యాయవాదుల తో ' మేదో మదన' సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ, సమగ్రమైన ప్రణాళికలు రూపొందిస్తామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, బి సి ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఏం భాగయ్య, బీసీ సంఘాల నేతలు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, ప్రొఫెసర్ మల్లేశ్వర్, నరసింహ నాయక్, రాంచందర్, పాలకూరి కిరణ్, సత్యం గౌడ్, మురళీకృష్ణ, వెంకటేష్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, వడ్డే శేషాద్రి, స్వర్ణ,తారకేశ్వరి, సంధ్య,శ్యామల,ప్రమీల,రేణుక,యోగేశ్వరి, దేవిక తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో మంత్రుల పర్యటన**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు లు కల్వకుర్తి నుండి కొట్రా గేట్ మరియు కొట్రా గేట్ నుండి తలకొండపల్లి వరకు సుమారు 22 కిలోమీటర్ల వరకు 65 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డునకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. పర్యటన లో భాగంగా కల్వకుర్తి పట్టణంలో 45.50 కోట్లతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన అనంతరం పబ్లిక్ మీటింగ్ మంత్రులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పర్యటన లో భాగంగా నాగర్ కర్నూర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి గారితో కలిసి మంత్రులు దామోదర్ రాజనర్సింహ కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రసంగించారు. అనంతరం, మెడికల్ కాలేజీ ప్రాంగణంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమం లో భాగంగా మంత్రులు మొక్కలు నాటారు. నాగర్ కర్నూల్ మండలం లోని తుడితుర్తి లో నూతనంగా నిర్మించే ప్రైమరీ హెల్త్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచికుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ లు పాల్గొన్నారు.



# ప్రతి మండలానికి లైసెన్స్డ్ సర్వేయర్లు

- ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో
- ఈనెల 27వ తేదీన అర్హత పరీక్ష
- ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసి భూ సమస్యలపై సామాన్యులకు మెరుగైన సేవలందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి జీపీవో, ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుమంది వరకు లైసెన్స్ సర్వేయర్లను నియమించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. ఇందుకు సంబంధించి ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని ఆ తర్వాత 28, 29 తేదీల్లో జెఎన్టియు ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష నిర్వహిస్తామని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు. తుది పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు. భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావలన్న లక్ష్యంతో లైసెన్స్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని ఇందులో తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీనుంచి శిక్షణ ప్రారంభించామని ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పూర్తవుతుందని తెలిపారు. మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం వీఆర్వో, వి ఆర్ ఎలకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో అర్హత పరీక్ష నిర్వహించగా 3554 మంది ఎంపికయ్యారని తెలిపారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్థన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఐదు నక్షా గ్రామాల్లో రీసర్వే పూర్తి

గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. పైలెట్ గ్రామాలైన మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్లో 422 ఎకరాలు, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలు ,ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలలో మొత్తం ఐదు గ్రామాలలోని 2988 ఎకరాలలో చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈసర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. దీని వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై
# బీసీ సంఘాల హర్షం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల కృతజ్ఞతలు
- ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో సీఎం కలిసిన బీసీ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం నాయకులు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ సంఘాల నాయకులు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్. కృష్ణయ్య, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘం నాయకులు. సీఎంను కలిసిన వారిలో బీసీ నేతలు కుజ కృష్ణ విద్యా సత్యం నీల వెంకటేష్ జిల్లపల్లి అంజి తదితర బీసీ సంఘాల నేతలు ఉన్నారు.

# ఏడాదిన్నరలో రూ.50వేల కోట్ల పెట్టుబడులు...

- లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా 60వేల మందికి ఉపాధి
- 2024- 25 లో రూ.66వేల కోట్ల ఉత్పత్తులు ఎగుమతి
- రూ.లక్ష కోట్ల పెట్టుబడితో దీర్ఘకాలిక వ్యూహం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే కేవలం ఏడాదిన్నరలో రూ.50వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించగలిగామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఫలితంగా కొత్తగా 60వేల మందికి ఉపాధి లభించిందన్నారు. శుక్రవారం హైటెక్ సిటీ ట్రైడెంట్ హోటల్ లో ఈటీ ఫార్మా టెక్ ఇన్నోవేటివ్ కాంక్లేవ్ రెండో ఎడిషన్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 2024–25లో రూ.66వేల కోట్ల విలువైన లైఫ్ సైన్సెస్ ఉత్పత్తులను తెలంగాణ ఎగుమతి చేసింది. ప్రపంచానికి కావాల్సిన మూడింట ఒక వంతు వ్యాక్సిన్లను అందిస్తూ హైదరాబాద్ వ్యాక్సిన్ రాజధానిగా ప్రసిద్ధి చెందింది. దేశంలో అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్ నుంచి మేడ్ ఇన్ తెలంగాణ స్టెంట్లు, కేథెటర్లు యూఎస్, జపాన్ తో సహా 89 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి అని ఈ సందర్భంగా వివరించారు. లైఫ్ సైన్సెస్ లో గ్రామీణ, సెమీ– అర్బన్ ప్రాంతాల్లో 5 లక్షల మందికి కొత్తగా ఉపాధి అవకాశాలను కల్పించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం రూ.లక్ష కోట్లతో దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాన్ని అమలు చేయబోతున్నాం. అందరి అభిప్రాయాలను సేకరించి వికారాబాద్, నల్గొండ, మెదక్ లో ఫార్మా విలేజెస్ ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ఇక్కడ స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సులను జీవ శాస్త్ర దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అందించబోతున్నాం. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ రెడ్డీస్, అరబిందో లాంటి సంస్థలతో కలిసి తెలంగాణ యువతకు శిక్షణ ఇస్తున్నాం. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ (సీ4ఐఆర్) భాగస్వామ్యంతో సైన్స్ గ్రాడ్యుయేట్లకు లైఫ్ సైన్సెస్ రంగంలో నిపుణులను తీర్చి దిద్దుతున్నాం అని పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రత్యేకంగా తెలంగాణ కాంప్రెహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీకి శ్రీకారం చుట్టాం. ఇది చివరి దశలో ఉంది. ఈ రంగాన్ని కేవలం పరిశ్రమలు లేదా ఆర్ అండ్ డీ సెంటర్లకే మేం పరిమితం చేయడం లేదు. టెక్నాలజీ మేళవింపుతో ప్రజలకు ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఇప్పటికే మూడు జిల్లాల్లో నోటి, రొమ్ము , గర్భాశయ క్యాన్సర్ల ను ముందే గుర్తించేందుకు ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు, వైద్య కళాశాలలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం అని వివరించారు. కార్యక్రమంలో పలు దిగ్గజ ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నేతల భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్లోని లక్డికపుల్ లోని వాసవి క్లబ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాల సంఘాల ప్రముఖులు, రాష్ట్రస్థాయి నేతలు, విద్యార్థి, యువజన ప్రతినిధులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోంది. మాల సంఘాలు సుదీర్ఘకాలంగా సాధికారత కోసం పోరాడుతున్నాయి. ప్రభుత్వ విధానాలు అందరికీ సమానంగా ప్రయోజనం కలిగించేలా ఉండాలని కృషి చేస్తాం, అని హామీ ఇచ్చారు. అలాగే మాల మహానాడు ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సమస్యలు పై స్వయంగా సమీక్షిస్తానని మంత్రి తెలియజేశారు.



# ప్రజా పాలనలో అన్ని నియోజకవర్గాల అభివృద్ధి

- జూబ్లీహిల్స్ నియోజక వర్గం లో 5.12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్లోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధిపై ప్రణాళిక
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతాం
- ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆసీర్వదించండి .. అండగా ఉండండి
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 5.15 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. షేక్ పేట్ వార్డులో 315.90 లక్షల వ్యయం తో చేపట్టనున్న ఫ్లైఓవర్ క్రింద స్పోర్ట్స్ పార్క్ కి , కమ్యూనిటీ డెవలప్మెంట్ , ఫుట్ పాత్ తో పాటు హరిజన బస్తీ వద్ద సి సి రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఇక వెంగల్ రావు నగర్ వార్డు లో గురుద్వార్ కమాన్ వద్ద 100 .5 లక్షల వ్యయం తో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం యూసఫ్ గూడ వార్డులో రూ.95.75 లక్షల వ్యయం తో కమలాపురి అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ పక్కన చేపట్ట నున్న సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఈరోజు 5 కోట్ల రూపాయలకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని సమస్యలు తొలగిస్తున్నామన్నాడు. గత 10 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బస్తీలు ,కాలనీలు అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన వారిలో వారికి సన్నిహిత ఉన్నవారి నియోజకవర్గాలు మాత్రమే అభివృద్ధి జరిగాయని వివక్షపూరితంగా వ్యవహరించారని పేర్కొన్నారు. హైదరాబాద్ ల తాగునీరు ,రోడ్లు ,డ్రైనేజీ సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తున్నామని నగరంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రత్యేక ప్రణాళికలు వేస్తున్నామన్నారు. నగర ప్రజలు ఎక్కడైనా ప్రజా సమస్యలు ఉంటే స్థానిక అధికారి ,ప్రజా ప్రతినిధుల దృష్టి కి లేదంటే మంత్రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో పాటు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, తమ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి అండగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.మంత్రులు వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాము ఎక్కడికి వెళ్లిన ప్రజలు నాళాలు, సీసీ రోడ్లు, డ్రింకింగ్ వాటర్ సమస్యలను తీర్చమని పబ్లిక్ కోరుతున్నారని ప్రజా సమస్యలన్నింటినీ తీరుస్తామన్నారు.స్థానికంగా ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే స్పెషల్ శాంక్షన్ చేయించి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కమిషనర్ ఆర్వీ కర్ణన్,కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు ,అధికారులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

- ఆర్డినెన్స్కు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోం
- అడ్డం వచ్చే వారిని అడ్డగిస్తాం
- కోర్టుకు వెళ్లే వారి ఇంటి ముందు లక్ష డప్పులు మోగిస్తాం
- యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివ శంకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కల్పిస్తామని అన్ని పార్టీలు అన్ని ప్రజాసంఘాలు ముక్తకంఠంతో మాకు చెబుతున్నాయి. కానీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెస్తా అని చెప్తున్న తరుణంలో కోర్టుకు దొంగ చాటుగా పోయి ఆపే ప్రయత్నం చేసే దొంగలను ఖచ్చితంగా పని పడతాం అని హెచ్చరించారు. తెలంగాణ జనాభాలో 60 శాతం బీసీలు 30 శాతం ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకొని అ కోర్టు కేసులు వేసినా వాళ్ల ఇళ్ళ ముందు లక్ష చావు డప్పులు కొడతామని హెచ్చరించారు.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలా?

- ప్రభుత్వాలు, పాలకులు మారినా వాళ్లను ఇంకా కొనసాగించడమేంటి?
- మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?
- తక్షణమే వాళ్లను తొలగించాలి
- కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్
- బండికి బర్త్డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎం సహా పలువురు ప్రముఖులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు. బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషెశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. ఈ దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నా. తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను, అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులను కేటాయించి యుద్ద ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని కోరుతున్నా. కరీంనగర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెంటనే నిర్మించాలి. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్దతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలి. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వాళ్లను కొనసాగించడం కరెక్ట్ కాదు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదు. ఇది హిందువుల ఆస్తి. నేనడుగుతున్నా మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకుని హిందువులు వెళితే ఉద్యోగాలిస్తారా? ఇవ్వరు కదా? అట్లాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు? ప్రభుత్వాలు, పాలకులు మారినా ఇంకా ఈ ఆనవాయితీని కొనసాగించడం మంచి పద్దతి కాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని కోరారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 9, ఛార్మినార్ జోన్
సంక్షిప్త టెండరు ప్రకటన

నిట్ నెం.24/EE.Div.No.9/GHMC/2025-26, తేది: 11-07-2025
పని పేరు: మెయింటెనెన్స్ పనుల సంఖ్య (05). అంచనా వ్యయం: 19.60 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 14-07-2025 మ॥ 3.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 19-07-2025 మ॥ 3.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ జి. హరి కిషోర్, సెల్: 9849906768.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ 9, CRZ GHMC
DIPR.RO.No.4944-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-07-2025

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం. 14/D1/PA to EE/SRPT/2025-26, తేది: 05-07-2025
1) సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ పట్టణంలో రాజీవ్ గాంధీ జంక్షన్ నుండి హౌసింగ్ కాలనీ (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ద్వారా) వరకు రోడ్డు మెరుగుదలలు. (ఉప పని: సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ పట్టణంలో రాజీవ్ గాంధీ జంక్షన్ నుండి హౌసింగ్ కాలనీ (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ద్వారా) వరకు డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సేవలు" మొత్తం ఖర్చు సుమారు రూ. 2.34 లక్షలు. టెండరులు బిడ్ పత్రాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి 10.07.2025 మ॥ 3.00 గంటల నుండి 14.07.2025 మ॥ 3.00 గంటల వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చు. బిడ్లను స్వీకరించడానికి చివరి తేదీ 14.07.2025 లేదా అంతకు ముందు మధ్యాహ్నం 3.30 గంటల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీస్, సూర్యాపేట్ జిల్లా
DIPR.RO.No.4915-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-07-2025

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నిట్ నెం. 18/D1/DEE(T)/SRPT/2025-26, తేది: 05-07-2025
1) "సూర్యాపేట జిల్లా కోదాడ్ నియోజకవర్గంలోని చిల్కూరు వద్ద కి.మీ 0/0 - 2/5 నుండి కొత్తగా ప్రతిపాదించబడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్కు NH 167లోని అప్రోచ్ రోడ్డుకు మెరుగుదలలు" పనుల కోసం ఆన్లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. (ఉప పని:- సూర్యాపేట జిల్లా కోదాడ్ నియోజకవర్గంలోని చిల్కూరు వద్ద కి.మీ 0/0 - 2/5 నుండి కొత్తగా ప్రతిపాదించబడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్కు NH 167 కోసం DPR తయారీ" మొత్తం ఖర్చు సుమారు రూ. 1.47 లక్షలు. టెండరుదారులు బిడ్ పత్రాలను ఈ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి 10.07.2025 మ॥ 3.00 గంటల నుండి 14.07.2025 మ॥ 3.00 గంటల వరకు డౌన్లోడ్ చేసుకోవచ్చు. బిడ్ల స్వీకరణకు చివరి తేదీ 14.07.2025 లేదా అంతకు ముందు మ॥ 3.30 గంటల వరకు. ఇంకా వివరాలను ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీస్, సూర్యాపేట్ జిల్లా
DIPR.RO.No.4909-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-07-2025


# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఏం సంబంధం..?

- ఎందుకు ఇంత హడావుడి చేస్తుందో అర్థం కావడం లేదు
- ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ విమర్శలు



న్యూఢిల్లీ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు.. బీసీ బిల్లుకు ఏం సంబంధమని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఆమె హడావుడి చేస్తుందంటూ మండిపడ్డారు. బీసీ బిల్లును సైతం కవిత హైజాక్ చేస్తుందని ఆరోపించారు. అయినా ఈ బిల్లు ఆమోదం పొందడంలో నీ పాత్ర ఏమిటంటూ కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. బీసీలపై మొసలి కన్నీరు కార్చడం మానేయాలంటూ ఆమెకు ఆది శ్రీనివాస్ హితవు పలికారు.

లేని రంగులు పూసుకుంటే ప్రజలు నమ్ముతారనేది వారి భ్రమని వ్యంగ్యంగా అన్నారు. కవిత పై డియర్ డాడీ అంటూ ఒక లేఖ రాసింది.. డాడీ మీరు ఇంటికి పరిమితం అయ్యారని కవిత అంటుందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆది శ్రీనివాస్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా బీసీలు అందరూ సంబరపడి పండగ చేసుకుంటుంటే కవిత ఏదో కష్టపడినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్ తీసుకు రావడం బీసీల విజయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్లోని బీసీ నేతలంతా కాంగ్రెస్ పార్టీని అభినందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన మంత్రి వర్గం కష్ట పడుతుందన్నారు. ప్రతిపక్ష నేతగా ఉండి కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన బిల్లు.. కేబినెట్లో ఆమోదం పొందిన జులై 10వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆది శ్రీనివాస్ అభివర్ణించారు.

అలాగే రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన జరిగిందన్నారు. బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆ యా వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ క్యాంపెనర్గా పని చేస్తున్నారన్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి సైతం పంపించామని గుర్తు చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే.. దానిని 21 శాతానికి దింపిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
12 జూన్ 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## హస్తినా కాలుష్యానికి పాలకులే కారణమా?

భారతదేశ రాజధాని ఢిల్లీ ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరిత నగరాలలో ఒకటిగా మారింది. వాయు నాణ్యత సూచిక ప్రతిదినం ప్రమాదకర స్థాయిని దాటి పోతుండగా, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరూ శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారు. ఇది సహజమైన విపత్తుగా కాదు, మానవ నిర్మిత విపత్తుగా మారింది. గత కొన్ని దశాబ్దాలుగా ఢిల్లీ ప్రజలు ఈ కాలుష్య భయానికి లోనవుతుండగా, ప్రభుత్వాల మార్పు జరిగినా సమస్య మాత్రం ఆగడంలేదు. ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ఈ సమస్యకు ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనపడటం లేదు.

ప్రధానంగా శీతాకాలం మొదలయినప్పుడల్లా ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. పొగ, పొగమంచుల మేళవింపుతో ఢిల్లీ వాయు గుణాత్మకత చాలా దిగజారుతుంది. ఈ కాలుష్యాన్ని తగ్గించేందుకు అనేక చర్యలు తీసుకున్నట్టు ప్రభుత్వాలు చెబుతున్నా, ఫలితాలు కనిపించటం లేదు. ముఖ్యంగా పక్క రాష్ట్రాల్లో ఖరీఫ్ పంట కోత అనంతరం వేసే తెగులు పేరుతో చేసే "పరాళి దహనం" వల్ల ఢిల్లీకి వెళ్లే గాలిలో కలుషితంగా మారుతోంది.

ఢిల్లీ నగరంలో కాలుష్యం ఒక్క శీతాకాలంలోనే కాదు, ఏడాది పొడవునా పెరుగుతూనే ఉంది. అయితే అక్టోబర్ నుండి జనవరి మధ్య కాలంలో అది భయంకర స్థాయికి చేరుకుంటుంది. ఇందుకు ప్రధానంగా సహకరిస్తున్న అంశం వాతావరణ పరిస్థితులు. శీతాకాలంలో గాలి ప్రసరణ మందగిస్తుంది, దీని వల్ల కలుషిత వాయువులు నేల పొర ల్లోనే చిక్కుకుపోతాయి. పైగా, హ్యూమిడిటీ ఎక్కువగా ఉండటం వల్ల పొగలు తక్షణమే పైకి ఎగిరిపోకుండా గడ్డకట్టినట్టుగా గాలిలో తేలుతూ ఉంటాయి. ఇది ప్రజల ఆరోగ్యం మీద మరింత తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉదయాన్నే బస్టాప్ వద్ద నిలబడే చిన్నపిల్లల నుండి, పొద్దున్నే వ్యాయామానికి వెళ్లే వృద్ధుల వరకూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడే పరిస్థితి కనిపిస్తోంది. ఢిల్లీ నగర ప్రజలకు ఇది ఇప్పుడు సహజంగా మారిపోయింది. కానీ దీని వెనక ఉన్న ప్రమాదం చాలా గొప్పది. లాంగ్ టెర్మ్లో ఇది క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఆస్తమా, నరాల బలహీనత వంటి అనేక తీవ్రమైన సమస్యలకు దారితీస్తోంది. ఢిల్లీ కాలుష్యానికి కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో ఒకటి వాహనాల పెరిగిన సంఖ్య. దేశ రాజధానిగా ఉండటం వల్ల ప్రతి రోజూ లక్షలాది వాహనాలు రోడ్డుపై నడుస్తున్నాయి. వీటి నుంచి వెలువడే కార్బన్ మోనోఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలో కలుషితతను పెంచుతున్నాయి. ప్రభుత్వాలు సిఎన్జి బస్సులు, మెట్రో రైలు వంటి పర్యావరణ అనుకూల రవాణా మార్గాలను ప్రవేశపెట్టినప్పటికీ, జనాభా పెరుగుదలకి అనుగుణంగా అవి సరిపోవడం లేదు. ప్రతి ఇంటికి ఒక్కో కారు, బైక్ ఉండటం వల్ల ప్రయాణ అవసరాలు పెరగడమే కాకుండా, వాహనాల నుంచి వెలువడే కాలుష్య స్థాయి కూడా పెరుగుతోంది. మోటారు వాహనాల పరిశ్రమ నుంచి వచ్చే పొగ అనేక రకాల ప్రమాదకర రసాయనాలను వదులుతుంది. ఇవి వాయు నాణ్యతను చెరిగించడమే కాక, ఓజోన్ పొరపై కూడా ప్రభావం చూపుతాయి.

ఇంకొక కీలకమైన కారణం పరిసర గ్రామాల వ్యవసాయ విధానాలపై ఆధారపడివుంది. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రైతులు తమ పొలాల్లో పంట కోత అనంతరం మిగిలిన పరాళిని తగలబెడతారు. ఇది "స్టబుల్ బర్నింగ్" అనే పేరుతో పిలవబడుతుంది. దీని వల్ల వెలువడే పొగలు వందల కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి ఢిల్లీ వాయుమండలాన్ని కలుషితం చేస్తాయి. ఇది ప్రతి సంవత్సరం జరిగే సామూహిక వ్యతిరేక చర్యగా భావించవచ్చు. పంటల మిగతా భాగాలను కంపోస్ట్ చేయడం, బయో ఎంజిన్ ఫ్యూయల్గా మార్చడం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులు ఉన్నా కూడా రైతులకు అవగాహన లేకపోవడం, ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల వారు ఈ పాత పద్ధతిని పాటిస్తున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం.

ఇక్కడ ప్రభుత్వ వైఫల్యం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ప్రతి సంవత్సరం ఇదే కాలంలో కాలుష్యం పెరుగుతుందని తెలిసినా, దాన్ని అడ్డుకునే ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. ఎప్పటికప్పుడు పొగలు వచ్చిన తర్వాతే స్పందించడం వల్ల ప్రజలు పెద్ద స్థాయిలో దెబ్బ తింటున్నారు. దుష్ప్రభావాలు వచ్చిన తర్వాతే స్కూళ్లు మూయడం, వాహనాలపై ఆంక్షలు వేయడం వంటి తాత్కాలిక నిర్ణయాలతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడలేరు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటమే కాక, మునిసిపల్, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. కాలుష్య నియంత్రణ అనేది తాత్కాలిక చర్యలతో కాకుండా దీర్ఘకాలిక వ్యూహాలతో మాత్రమే సాధ్యమవుతుంది. మొదటిగా, ప్రభుత్వాలు బలమైన చట్టాలను తీసుకురావాలి. ప్రస్తుతం ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఉన్న చట్టాలు చాలావరకు సూత్రీకృతమైనవే గాని అమలు విషయంలో చాలా నీరసంగా ఉన్నాయి. అందుకే ఒక ప్రత్యేక కాలుష్య నియంత్రణ చట్టాన్ని తక్షణమే రూపొందించి, పర్యావరణ న్యాయస్థానాల అధికారాన్ని మరింత పెంచాలి. గాలిలో ప్రాణవాయువు స్థాయికి మించిపోయే కాలుష్య స్థాయిని కలిగించే పరిశ్రమలపై వెంటనే అనుమతులు రద్దు చేయాలి. కలుషితత పెంచే నిర్మాణ పనులు, వాహన గ్యారేజీలు, భారీ ట్రాఫిక్ రహదారులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మలచాలి. కాలుష్యం నియంత్రణలో విఫలమైన సంస్థలకు భారీ జరిమానాలు విధించాలి.

ఇంకా ముఖ్యమైన విషయం బయో ప్రత్యామ్నాయాలు. శాస్త్రీయంగా పరిశీలించినపుడు, పారిశ్రామిక ఆధారిత ఇంధనాలు కాలుష్యానికి ప్రధాన మూలాలు. వాటిని పూర్తిగా నియంత్రించకపోయినా, వాటికి ప్రత్యామ్నాయంగా బయో ఫ్యూయల్స్, బయో గ్యాస్, సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ వంటి పునరుత్పాదక శక్తులపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వాలు ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించాలి. ఊర్వరితమైన ప్రాంతాల్లో బయో ఎంధన ఉత్పత్తి కేంద్రాలు ఏర్పరచాలి. పారిశ్రామిక రంగానికి గ్రీన్ టెక్నాలజీ అమలు తప్పనిసరిగా మార్చాలి. ఇక వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టకుండా వాటిని బయో ఎంధనంగా, ఫెర్టిలైజర్గా మార్చే బృహత్తర ప్లాంట్లను పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలి. ఇది రైతులకు ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది, కాలుష్యాన్ని తగ్గిస్తుంది. వాహనాల నియంత్రణ విషయంలో తక్షణంగా తీసుకోవాల్సిన చర్య "ఈవీ" వాహనాల ప్రోత్సాహం. సబ్సిడీలు పెంచాలి. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పాలి. ప్రభుత్వ వాహనాలను పూర్తిగా ఈవీ వాహనాలుగా మార్చాలి. పబ్లిక్ ట్రాన్స్పోర్ట్కు ప్రాధాన్యం ఇవ్వాలి. మెట్రో లైన్లు విస్తరించాలి. కార్షేరింగ్, బైక్ షేరింగ్, స్కూటీ షేరింగ్ వంటి నగర అనుకూల రవాణా పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంకా ముఖ్యంగా, రహదారుల వెంట హరిత సుందరీకరణ చేయాలి. మొక్కలు నాటడం, చెట్లు పెంచడం అనేది తక్షణ పరిష్కారం కాకపోయినా, దీర్ఘకాలికంగా అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం. ప్రతి గృహానికి కచ్చితంగా ఒక మొక్కనైనా నాటేలా కఠిన నిబంధనలు తీసుకురావాలి.

ప్రజలలో చైతన్యం కలిగించడమూ సమానంగా ముఖ్యమైనది. కాలుష్య నివారణ అంటే ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుని బాధ్యత కూడా. ఇంటి వద్ద వృథా పదార్థాలను వేరుచేసి పారేయడం, వాహనాలు శుద్ధంగా ఉండేలా చూసుకోవడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం, అవసరంలేని ప్రయాణాల్ని నివారించడం మొదలైన వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలి. పాఠశాలల స్థాయిలోనే పర్యావరణ విద్యను తప్పనిసరి చేయాలి. పిల్లలు ఈ అంశాల్లో చైతన్యవంతులవుతే, రేపటి సమాజం మరింత బాధ్యతతో ఉంటుంది. ఇంకొక అవసరమైన మార్గం టెక్నాలజీ వినియోగం. కాలుష్యాన్ని పర్యవేక్షించేందుకు అధునాతన సెన్సార్లు, డ్రోన్ పరికరాలు, గాలి నాణ్యతకు ప్రత్యేక అప్లు వంటి వాటిని అభివృద్ధి చేయాలి. ఈ సమాచారం ప్రజలకూ అందేలా ప్రభుత్వ వెబ్సైట్లు, మొబైల్ అప్లికేషన్ల ద్వారా అందించాలి. కాలుష్య హెచ్చరికలు రావగానే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చొరవ చూపాలి. హెల్త్ మాస్క్ వినియోగం, ఇంటి వద్ద శుద్ధి పరికరాల వినియోగం వంటి వ్యక్తిగత స్థాయిలో చర్యలు కూడా ప్రోత్సహించాలి. ప్రస్తుతం ఢిల్లీ పరిస్థితి చూసినప్పుడు, ఇది ఏ ఒక్కరి తప్పు కాదు, మొత్తం వ్యవస్థల వైఫల్యమే. కేంద్రం, రాష్ట్రాలు, ప్రజలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగం, ప్రతి వర్గం కలసి సమస్యను ఎదుర్కొనాలి. ఇది ఒక అప్రతిహతమైన ఆందోళన. ఒకవేళ తక్షణమే చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో ఢిల్లీని నివసించదగిన నగరంగా భావించలేరు. ఇది దేశ రాజధానిగా ఉన్నంత కాలం ఇది దేశ ప్రతిష్ఠకే మచ్చగా ఉంటుంది. కాలుష్యాన్ని నియంత్రించడంలో విజయవంతం అయితే, మనం రేపటి తరం కోసం ఆరోగ్యవంతమైన, జీవించదగిన ప్రపంచాన్ని అందించగలుగుతాము. అదే సమయంలో ఢిల్లీ ఈ విషయంలో ఉదాహరణగా నిలబడితే, దేశంలోని ఇతర నగరాలు కూడా ఇదే మార్గాన్ని అనుసరించవచ్చు.

# నిరంతర కార్యాచరణతోనే 'రైతుకు భరోసా'



సి.రామచంద్ర య్య
శాసనమండలి సభ్యుడు
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

- కరోనా సమయంలో కోట్ల దేశ ప్రజల ఆకలిని తీర్చిన వ్యవసాయరంగమే
- ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతున్నదేశం మనది
- అయినప్పటికీ.. రైతుల పరిస్థితి మాత్రం నానాటికీ తీసికట్టుగా మారిన వైనం
- గిట్టుబాటు కాకపోవడంతో వ్యవసాయాన్ని మానుకొంటున్న 76% మంది రైతులు
- కాలయాపనలో డా॥స్వామినాధన్ తో సహా విలువైన సలహాల నివేదికలు

మన దేశంలో 'కరోనా' కారణంగా నాలుగేళ్ల క్రితం దాదాపుగా అన్ని కీలక రంగాల్లో ఉత్పత్తి నిలిచిపోయిన సమయంలో 140 కోట్ల దేశ ప్రజల ఆకలిని తీర్చింది మన వ్యవసాయరంగమే. దేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయంలో 25 కోట్ల దేశ జనాభాకు రెండు పూటల తినగలిగే ఆహార ధాన్యాలు పండించే పరిస్థితి లేదు. "పిఎల్-480" అగ్రిమెంటు క్రింద ఇతర దేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునేవాళ్లం. దానిని "షిప్ టు మౌత్" ఎకానమీ అనేవారు. అంటే, విదేశాల నుంచి ఆహార ధాన్యాలు వస్తేనే ప్రజలకు తిండి లభించేది. అటువంటి దుర్భర పరిస్థితుల ను అధికమించడానికి ప్రభుత్వాలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు కృషి చేశారు. ఫలితంగా, తొలుత హరితవిప్లవం, ఆ తర్వాత క్షీర విప్లవం చోటుచేసుకు న్నాయి. ఇవి నిజంగా దేశం సాధించిన గొప్ప విజయం. నేడు పుష్కలంగా ప్రజానీకానికి తిండిగింజలు అందుబాటులోకి రావడమేకాక ఎగుమతులు చేసే అవకాశం ఏర్పడింది. అయితే, ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ.. రైతుల పరిస్థితి మాత్రం నానాటికీ తీసికట్టుగానే ఉంటున్నది. వ్యవసాయ రంగం మెరుగుదలకు, రైతుల ఆర్థిక పరిస్థితి పరిపుష్ఠికి తీసుకోవల్సిన చర్యలపై, కార్యాచరణపై ఈ ఏడున్నర దశాబ్దాలలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యవసాయ రంగంలో నిపుణులైన డా॥స్వామినాధన్ తో సహా ఇతరులు అందించిన వందలాది విలువైన నివేదికలు ప్రభుత్వాలు కాలయాపన చేయడానికి, సమస్యను వాయిదా వేయడానికి మాత్రమే పనికొచ్చాయి.

య ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ వ్యవసాయరంగంపై దాదాపు 60 శాతం మంది ప్రజలు ఆధారపడటం వల్ల వ్యవసాయంపై ఒత్తిడి పెరిగి గిట్టుబాటుకాని వృత్తిగా మారింది. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీ (సిఎసి) నివేదిక ప్రకారం వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో 76% మంది రైతులు వ్యవసాయాన్ని మానుకొని ఇతర ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల్లోకి మళ్లాలని భావిస్తున్నారు. కానీ, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో విధిలేని పరిస్థితులలో నష్టాల్ని, కష్టాల్ని మౌనంగా భరిస్తూ వ్యవసాయం సాగులోనే కొనసాగుతున్నారు.

లి 'సిఎసి' నివేదిక ప్రకారం.. గౌరవప్రదమైన వ్యవసాయవృత్తిని వదిలి పెట్టి మెజారిటీ రైతాంగం ఇతర రంగాలలోకి వెళ్లాలని అనుకోవడానికి పలు కారణాలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా.. వ్యవసాయం ద్వారా తగిన ఆదాయం లభించకపోగా తమకు అప్పు మిగలడంబీ వ్యవసాయం కొనసాగిస్తే.. తమ భవిష్యత్ మరింత దుర్భరంగా మారుతుందేమోనన్న భయాందోళనలుబీ తరచుగా కరవు, వరదలు, చీడపీడల రూపంలో కలుగుతున్న అపార నష్టాలుబీ ప్రభుత్వాల నుంచి పంట నష్టపరిహారం అందించడంలో గానీ, కనీస మద్దతు ధరలు కల్పించడంలో గానీ ఆశించిన మేర సహాయ సహకారాలు లేకపోవడంబీ అప్పులు, ఇతరత్రా సమస్యల వల్ల కుటుంబంలో పెరుగుతున్న ఆర్థిక వత్తిళ్లు, అశాంతి. వీటితోపాటు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడులు సకాలంలో లభించకపోవడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో లేకపోవడం, అష్టకష్టాలు పడి పంట పండిస్తే వాటికి కనీస మద్దతు ధర లభించకపోవడం, మార్కెట్లో దళారుల బెడద, సరైన ధర వచ్చేవరకు పంట ఉత్పత్తిని భద్రపర్చుకొనే గిడ్డంగుల సదుపాయం లేకపోవడం, నష్టానికి తమ ఉత్పత్తులను అయిన ధరకు అమ్ముకోవాల్సిన అనివార్యతలు.. ఇంకా అనేక సమస్యలు, సవాలక్ష కారణాలు దశాబ్దాల తరబడి భారత రైతాంగాన్ని వేధిస్తున్నాయి. దేశంలో రైతుల పరిస్థితి దాదాపుగా అన్ని చోట్లా ఒకే విధంగా ఉంటోంది.

లి రైతులను అన్ని విధాలుగా ఆదుకొని 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2016లో ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ.. ఇప్పటివరకూ ఆచరణలో ఆ హామీ పూర్తిగా నెరవేరలేదు. డా॥ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు పంట వ్యయానికి 50% కలిపి కనీస మద్దతు ధర అందిస్తామన్న హామీ నేటికీ ఆచరణలోకి రాలేదు. పైగా, ఆ ఫార్ములాను అమలు చేస్తే వినియోగదారుడిపై భారం పడుతుందని సర్వోన్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేసి తప్పించుకున్నారు. కాగా, ఇటీవలి కాలంలో రైతులకు నష్టాలు పెరిగాయి. వాతావరణ మార్పు ల వల్ల వ్యవసాయ ఆదాయాలు 15 నుంచి 20 శాతం వరకు పడిపోయి నట్లు 2023-24 ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ఫలితంగా, 2020లో ప్రతి మూడు రైతు కుటుంబాల్లో ఒకటి అప్పుల ఊబిలో కూరుకుపోగా, ప్రతి రుణగ్రస్థ రైతుకుంటుంబం తలసరిన రూ.1.03 లక్షల అప్పు మోస్తున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రైతులు అప్పుల పాలు కావడానికి ప్రధాన కారణాల్లో 1) పంట నష్టాలు కలిగినప్పుడు పంటల బీమా పథకం అమలు కాకపోవడం 2) భూగర్భ జలాలపై ఆధారపడిన రైతులు లక్షల రూపాయల ఖర్చుతో బోర్లు వేసినప్పటికీ వాటిల్లో నీళ్లు పడకపోవడం 3) కనీస మద్దతు ధర లభించకపోవడం.. వంటివి ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చినప్పటికీ.. ప్రీమియం రైతులే చెల్లించాల్సి రావడంతో అధిక శాతం మంది ఆ పథకాల్లో చేరడం లేదు. ఆర్థిక సర్వే ప్రకారం గత ఐదేళ్లుగా దేశ వ్యవసాయాభివృద్ధి సగటు రేటు 3.5 శాతం. ఆహార ధాన్యాల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. కానీ, రైతులకు మాత్రం ఒరిగింది శూన్యం. కారణం.. అధిక ఉత్పత్తి ఉన్నప్పుడు ధరల పతనం జరిగి రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. పంట అధికంగా పండినపుడు ఎగుమతులు చేసుకొనే వెసులుబాటు సామాన్య రైతులకు లేదు. మరో పక్క విదేశాల నుంచి పప్పుధాన్యాలతోపాటు పండ్లు, కూరగాయలు దిగుమతి కావడంతో.. దేశీయ రైతాంగం ఆ పోటీని తట్టుకోలేకపోతున్నారు.

వ్యవసాయం గిట్టుబాటుకాక అప్పుల భారం పెరిగి రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేషనల్ క్రైమ్బ్యూరో ఆఫ్ రికార్డ్స్ ప్రకారం గత 15 ఏళ్లల్లో దేశవ్యాప్తంగా లక్షన్నర మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రికార్డులకు ఎక్కని ఆత్మహత్యలు ఇంకా చాలా ఉన్నాయి. నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందనే కారణంగా పలు రాష్ట్రాలు రైతుల ఆత్మహత్యలను వ్యవసాయేతర కారణాలతో చేసుకున్న ఆత్మహత్యలుగా చిత్రీకరిస్తున్నాయి. మొత్తంగా చూస్తే.. దేశవ్యాప్తంగా వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోతోందన్న చేదువాస్తవం అవగతమవుతున్నది.

**పరిష్కార మార్గాలు**

నిజానికి, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల్లో నేటికీ భారతదేశం అగ్రస్థానం ఉంది. కానీ, హెక్టారుకు వచ్చే సగటు ఉత్పత్తి, ఉత్పాదకతలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉంది. మొక్కజొన్న, వరి, గోధుమ, సోయా తదితర పంటల ఉత్పాదకలో భారత్ వృద్ధి నత్తనడకన ఉండగా బ్రెజిల్ లాంటి దేశాలు సైతం ఉత్పాదకతలో శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. దేశ ఆహార భద్రతకు కీలకమైన వ్యవసాయ రంగాన్ని సమూలంగా మార్పు చేసే అవకాశం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది. గతంలో కంటే మెరుగైన వాతావరణ అంచనాలను వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. అధిగ దిగుబడి ఇచ్చే వంగడాలను, విత్తనాలను వృద్ధి చేసుకోగలిగిన టెక్నాలజీ వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయరంగంలో నిరంతర పరిశోధనలు జరుగుతున్నాయి. నూతన ఆవిష్కరణలకు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగానికి పెద్దపీట వేస్తున్నారు. వ్యవసాయ పరిశోధనలకు చేసే వ్యయాన్ని ఆయా దేశాలు పెట్టుబడిగానే పరిగణిస్తున్నాయి. వ్యవసాయరంగంలో సైతం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చెందిన దేశాలు వేగవంతం చేశాయి. ఇటీవల అత్యధిక శాతం ప్రజలు చిరుధాన్యాలవైపు మొగ్గు చూపుతున్నందు వల్ల పంట మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

లి మన దేశ రైతాంగానికి అనుకూలమైన విధానాలతో వ్యవసాయరంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు చేపట్టాలి. వ్యవసాయాన్ని ప్రాధాన్యతారంగంగా ప్రభుత్వాలు పరిగణించాలి. దేశంలోని అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పెద్దఎత్తున పరిశోధనలు జరపాలి. వాటి ఫలితాలను రైతాంగానికి అందించాలి. వ్యవసాయ ఎగుమతులను ప్రోత్సహించాలి. గిరిజనులు సాగు చేసే సుగంధ ద్రవ్యాలు, కాఫీ, టీ మొదలైన పంటలకు ప్రోత్సాహకాలు కల్పించి దళారీ వ్యవస్థ లేకుండా వారికే లాభం చేకూరే విధంగా చర్య చేపట్టాలి. రైతులకు అధిక ఆదాయాన్ని అందించే వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, ఉద్యానవనం పంటలు, మత్స్య ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించాలి. రైతాంగ కుటుంబాల విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం కోసం గ్రామాలలో మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రైతాంగ కుటుంబాల పిల్లలకుబీ చేతివృత్తులపై ఆధారపడిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు తగిన పాఠశాలలు ఏర్పాటు చేయాలి. రైతు కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ఆసుపత్రుల్ని ఏర్పాటు చేయాలి. విద్య, ఆరోగ్యం, ఉపాధి అందుబాటులో ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు ఆగిపోతాయి. ఇవేకాకుండా, వృద్ధులైన పేద రైతులకు, రైతుకూలీలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. వ్యవసాయ రంగాన్ని మెరుగు పర్చడానికి నిరంతర కార్యాచరణ అవసరం.

# ప్రధాని మోడీ రిటైర్ అవుతారా



తేజస్వి
హైదరాబాద్

- గ్రత దేళ్ళుగా తన శక్తివంతమైన నాయకత్వంతో దేశం ప్రభావితం
- దేశ భద్రత, విదేశాంగ విధానాలు, తనదైన ముద్ర
- సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లోనూ బలంగా కనిపించిన పాదచాపలు
- 75 ఏళ్ళ తర్వాత ఎవరూ ఏ పదవిలో కొనసాగకూడదనే పార్టీ నిబంధనలు
- మోడీ తప్పుకుంటే బీజేపీ కొత్త నాయకత్వం ఎవరికి అందనుదో?

భారత రాజకీయ రంగస్థలాన్ని గత పదేళ్ళుగా తన శక్తివంతమైన నాయకత్వంతో ప్రభావితం చేసిన వ్యక్తి నరేంద్ర మోదీ. ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని సంపాదించింది. 2014లో కాంగ్రెస్ను ఓడించి స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మోదీ, 2019లో మరింత బలంగా తిరిగి ఎన్నికవడం ద్వారా తన ప్రజాదరణను నిరూపించుకున్నారు. ఇక మూడవసారి అధికారంలోకి రావడం మాత్రం ఆయనకి ఒక బ్రాండ్ ఏర్పడేలా చేసింది. దేశంలో రాజకీయంగా స్థిరత తీసుకురావడమే కాదు, అభివృద్ధికి నూతన దిశనిచ్చే చర్యలు చేపట్టడంలోనూ ఆయన ముందు నిలిచారు. అంతేకాదు, దేశ భద్రత, విదేశాంగ విధానాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లోనూ ఆయన పాదచాపలు బలంగా కనిపించాయి. మోదీ రాజకీయ జీవితమే కాదు, ఆయన వ్యక్తిత్వం, నాయకత్వ శైలి, అన్ని అంశాలలోనూ ఆయనకొక ప్రత్యేక ముద్ర ఉంది. .ఇలాంటి సమయంలో ఒక కీలకమైన విషయంపై చర్చ ప్రారంభమైంది. అదేంటంటే మోదీ వయస్సు 75 సంవత్సరాలు చేరనుండటంతో, ఆర్ఎస్ఎస్కు అనుగుణంగా ఉండే బీజేపీ నిబంధన ప్రకారం ఆయన పదవిలో కొనసాగుతారా లేదా అన్నది. ఆర్ఎస్ఎస్ రహస్య నియమావళిలో 75 ఏళ్ళ తర్వాత పదవిలో కొనసాగకూడదనే సూత్రాన్ని అనేక సందర్భాల్లో స్వయంగా మోదీ కూడా ప్రస్తావించిన నేపథ్యంలో, ఇప్పుడు అదే ప్రశ్న ఆయనకు వర్తించబోతుందా అనే ఉత్కంఠ రాజకీయం వర్గాల్లో పెరుగుతోంది. మోదీ పదవి నుంచి తప్పుకుంటే బీజేపీ కొత్త నాయకత్వం ఎవరికి అప్పగిస్తుంది? తదుపరి ప్రధాని ఎవరు? అన్న ప్రశ్నలు పెద్ద ఎజెండాగా మారాయి. ఇప్పటికే బీజేపీ వర్గాల్లో నాలుగు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి %-% అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్, రాజ్నాథ్ సింగ్. వీరిలో ఎవరు ప్రధాని పదవికి అర్హులు? ఎవరి అనుభవం బలంగా ఉంది? ఎవరి చరిష్మా బలంగా ప్రజల్లో నాటుకుపోయింది? అన్నది గంభీరంగా విశ్లేషించాల్సిన అంశం. మోదీ స్థానాన్ని భర్తీ చేయగల నాయకుడు బీజేపీలో ఉన్నాడా అనే ప్రశ్న ఇప్పుడు తీవ్రంగా రాజకీయ పరిశీలకులను ఆలోచనలో పడేస్తుంది.

ఆర్ఎస్ఎస్ అంటే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఇది స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన సాంస్కృతిక సంస్థ. బహిరంగ రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనని ఈ సంస్థ, బీజేపీ వంటి అనుబంధ సంస్థల ద్వారా దేశ రాజకీయ ధోరణిని ప్రభావితం చేస్తూ వస్తోంది. ఈ సంఘం కొన్ని లోతైన నియమాలు, ఆచారాలను పాటిస్తుంది. వాటిలో ఒకటి "75 ఏళ్ల వయస్సు తర్వాత పదవులను వీడాలి" అన్న సూత్రం. ఇది అధికారికంగా ఎక్కడా లిఖిత రూపంలో లేకపోయినా, సంఘ్కు అంకితంగా పనిచేసే వారందరూ దీనిని పాటించవలసిన నైతిక బాధ్యతగా భావిస్తారు. ఈ నేపథ్యంలో 2025లో మోదీ 75 ఏళ్ళ వయస్సు చేరుతున్నందున, ఆయన్ను ఈ నియమం వర్తిస్తుందా? పదవిలో కొనసాగుతారా? అనే ప్రశ్నలపై చర్చ మొదలైంది. నిజంగా చెప్పాలంటే, ఆర్ఎస్ఎస్ ఈ నియమాన్ని ఒక మార్గదర్శకతగా మాత్రమే పరిగణిస్తుంది. ప్రతి సందర్భాన్ని వేరుగా పరిశీలిస్తుంది. నాయకుడి పాత్ర, సమయానుగుణత, దేశ రాజకీయ అవసరాలను బట్టి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు మోదీ స్వయంగా ఈ నియమాన్ని ఇతరులకు వర్తింపజేసిన దృష్ట్యా, ఇప్పుడు అదే నియమం తనకూ వర్తించాలి అనే నైతిక ఒత్తిడి మొదలవుతుంది.

ఇది కేవలం వయస్సుతో మాత్రమే కట్టుబడి ఉండే అంశం కాదు. దేశ రాజకీయ పరిణామాలు, భవిష్యత్ నాయకత్వం సిద్ధంగా ఉందా లేదా అనే ప్రశ్నలు కూడా ఇందులో భాగమే. బీజేపీ ప్రస్తుతం 2024లో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, మోదీ నేతృత్వంలోనే కొనసాగుతోంది. అటువంటి సమయంలో ఆయన పదవి నుంచి తప్పుకుంటే, పార్టీకి స్థిరత కలుగుతుందా? నాయకత్వంలో ఖాళీని భర్తీ చేయగలవారా? అన్నదే పెద్ద ప్రశ్న. అయితే ఆర్ఎస్ఎస్ పటిష్టమైన నైతిక విలువల్ని ప్రాతినిధ్యం వహించేది కాబట్టి, ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు సామూహికంగా చర్చ చేసి తుది నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

మోదీకి మాత్రమే ఈ నియమం వర్తిస్తుందా అన్న ప్రశ్నను కూడా పరిశీలించాలి. ఎందుకంటే మోదీ పాత్ర స్వతంత్రమైనది కాదు, దేశవ్యాప్తంగా ప్రజలు ఆయన్ను నాయకుడిగా ఒప్పుకున్న తీరును పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే శ్రేష్ఠులు. వారి అభిప్రాయాన్ని రాజ్యాంగానికి విరుద్ధంగా కాకుండా గౌరవించడం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఈ సందర్భంలో ఆర్ఎస్ఎస్ నియమాలకూ ప్రజల నిబద్ధతలకూ మధ్య సమతుల్యతను చూడాలి. ఒకవేళ ప్రజల మెజారిటీ ఇంకా మోదీని నాయకుడిగా కోరుకుంటే, అటువంటి సమయంలో ఆయన పదవిలో కొనసాగడాన్ని తప్పుగా చూడడం అన్యాయమే అవుతుంది. ఇక చరిత్రను చూసినా, వయస్సు పదవికి అడ్డంకి కాదని అనేక ఉదాహరణలు ఉన్నాయి. మనముందు ఉన్న ఉదాహరణగా మొరార్జీ దేశాయ్ను తీసుకోవచ్చు. ఆయన 81 ఏళ్ళ వయస్సులో దేశ ప్రధానమంత్రిగా పని చేశారు. అంతకన్నా ముందు పి.వి. నర్సింహారావు కూడా వృద్ధాప్యంలో ప్రధానిగా చురుకుగా పనిచేశారు. అంతేకాదు, ప్రపంచ రాజకీయాల్లోనూ అమెరికాలో జో బైడెన్ వంటి నేతలు 80 ఏళ్ళు దాటినా పదవిలో కొనసాగుతున్నారు. అటువంటి నేపథ్యంలో, మోదీ 75 ఏళ్ళు దాటినా పదవిలో ఉండటం విశేషం కాదు. అది రాజకీయ అవసరం, నాయకత్వ ఖాళీ, అంతర్జాతీయ స్థాయిలో మోదీకి ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో సమర్థించదగినదే అవుతుంది.

అయితే ఇది ఒకటే కోణం. రెండవ కోణం ఏమిటంటే , బీజేపీ కొత్త నాయకత్వాన్ని రూపొందించేందుకు సిద్ధంగా ఉందా? తదుపరి తరం నాయకులు సిద్ధమా? అంటే కొంత మేరకు అవును. ప్రస్తుతం పార్టీలో నాలుగు బలమైన నేతలు ఉన్నారు, వారు ప్రధానమంత్రి పదవికి నామినేషన్ రేసులో ఉన్నవారిగా పరిగణించబడుతున్నారు. వారే అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్, రాజ్నాథ్ సింగ్.

అమిత్ షా పేరు వింటేనే మోదీ నాయకత్వ శైలి, బీజేపీ ఎన్నికల యంత్రాంగం, హిందుత్వ రాజకీయం గుర్తుకువస్తాయి. ఆయన మోదీ అత్యంత నమ్మకస్తుడిగా, సుదీర్ఘకాలంగా మిత్రుడిగా, రాజకీయ శక్తిగా బీజేపీలో అవతరించారు. 2014 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలో ఆయన వ్యూహాలకు ప్రధాన పాత్ర ఉంది. పార్టీను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో అమిత్ షా పాత్ర అపారమైంది. గుజరాత్లో అసెంబ్లీ ఎన్నికలు, దేశవ్యాప్తంగా లోక్సభ పోరాటాలు, రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచార నిర్వహణ వంటి పనుల్లో ఆయన క్రమశిక్షణ, గణాంక ఆధారిత వ్యూహాలతో బీజేపీని విజయం వైపు నడిపారు. హోంశాఖ మంత్రిగా ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, ఆర్టికల్ 370 రద్దు, సి ఏ ఏ వంటి చట్టాల్లో ఉన్న పాత్ర ఆయన చురుకుదనం, ధైర్యాన్ని ప్రతిబింబిస్తాయి. మోదీ తరహాలోనే ఆయనకు భవిష్యత్ దృష్టి, ఆర్ఎస్ఎస్తో ముడిపడి ఉండే రాజకీయం పట్ల అంకితభావం ఉంది. అయితే ప్రజల్లో ఆయనకు మోదీ లాంటి చరిష్మా లేదు అన్న విమర్శలు ఉన్నా, బలమైన నేతగా, నాయకత్వ మేధావిగా మాత్రం అనేకమంది భావిస్తున్నారు.

నితిన్ గడ్కరీ పేరు వినగానే అభివృద్ధి, ఫలితాలపై దృష్టి, పునాది మౌలిక సదుపాయాల రూపకల్పన గుర్తుకు వస్తాయి. ఆయన రోడ్ ట్రాన్స్పోర్ట్, హైవే మంత్రిగా పనిచేస్తూ గత 10 ఏళ్లలో భారతదేశ రోడ్ల రూపురేఖను మార్చేశారు. భాజపాలో ఆయన "విషయనిపుణుడైన మితవాద నాయకుడు" అనే గుర్తింపు పొందారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఈ నేత, ఆర్ఎస్ఎస్ కేడర్ నుంచి వచ్చినప్పటికీ ప్రజాస్వామ్య విధానాలను గౌరవించే నడవడికతో మితవాదులకు, ఇతర పార్టీ నేతలకూ గౌరవార్హమైన నేతగా నిలిచారు. గడ్కరీ స్వచ్ఛత, పనితీరు పట్ల నిబద్ధత, రాజకీయ వ్యూహాలు అర్థమవుతాయన్న విశ్వాసం కలిగిన నేత. ఆయనకు బహుళ పార్టీల మద్దతు పొందే సామర్థ్యం ఉంది. అయితే హిందుత్వ భావజాలం విషయంలో కొంతమంది కఠినవాదులు ఆయనపై అసంతృప్తిగా ఉండొచ్చు. అయినా బీజేపీ బలమైన ప్రగతిశీల ముఖంగా ఆయన ప్రధానమంత్రి అభ్యర్థిగా పరిగణించబడే స్థాయి కలిగి ఉన్నారు.

యోగి ఆదిత్యనాథ్ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, రాజకీయ రంగంలో మోదీ తరహాలోనే ప్రజాదరణ కలిగిన అత్యంత శక్తిమంతమైన నేతగా ఎదిగారు. గోరఖ్పూర్ నుంచి వచ్చిన ఈ హిందూ మఠాధిపతి, 2017లో సీఎం పదవి చేపట్టిన తర్వాత పాలనలో గట్టి నిర్ణయాలు తీసుకుంటూ నిలిచారు. క్రైమ్ కంట్రోల్, అకౌంటబిలిటీ, ఇన్వెస్టర్ సమ్మిట్లు, మహిళ భద్రత వంటి అంశాల్లో ఘన విజయాలు సాధించారు. ఆయనకు బీజేపీలో యువతలో గట్టి పట్టుంది. ఉగ్రవాదంపై గట్టి పోరాటం, యూపీలో రామ మందిర నిర్మాణ వేగం వంటి విషయాల్లో హిందుత్వ భావజాలానికి ప్రతిరూపంగా నిలిచారు. అయితే ఆయనను వ్యతిరేకించే వర్గాలు "కఠినవాది", "హిందూ రాజ్యాన్ని ప్రోత్సహించే నేత"గా పేర్కొంటున్నా, ఆయనకు ఉన్న ప్రజాధరణ, నిబద్ధత ప్రధానిగా పరిగణించాల్సిన నేతగా నిలుస్తోంది. ఆయనలో మోదీ తరహా పబ్లిక్ కనెక్ట్ ఉన్నట్లు విశ్లేషకులు అంటున్నారు.

రాజ్నాథ్ సింగ్ %-% బీజేపీలో అత్యంత సీనియర్ నేతలలో ఒకరు. విద్యాశాఖ మంత్రిగా, హోంశాఖ మంత్రిగా, ప్రస్తుతం రక్షణ మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞుడైన వ్యక్తి. ఆయనకు పార్టీ, ఆర్ఎస్ఎస్ ఇద్దరిలోనూ గౌరవం ఉంది. మితవాదులకు ఆయన చాలా దగ్గరి వ్యక్తి. మానవత్వంతో కూడిన హిందుత్వాన్ని మద్దతిచ్చే నేతగా ఆయన పేరు బలంగా వినిపిస్తుంది. భయపెట్టే రాజకీయం కాకుండా శాంతియుత ధోరణిలో రాజకీయాన్ని నడిపే శైలి ఆయన సొంతం. పార్లమెంటులో కూడా ఆయనకు విపక్షాల నుంచి గౌరవం ఉంది. ప్రధాని పదవికి నిశ్శబ్దంగా ఉన్నా, అర్హత, అనుభవం, విశ్లేషణ సామర్థ్యం అన్నింటిలోనూ ఆయన అగ్రస్థానంలో ఉంటారు. ఆయన ప్రధానిగా వస్తే దేశానికి స్థిరత లభిస్తుంది, మితవాద పాలన ఉంటుంది అనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో ఉంది.

ఇప్పటివరకు చెప్పిన విషయాలన్నింటినీ పరిశీలిస్తే, నరేంద్ర మోదీ తర్వాత బీజేపీలో ప్రధానమంత్రి పదవికి పోటీ చేసే నాయకులు నాలుగుగురు ఉన్నా, వారిలో ఎవ్వరూ మోదీ స్థాయి ప్రజాదరణ, చరిష్మా, అంతర్జాతీయ గుర్తింపు లేదు. అమిత్ షా వ్యూహాల్లో బలంగా ఉన్నా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించలేకపోయారు. నితిన్ గడ్కరీకు అభివృద్ధి పట్ల నిబద్ధత ఉంది కానీ ప్రజల్లో గుర్తింపు తక్కువ. యోగి ఆదిత్యనాథ్కు ఉత్తరప్రదేశ్లో పేరు ఉంది కానీ దేశవ్యాప్తంగా అందరూ అంగీకరిస్తారు అన్న గ్యారంటీ లేదు. రాజ్నాథ్ సింగ్ అనుభవజ్ఞుడు కానీ ప్రజల్లో ప్రభావం తక్కువ. ఇందువల్ల బీజేపీకి మోదీకి బదులుగా కొత్త ప్రధానిని పెట్టే అవకాశం చాలా తక్కువ. వాస్తవానికి మోదీ పదవిలో ఉండకపోతే పార్టీకి అస్థిరత, నాయకత్వ లోటు కలిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రజల్లోనూ నిరాశ కలిగే అవకాశం ఉంది. గతంలో వయసు ఎక్కువ ఉన్నవాళ్లు కూడా ప్రధానిగా కొనసాగిన ఉదాహరణలు ఉన్నాయి. మోదీ వయస్సు 75 దాటినా, ఆరోగ్యంగా ఉన్నారు, మానసికంగా బలంగా ఉన్నారు, ఇంకా దేశానికి అవసరమైన నాయకుడే.

అందుకే, మోదీ పదవిలో ఉండకూడదనే నిర్ణయం తీసుకునే అవకాశం కేవలం 1 శాతం మాత్రమే ఉంది. మిగిలిన 99 శాతం అవకాశాల్లో మోదీ-యే మరోసారి ప్రధానిగా కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు ఆయన నాయకత్వాన్ని ఇంకా కోరుతున్నారు, బీజేపీకి కూడా ఆయన అనివార్యంగా మారారు. అటువంటి పరిస్థితుల్లో బీజేపీ వేరే నాయకుడిని ప్రధానిగా ప్రకటించే అవకాశం చాలా చాలా తక్కువ.ఈ నేపథ్యంలో బిజెపి అధికారానికే ముప్పు వచ్చే ప్రమాదం కూడా ప్రధాని మారితే ఏర్పడే పరిస్థితి కూడా ఉంది. ప్రపంచంలో యుద్ధాలు,అనిశ్చితులు కొనసాగుతున్న తరుణంలో మోది లా వ్యూహాత్మకంగా మెలిగే ప్రధానిగా వీరిలో ఎవరూ ఉండే అవకాశం లేదన్న అభిప్రాయం బలపడి ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ఫార్మా ఎగుమతులకు కొత్త కాప్ ముప్పు

భారత ఔషధ ఎగుమతి మండలి ఫార్మెక్సిల్, సిడిఎస్కో విడుదల చేసిన తాజా సర్క్యులర్‌పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇందులో కాప్ (ఫార్మాస్యూటికల్ ఉత్పత్తి సర్టిఫికేట్) దరఖాస్తులను కేవలం ఒ.ఎన్.డి.ఎల్.ఎస్ పోర్టల్ ద్వారానే సమర్పించాలని వినహాయింపులేని ఆదేశం ఇచ్చారు. దీనివల్ల భారతదేశం నుండి 45% ఎగుమతులను జరిగే రో (మిగిలిన ప్రపంచం) మార్కెట్లు తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ కే. రాజ భాను హెచ్చరించారు. ఫార్మెక్సిల్ ఈ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకముందు ఎగుమతిదారులకు మార్గసూచులు ఇచ్చే విధంగా దశలవారీగా అవలంబించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను కోరింది. ప్రస్తుత ప్రక్రియలతో పాటు కొత్త విధానం ఒక దశలో కొనసాగించాలని అభిప్రాయాన్ని వెల్లడించింది. నాణ్యత నియంత్రణతో పాటు వాణిజ్య మద్దతు కూడా అవసరం అని, లేకపోతే భారత ఎగుమతులకు దీర్ఘకాలిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని డిజి పేర్కొన్నారు. కొన్ని ఔషధాలను 'కొత్త ఔషధాల'గా వర్గీకరించడం ద్వారా కూడా కాప్ మంజూరు ఆలస్యం అవుతోందని ఫార్మెక్సిల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉదాహరణకు, సాధారణ టాబ్లెట్లపై కోటింగ్ ఉండటం వలన కూడా వాటిని కొత్త రూపంగా పరిగణించడం వల్ల గణనీయమైన ఆలస్యాలు ఏర్పడుతున్నాయి. ఇది ఎగుమతి బిడ్లను బాగా తగ్గించేస్తుంది. అంతేకాక, సిడిఎస్కో పోర్టల్‌పై గల తాత్కాలిక డేటా ఆధారంగా ప్రపంచ నియంత్రణ సంస్థలు భారత ఔషధాలపై అనవసరమైన హెచ్చరికలు జారీ చేస్తున్నాయని ఫార్మెక్సిల్ పేర్కొంది. ఇవి ఎగుమతులతో సంబంధం లేని దేశీయ నమూనాలపై ఆధారపడినప్పటికీ, విదేశీ మార్కెట్లు వీటిని నెగటివ్‌గా అభిప్రాయపడుతున్నాయి. ఇది "బ్రాండ్ ఇండియా"పై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని ఫార్మెక్సిల్ హెచ్చరించింది.

## జస్ప్రీత్ బుమ్రాతో చేతులు కలిపిన వోక్స్‌వ్యాగన్



వోక్స్‌వ్యాగన్ ఇండియా నేడు జస్ప్రీత్ బుమ్రాతో వ్యూహాత్మక బ్రాండ్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. వోక్స్‌వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ మాట్లాడుతూ, "ఈ సహకారం పనితీరుకు మించి ఉంటుందిటీ ఇది మా మోటార్‌స్పోర్ట్ డి.ఎన్.ఎ.తో అనుసంధానించబడిన ఉద్దేశ్య ప్రకటన. మేము సారాంశంతో పాతుకుపోయిన కథనాన్ని రూపొందించాము, ఇది పాత్రను ప్రతిబింబిస్తుంది, నమ్మకాన్ని పెంచుతుంది మరియు మా ప్రేక్షకులతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. వేగవంతమైన, ఖచ్చితమైన బౌలింగ్‌ను పునర్నిర్వచించిన క్రికెట్ దిగ్గజం జస్ప్రీత్ బుమ్రాతో చేతులు కలపడానికి మేము సంతోషిస్తున్నాము. జస్ప్రీత్ మరియు గోల్ఫ్ జిటిఐ యొక్క శక్తివంతమైన ద్వయం ఖచ్చితంగా మా కస్టమర్లను ఆకర్షిస్తుంది" అని అన్నారు. జస్ప్రీత్ బుమ్రా మాట్లాడుతూ "నిజమైన పనితీరు బిగ్గరగా ఉండనవసరం లేదని - అది స్థిరంగా ఉండాలని నేను ఎప్పుడూ నమ్ముతాను. వోక్స్‌వ్యాగన్ మరియు గోల్ఫ్ జిటిఐతో భాగస్వామ్యం సహజంగా సరిపోతుందని నేను భావించాను. ఇది దాని ఖచ్చితత్వం మరియు ఉనికి కోసం నేను చాలా కాలంగా ఆరాధించే బ్రాండ్, మరియు పనితీరుతో అత్యుత్తమైన దానితో అనుబంధం కలిగి ఉండటం నాకు గర్వంగా ఉంది."క్రమశిక్షణ, స్థిరత్వం మరియు నిశ్శబ్ద నాయకత్వంతో నిర్వచించబడిన బుమ్రా ప్రయాణం గోల్ఫ్ జి.టి.ఐ యొక్క నైతిక ప్రమాణాలను ప్రతిబింబిస్తుంది. ఈ సహకారం భారతదేశంలో వోక్స్‌వ్యాగన్ యొక్క సాధావ్యతను మెరుగుపరుస్తుంది, వాంఛనీయతను పెంచుతుంది, ఒక ఐకానిక్ కార్ల తయారీదారుగా మాత్రమే కాకుండా, వ్యక్తిత్వాన్ని మరియు ఛాంపియన్ల విశ్వసనీయతను గౌరవించే బ్రాండ్‌గా కూడా. సినిమా చూడటానికి లింక్ పై క్లిక్ చేయండి.

## అమెజాన్ ఫైర్ టివి స్టిక్ తో కొత్త టీవీ అనుభవం



మీరు మీ టెలివిజన్‌లో నెమ్మదిగా నావిగేషన్ మరియు ఆలస్యం అనుభవంతో ఇబ్బంది పడుతుంటే, మీరు కొత్త టీవీని కొనాలని ఆలోచిస్తూ ఉండవచ్చు. అయితే, నేడు మీ విశ్రమ అనుభవాన్ని స్మార్ట్‌గా, వేగంగా, ల్యాగ్-ఫ్రీగా మరియు సున్నితంగా చేయడానికి అప్‌గ్రేడ్ చేయగల ఎంపికలు ఉన్నాయి. అమెజాన్ ఫైర్ టివి స్టిక్ లైవ్, ఫైర్ టివి స్టిక్ లైట్, ఫైర్ టివి స్టిక్ హెచ్.డి. మరియు ఫైర్ టివి స్టిక్ 4కె వంటి అనేక ఎంపికలను అందిస్తుంది ఒకే స్క్రీన్‌పై వినోదం మరియు కంటెంట్ ఎంపికలు సమృద్ధిగా ఆస్వాదించండి: ఫైర్‌టివి తో మీ టెలివిజన్‌ను అప్‌గ్రేడ్ చేయడం వల్ల అమెజాన్ యాప్‌స్టోర్ ద్వారా 12,000ల యాప్‌లలో వేలాది సినిమాలు, టీవీ షోలు మరియు ఎపిసోడ్‌లు, గేమ్‌లు మరియు మరెన్నింటికి యాక్సెస్ లభిస్తుంది. ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్, జీ5, మరియు సోనీలివ్ వంటి ప్రసిద్ధ సేవల నుండి మీకు ఇష్టమైన తెలుగు సినిమాలు మరియు ఇతర కంటెంట్‌ను స్ట్రీమ్ చేసుకోవచ్చు.

## ఆనందిస్తున్న ఆలివ్‌లు



ఇంట్లో వండిన వారపు విందుల వరకు, భారతదేశ వంటశాలలు ఆలివ్‌ల బహుముఖ, పంచ్ ఆకర్షణను కనుగొంటున్నాయి. ముందు ఎన్నడూ లేని విధంగా ఆలివ్‌లను రెట్టింపు చేస్తున్నాయి.

1. స్నాక్స్‌గా

ఆలివ్‌లను ఉప్పగా, సంతృప్తంగా మరియు వింతగా వ్యసనపరుడైనవి. మీరు వాటిని ప్లెయిన్‌గా పాప్ చేసినా లేదా బీర్‌తో జత చేసినా, అవి మనకు అవసరమని మనకు తెలియని పెద్దల స్నాక్. ఫ్రగాటా యొక్క కొత్త గ్రీన్ పిటెడ్ ఆలివ్‌లు జాడి నుండి నేరుగా తినడానికి సిద్ధంగా ఉన్నాయి.

2. పిజ్జా టాపింగ్ నుండి పాంట్రీ ప్రధానమైన వంటకం ఆలివ్‌లను చూసేవారా. ఇప్పుడు? అవి మీ మసాలా మరియు ఊరగాయల పక్కన కూర్చున్నాయి. పాస్తా మరియు పులావ్ నుండి హమ్మస్ చట్నీలు మరియు తందూరి ప్లాటర్ల వరకు వాడుతాము

3. ఆలివ్‌లలో యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి - వాటిని సలాడ్లు, కొసాక్ బౌల్స్ మరియు దోసలలో కూడా విసిరివేస్తున్నారు.

4. ఆహారం ఇకపై రుచి గురించి మాత్రమే కాదు - ఇది మీ ఫీడ్‌లో ఎలా కనిపిస్తుందనే దాని గురించి. ఒకే ఆలివ్ గార్నిష్ బోరింగ్‌గా మారుతుంది.

5. ఆలివ్ నూనె సలాడ్ డ్రెస్సింగ్ కోసం మాత్రమే ఉన్న రోజులు పోయాయి. ఫ్రగాటా యొక్క ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఇప్పుడు నిస్సారంగా వేయించడానికి, వేయించడానికి, బేకింగ్ చేయడానికి - బేబీ ఫుడ్‌కు కూడా ఉపయోగించబడుతుంది!

6. బార్ స్నాక్ వి. హై-ఎండ్ బార్లు మరియు రెస్టారెంట్లు స్పైసీ ఆలివ్‌లు, ఆలివ్ టేపనేడ్ మరియు ఆలివ్-స్టఫ్డ్ మార్టినిస్‌లను అందిస్తున్నాయి. మ్యాండేలెడ్ కాక్‌టెయిల్ ఆలివ్‌లు ఈవెంట్‌లు మరియు హౌస్ పార్టీలలో ప్రధానమైనవిగా మారుతున్నాయి.

## అజిలెంట్ ప్రో ఐక్యూ మాస్ డిటెక్టర్లు ప్రారంభం



అజిలెంట్ టెక్నాలజీస్, ఇండియాలో ఇన్ఫినిటీల్యాబ్ ప్రో ఐక్యూ సిరీస్ మాస్ డిటెక్టర్లను జూలై 2025లో విడుదల చేసింది. ఈ స్మార్ట్, హై సెన్సిటివ్ సిస్టమ్స్ ప్రో ఐక్యూ మరియు ప్రో ఐక్యూ ప్లస్ ద్రవ క్రొమటోగ్రఫీ-మాస్ డిటెక్షన్ (ఎల్‌సి-ఎంఎస్)లో విప్లవాత్మక మార్పు తీసుకురావడం లక్ష్యంగా రూపొందించబడ్డాయి. ట్రిపుల్ క్వాడ్రుపోల్ స్థాయి సెన్సిటివిటీని ఒకే క్వాడ్రుపోల్ సిస్టమ్‌లో అందించడంతో పాటు, ఈ డివైస్‌లు బయోమాలిక్యూల్, మైనర్ ఇంప్యూరిటీస్, ట్రేస్ కంటామినెంట్స్ వంటి సంక్లిష్ట విశ్లేషణలను సులభతరం చేస్తాయి. ఇవి అజిలెంట్ ఇన్ఫినిటీల్యాబ్ ఎల్ సి మరియు ఓపెన్‌ల్యాబ్ సాఫ్ట్‌వేర్‌తో సహజంగా అనుసంధానమవుతాయి.

అనేక సిఆర్ఓలు, సిడిఎంఓలు మరియు ఔషధ సంస్థల శాస్త్రవేత్తల సమక్షంలో జరిగిన లైవ్ డెమోలో, ఈ సిస్టమ్స్‌ప్రయోగశాల సామర్థ్యం ఎలా, డేటా క్వాలిటీని పెంచుతుందో చూపించబడింది. నందకుమార్ కలితే గారు ఈ ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, "ఇది భారత శాస్త్ర పరిశోధన రంగానికి వేగవంతమైన, ఖచ్చితమైన పరిష్కారాన్ని అందించే దిశగా ముందడుగు," అని తెలిపారు. మాస్ బేస్డ్ ప్యూరిఫికేషన్ నుంచి, ఒలిగోన్యూక్లియోటైడ్స్, పెప్టైడ్స్, ప్రోటీన్స్ లాంటి బహుళ కారకాలతో విశ్లేషణ వరకు ఈ సిస్టమ్‌లు విస్తృత అప్లికేషన్‌లకు అనుకూలంగా ఉన్నాయి. అజిలెంట్ ఈ సాంకేతికతలతో భారత శాస్త్రవేత్త పరిశోధనకు, నాణ్యత నిర్ధారణకు పటిష్ఠ మద్దతు అందిస్తోంది.

## ప్రైమ్ డే స్పెషల్: గిగిల్ బాక్స్, కిరాణా డీల్స్

అమెజాన్ ప్రైమ్ డే 2025 సందర్భంగా, తాజా కిరాణా, రోజువారీ అవసరాలు మరియు ప్రత్యేకంగా రూపొందించిన గిగిల్ బాక్స్ బేబీ గిఫ్ట్ హ్యాంపర్‌పై భారీ డీల్స్ అందుబాటులో ఉన్నాయి. 30 లక్షలకు పైగా డైలీ నీడ్స్‌పై 60% వరకు తగ్గింపు లభించగా, బ్రూ, డాబర్, మెక్‌కెన్ వంటి బ్రాండ్లపై తాజా ఆఫర్లు, కిరాణా సరుకులపై 50% వరకు తగ్గింపు ఉంది. గిగిల్ బాక్స్ అనేది నూతన తల్లిదండ్రుల కోసం అమెజాన్ ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం బేబీ కేర్ హ్యాంపర్, ఇది ప్యాంపర్స్, జాన్సన్స్, సెబామెడ్ వంటి నమ్మకమైన బ్రాండ్ల ఉత్పత్తులతో భర్తీ అయింది. అలాగే ఆశీర్వాద్ ఆటా టాటా సాల్ట్ వంటి వినియోగదారుల అవసరమయ్యే వస్తువులపై కూడా భారీ తగ్గింపులు ఉన్నాయి.

## సెన్సెక్స్ 690 పాయింట్లు డౌన్ ఐటీ షేర్లలో అమ్మకాలు..

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఓ వైపు టారిఫ్‌ల విషయంలో నెలకొన్న అనిశ్చితి... మరోవైపు ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకి పడేశాయి. టీసీఎస్ క్యూ1 ఫలితాలు మెప్పించకపోవడంతో ఐటీ షేర్లు నేడు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆటోమొబైల్ షేర్లు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700 పాయింట్లు మేర నష్టపోగా.. నిఫ్టీ 25,200 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,820.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,190.28) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,442.25 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. 689.81 పాయింట్ల నష్టంతో 82,500.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 205.40 పాయింట్ల నష్టంతో 25,149.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.80గా ఉంది.



సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్ (3.45%), మహీంద్రా అండ్ మహీంద్రా (2.75%), భారతీ ఎయిర్‌టెల్ (2.20%), టాటా మోటార్స్ (2%), టైటాన్ (1.73%) ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్ (4.61%), యాక్సిస్ బ్యాంక్, సన్‌ఫార్మా, ఎస్‌బీఐ, ఎటర్నల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధర 68.78 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,3522.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కారణాలు ఇవే..

త్రైమాసిక ఫలితాల్లో అంచనాలను అందుకోవడంలో టీసీఎస్ విఫలమైంది. గతేడాదితో పోలిస్తే 6 శాతం వృద్ధితో రూ.12,760 కోట్ల లాభాన్ని నమోదు చేసినప్పటికీ.. స్థిర కరెన్సీ వద్ద 3 శాతం మేర క్షీణత నమోదైంది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో క్లయింట్లు ఐటీపై ఖర్చు తగ్గించుకుంటున్నట్లు బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ ఏడాది ఐటీ కంపెనీల ఆదాయ అంచనాలను తగ్గిస్తున్నాయి. దీంతో ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు 1-3 శాతం కుంగాయి.. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 2 శాతం మేర క్షీణించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా కెనడాపై 35 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాన వ్యాపార భాగస్వాములపై 15-20 శాతం టారిఫ్ విధిస్తామని సంకేతాలు ఇచ్చారు. దీంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. గ్లోబల్‌గా మదుపర్ల సెంటిమెంట్‌పై ప్రభావం పడింది.

## తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి గ్లెనీగల్స్ హాస్పిటల్ మైక్లిప్ విధానం

హైదరాబాద్ : ఒక 75 ఏళ్ల మగ రోగికి మైక్లిప్ విధానం(ట్రాన్స్ కాథెటర్ ఎడ్జ్-టు-ఎడ్జ్ రిపేర్ - టిఇఇఆర్) విజయవంతంగా నిర్వహించడం ద్వారా గుండె సంబంధ సంరక్షణలో ప్రత్యేకమైన మైలురాయిని అధిగమించినట్టు గ్లెనీగల్స్ హాస్పిటల్, లకడీకాపూల్, హైదరాబాద్ గర్వంగా ప్రకటిస్తోంది. చీఫ్ కార్డియాలజిస్ట్ డా. ఎం. సాయి సుధాకర్ నైపుణ్య సారథ్యంలో ఈ ఇంటర్వెన్షన్ చేపట్టి నిర్వహించారు. తెలుగు భాష మాట్లాడే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిపిన ఇదే మొదటిసారి కాగా, దక్షిణ భారతదేశంలో ఇది రెండవసారి. రోగికి తీవ్రమైన మిట్రల్ రెగర్జిటేషన్ (ఎంఆర్), తీవ్రమైన పల్మొనరీ ఆర్టీరియల్ హైపర్‌టెన్షన్ (పిఏహెచ్) వున్నట్టు గుర్తించారు, అలాగా అతను



ఎన్‌వైహెచ్ఎ క్లాస్ 4గుండె వైఫల్య లక్షణాలని కూడా అనుభవిస్తున్నారు. అతనికి ముఖ్యంగా సరిగా ఊపిరి ఆడటం లేదు, కనీస శారీరక కార్యకలాపాలు నిర్వహించుకో లేకుండా వున్నారు. శస్త్రచికిత్సలో ఎక్కువ ముప్పు ఎదురయ్యే అవకాశం, ఊపిరితిత్తులకి సంబంధించిన సంక్లిష్టమైన ప్రొఫైల్ వున్నందున, సాంప్రదాయిక మిట్రల్ వాల్వ్ రీప్లేస్మెంట్ (ఎంవిఆర్)కి ఆయన తగిన స్థితిలో లేరని తేలిపోయింది.

డా. ఎం. సాయి సుధాకర్ మార్గదర్శకత్వంలో, కార్డియాక్ బృందం, అధునాతన ట్రాన్స్‌ఎసోఫాజియల్ ఎకోకార్డియోగ్రఫీ, ఫ్లోరోస్కోపీలని ఉపయోగించి, మినిమల్లీ ఇన్వేసివ్ మైక్లిప్ విధానమన్ని విజయవంతంగా నిర్వహించారు. డా. ఎం. సాయి సుధాకర్, మాట్లాడుతూ, "వేరే ఎలాంటి శస్త్రచికిత్స అవకాశాలూ లేని రోగుల పరిస్థితిలో అధునాతన స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లు ఎంతటి మార్పు తీసుకురాగలవనడానికి ఈ కేసు మంచి ఉదాహరణగా నిలుస్తుంది. శస్త్రచికిత్స నిర్వహించలేమని తేల్చిన రోగికి మా బృందం అనుభవం, నిబద్ధత వల్ల జీవితాన్ని మార్చివేయగలిగిన చికిత్సని అందించగలిగేము" అన్నారు.

## బేయర్ ఫెలుజిత్ తో వరి పొలాలకు రక్షణ

నెల్లూరు: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న, శిలీంధ్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్లు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు. తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకొనజోల్‌లను కలిపిన ఫెలుజిత్‌ వైవిధ్యమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి




నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ (స్ప్రే) అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూ పోడ తెగుళ్లపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

## రేంజ్ రోవర్ ఎస్వీ బ్లాక్ ఆవిష్కరణ ప్రారంభం

రేంజ్ రోవర్ 2025లో తన లగ్జరీ కార్ల శ్రేణిని విస్తరిస్తూ, గుడ్‌వుడ్ ఫెస్టివల్ ఆఫ్ స్పీడ్‌లో నూతనంగా "ఎస్వీ బ్లాక్" మోడల్‌ను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసింది. ఇది ఎస్వీ సెరెనిటీ, ఎస్వీ ఇంట్రెపిడ్ మోడళ్లతో పాటు, ప్రత్యేకమైన నార్విక్ గ్లోస్ బ్లాక్ ఫినిషింగ్, అల్ట్రా అద్భుతమైన బ్లాక్ బాహ్య మరియు లోపలి డిజైన్, హైస్పెక్ ఫ్లోర్ మరియు బాడీ-అండ్-సోల్ సీట్లు వంటి అత్యాధునిక సాంకేతికతతో అందించబడుతోంది. 615పిఎస్ విశిష్టతతో, వీటి పనితీరు మరియు లగ్జరీ రెండు సమపాళ్లలో ఉన్నాయి.



ఈ మోడల్‌లో వినూత్నంగా ప్రవేశపెట్టిన "సెన్సరీ ఫ్లోర్" టెక్నాలజీ, ప్రయాణికులకు సంగీతాన్ని శరీరమంతటా అనుభవించేలా చేస్తుంది. ఈ ఫీచర్ రేంజ్ రోవర్ ఎస్వీ మోడళ్లకు ప్రామాణికంగా అందించబడుతోంది. దీనిలో హాప్టిక్ కార్పెట్ మ్యాట్ల ద్వారా ట్రాన్స్‌డ్యూసర్‌లు ఆడియోకు స్పందనగా ఫీలింగ్ ఇస్తాయి, ఇది ప్రయాణికులకు మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు వెల్‌నెస్ మోడ్‌లను కలిగి ఉంది. బాహ్యంగా, ఎస్వీ బ్లాక్ ప్రత్యేకమైన 23 అంగుళాల గ్లోస్ బ్లాక్ అల్లాయ్ వీల్స్, నల్ల గ్రిల్, ముదురు బ్రాండ్ లోగోలు, మరియు సొగసైన సిరామిక్ ఎస్వీ రౌండెల్‌తో ఆకర్షణీయంగా ఉంది. లోపల, ఎబోనీ సెమి-అనిలిన్ లెదర్, బ్లాక్ విర్డ్ వెనీర్లు, శాటిన్ బ్లాక్ గేర్ షిఫ్టర్, మరియు మోనోక్రోమ్ మూన్‌లైట్ క్రోమ్ డీటెయిలింగ్ లాంటి ఫీచర్లు దీన్ని అత్యున్నత విలాసానికి ప్రతినిధిగా నిలుపుతున్నాయి. 2025 చివర్లో నుంచి అందుబాటులోకి వచ్చే ఈ మోడల్, నాలుగు లేదా ఐదు సీట్ల ఎలివేట్బులిటి కాన్ఫిగరేషన్‌తో కొనుగోలుకు సిద్ధంగా ఉంటుంది. రేంజ్ రోవర్ పిరెల్లి పి-జీరో అనే ఇండస్ట్రీ-ఫస్ట్ టైర్లను కూడా ప్రవేశపెడుతోంది, ఇవి 70% బయో మరియు రీసైకిల్ పదార్థాలతో తయారు చేసినవి. ఈ మోడల్ ఫ్లాగ్‌షిప్ లగ్జరీ కార్లకు నూతన ప్రమాణాలను స్థాపించింది.

## స్టడీ యూకే బ్రీఫింగ్‌కు విద్యార్థులకు ఆహ్వానం

స్టడీ యూకే బ్రీఫింగ్‌కు విద్యార్థులకు ఆహ్వానం బ్రిటిష్ కౌన్సిల్, యూకేలో ఉన్నత విద్యను కొనసాగించనున్న భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "స్టడీ యూకే ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్" అనే వర్చువల్ సెషన్‌ను 2025 జూలై 29న మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు (భారత కాలమానం ప్రకారం) నిర్వహిస్తోంది. ఇది యూకే యూనివర్సిటీల నుండి ఆఫర్ పొందిన విద్యార్థులకు ప్రయాణానికి ముందు అవసరమైన సమాచారం మరియు మార్గదర్శకత్వం అందించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సెషన్‌లో యూకే విద్యా జీవితానికి సులభంగా అనుగుణంగా మారడానికి సహాయపడే కీలక అంశాలపై నిపుణులు చర్చిస్తారు. ప్యాకింగ్, బడ్జెట్ ప్లానింగ్, వీసా ప్రక్రియ, వసతి ఏర్పాట్లు, ఆరోగ్య సేవలు, మానసిక సంక్షేమం తదితర విషయాలపై సమగ్రమైన సమాచారం అందించబడుతుంది. యూకేలో వారి విద్యా ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేందుకు ఇది ఉపకరిస్తుంది.ఈ ఈవెంట్‌లో యుకెవిఐ (యూకే వీసాలు & ఇమ్మిగ్రేషన్) ప్రతినిధులు వీసా సంబంధిత తాజా మార్గదర్శకాలను అందిస్తారు. అలాగే యూకేలో చదువుతున్న పూర్వ విద్యార్థులు వారి ప్రత్యక్ష అనుభవాలు, సలహాలు పంచుకుంటారు. ఇది విద్యార్థులకు నేరుగా సమాచారాన్ని అందిస్తూ, యూకే విద్యా జీవితంపై ప్రాథమిక అవగాహన పెంపొందించేందుకు




అవకాశం కల్పిస్తుంది.విద్యార్థులు ఈ బ్రీఫింగ్‌లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ అనంతరం, వర్చువల్ సెషన్‌కు చేరేందుకు సంబంధించిన మరిన్ని వివరాలు వారికి పంపబడతాయి. యూకే విద్యాభ్యాసాన్ని ప్రారంభించబోయే విద్యార్థులకు ఇది ఎంతో విలువైన అవకాశం.

## సిగాచీ ప్రమాదంపై కుటుంబాలకు మధ్యంతర సహాయం

తెలంగాణ పశామైలారం సిగాచీ ఇండస్ట్రీస్ ఫెసిలిటీలో జరిగిన దుర్ఘటనపై బాధిత కుటుంబాలకు కంపెనీ ముందడుగు వేసింది. జూలై 9, 2025న కంపెనీ ఎనిమిది మంది గల్లంతైన కార్మికుల కుటుంబాలకు తాత్కాలిక సహాయంగా ఒక్కొక్కరికి రూ. 15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించింది. ఈ కార్యక్రమం సంగారెడ్డి అదనపు కలెక్టర్ పి చంద్రశేఖర్ మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ రవీందర్ రెడ్డి సమక్షంలో జరిగింది.ఇప్పటివరకు ఆసుపత్రిలో చికిత్స పొందిన 30 మంది కార్మికుల్లో 17 మంది పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. మిగిలిన 13 మంది ఇంకా వైద్య సేవలు పొందుతున్నారు. సిగాచీ ఇండస్ట్రీస్ ఈ విషాద ఘటనలో బాధితులకు పూర్తి మద్దతు కల్పించేందుకు కట్టుబడి ఉందని వెల్లడించింది.జూలై 8న, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) అధికారులు పశామైలారం ఫెసిలిటీ తనిఖీలో సిగాచీ టీమ్ సహకరించింది.

## అమెజాన్ ప్రైమ్ డే 2025 ప్రారంభానికి ఒక్కరోజే!

అమెజాన్ ఇండియా 2025 ప్రైమ్ డే ను భారతదేశానికి కేవలం 24 గంటలే మిగిలి ఉన్నాయి. జూలై 12 నుండి 14 వరకు ప్రైమ్ సభ్యులు మూడు రోజుల పాటు మన్నించలేని డీల్స్, ప్రత్యేక విడుదలలు, బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన భారీ షాపింగ్ ఉత్సవాన్ని ఆస్వాదించనున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, కిచెన్, హోమ్, కిరాణా మరియు మరెన్నో విభాగాల్లో వేలాది కొత్త ఉత్పత్తులపై వేగవంతమైన డెలివరీతో కూడిన ప్రత్యేక డీల్స్ అందుబాటులో ఉంటాయి. వన్‌ప్లస్ 13, డీజేఐ ఆస్మో పాకెట్ 3, శామ్‌సంగ్ ఎస్9 ఎఫ్ఈ ట్యాబ్, గాలక్సీ వాచ్ 6 క్లాసిక్ వంటి సాంకేతిక గాడ్జెట్లపై అద్భుతమైన ధరలు ఉండగా, బ్యూటీ మరియు ఫ్యాషన్ విభాగాల్లో 60%-80% వరకు తగ్గింపులు లభించనున్నాయి. సఫారీ 70% జోట్ట్రా క్యూబ్ లగేజ్ వంటి కొత్త స్టైల్ ప్రొడక్ట్స్, అలాగే బ్యూటీ బ్రాండ్స్ నుండి ప్రత్యేక ఆఫర్లు, మరియు జ్యువెలరీ కొత్త కలెక్షన్లతో వినియోగదారులకు విస్తృత ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. కిరాణా, న్యూట్రిషన్, బేబీ కేర్, హోమ్ & కిచెన్ విభాగాల్లో 60% వరకు తగ్గింపులతో పాటు, అసుస్ ల్యాప్‌టాప్, స్లీప్ వెల్ మ్యాట్రెస్, మ్యాక్స్ ప్రో ట్రెడ్‌మిల్ వంటి హోమ్ యుప్లయన్సులపై పెద్ద ఆఫర్లు ఉన్నాయి. ప్రైమ్ సభ్యులకు బ్యాంక్ డిస్కౌంట్లతో పాటు క్యాష్‌బ్యాక్, నో కాస్ట్ ఈఎంఐ, అదనపు ప్రైమ్ కూపన్లు వంటి ప్రత్యేక ప్రయోజనాలు లభించనున్నాయి. 2025 ప్రైమ్ డే అన్ని రంగాల కస్టమర్ల కోసం ఒక మెగా షాపింగ్ ఫెస్టివల్‌గా మారనుంది.

## కెనరా బ్యాంక్ ₹96 లక్షల తో సహాయం



కెనరా బ్యాంక్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమం కింద హర్యానాలోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రికి ₹96.15 లక్షల సహాయాన్ని అందించింది. ఈ నిధులు చిన్నపిల్లల హృదయ సంబంధిత చికిత్సలకు అవసరమైన కీలక వైద్య పరికరాల కొనుగోలుకు ఉపయోగపడతాయి. ఈ సహాయంతో పుట్టుకతో గుండెలో రంధ్రం ఉన్న పసిపిల్లల ప్రాణాలు నిలుపబడతాయి. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ అభా సింగ్ యదువంశీ చెక్కును ఆసుపత్రి ట్రస్ట్ వివేక్ నారాయణ్ గౌరిక్ అందజేశారు. 70కి పైగా కస్టమర్లు, పిల్లల తల్లిదండ్రులు హాజరై కెనరా బ్యాంక్ సేవా తత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చివరగా వృక్షారోపణ కార్యక్రమంతో కార్యక్రమం ముగిసింది.

## హెక్సావేర్-అల్బువా జీవశాస్త్ర ఏఐ భద్రతలో భాగస్వామ్యం

జీవశాస్త్ర రంగంలో జనరేటివ్ ఏఐ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, హైదరాబాదులోని హెక్సావేర్ టెక్నాలజీస్ మరియు అమెరికా ఆధారిత అల్బువా సంస్థ భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం గుండా, ఏఐ ఏజెంట్లను భద్రతగా, నియంత్రితంగా, పరిశీలనకుగల పద్ధతిలో ఉపయోగించేందుకు అవసరమైన వ్యవస్థలను అందించనున్నారు. అల్బువా సెక్యూర్ ఇంటెలిజెన్స్ ప్లేన్ ద్వారా రోల్ బేస్డ్ కంట్రోల్, డేటా మాస్కింగ్, సెల్ఫ్-హీలింగ్ చెక్పాయింట్ వంటి అధునాతన భద్రతా లక్షణాలను అందించనుంది. ఇది హెచ్ ఐపిఎఎ, జిడిపిఆర్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఉండేలా గవర్నెన్స్‌ను బలపరుస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఏఐ ఆధారిత పరిశోధన మరియు క్లినికల్ డేటా నిర్వహణను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించగలగడం లక్ష్యంగా ఉంది.

## కర్నూలు లో బిగ్‌బాస్కెట్ పది నిమిషాల డెలివరీ ప్రారంభం

కర్నూలు, 11 జూలై, 2025: టాటా వ్యాపార విభాగం అయిన బిగ్‌బాస్కెట్ , దాని త్వరిత డెలివరీ సేవను కర్నూలు లో ప్రారంభించింది. ఇది కర్నూలు నగర షాపింగ్ అనుభవంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. కర్నూలు వాసులకు తాజా ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్ , వ్యక్తిగత సంరక్షణ, నిత్యావసరాలు సహా 10,000 కంటే ఎక్కువ ఉత్పత్తుల యొక్క విభిన్న శ్రేణి నుంచి ఎంచుకునే అవకాశాన్ని బిగ్‌బాస్కెట్ అందిస్తుంది, ఇవన్నీ ఆర్డర్ చేసిన కేవలం 10 నిమిషాల్లో డెలివరీ చేయబడతాయి. సౌకర్యాన్ని పునర్నిర్వచించటానికి , వినియోగదారులు అపూర్వమైన వేగంతో తమ ఇళ్ల నుండి కిరాణా సామాగ్రిని కొనుగోలు చేయడానికి వీలు కల్పించే రీతిలో ఈ సేవను రూపొందించడం జరిగింది.బిగ్‌బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్ - టైర్ 2, శ్రీ శశి శేఖర్ మాట్లాడుతూ, "కర్నూలుకు బిగ్‌బాస్కెట్ ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. మా ఇటీవలి విస్తరణలు గణనీయమైన రీతిలో సానుకూల స్పందనను చూపించాయి. కర్నూలు నివాసితులు 10 నిమిషాల డెలివరీ సౌకర్యం నుండి ప్రయోజనం పొందుతారని విశ్వసిస్తున్నాము. నేటి వేగవంతమైన జీవనశైలి యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం ద్వారా కస్టమర్ సంతృప్తిని పెంచడంలో మా అంకితభావాన్ని ఈ సేవ నొక్కి చెబుతుంది" అని అన్నారు. 10-నిమిషాల డెలివరీ సేవ పరిచయంతో, బిగ్‌బాస్కెట్ కర్నూలు లో తన కార్యకలాపాలను విస్తరించడం చేస్తూ, వేగవంతమైన, నమ్మదగిన , వైవిధ్యమైన డెలివరీ సేవలను అందిస్తోంది. ఈ చర్య ఈ ప్రాంతంలో గణనీయమైన వృద్ధిని పెంచుతుందని, కర్నూలు వాసులకు సౌకర్యం పరంగా కొత్త యుగానికి నాంది పలుకుతుందని భావిస్తున్నారు.

## పాఠశాల వయస్సులో బూస్టర్ టీకాల ప్రాముఖ్యత



పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియో వ్యాధుల నుండి రక్షణను కొనసాగించడానికి బూస్టర్ టీకాలు అత్యంత అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నతనంలో ఇచ్చిన టీకాల రోగనిరోధక శక్తి నాలుగు నుండి ఆరు సంవత్సరాల్లో తగ్గిపోవడంతో, ఈ దశలో బూస్టర్ డోస్ ఇవ్వడం తప్పనిసరిగా మారుతుంది. ఇది పిల్లలు ఎక్కువగా ఇతరులను కలుస్తూ సామాజికంగా ఉన్నప్పుడు వారికి ఆ రోగాల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. డాక్టర్ ఎల్. నాగేశ్వర్ రావు ఈ విషయంపై ప్రత్యేకంగా హెచ్చరిస్తూ, ఈ దశలో బూస్టర్ అవసరం ఎంత ముఖ్యమో వివరించారు. పోలియో వంటి వ్యాధులు పొరుగు దేశాల్లో కనిపిస్తున్న వేళ, భారతదేశంలో జనాభా స్థాయిలో రోగనిరోధకతను బలోపేతం చేయకపోతే ప్రమాదం ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్లను సిఫార్సు చేస్తోంది, ఇవి బహుళ వ్యాధుల నుండి రక్షణను అందిస్తాయి. పాఠశాలలు కూడా ఆరోగ్య రికార్డులపై దృష్టిపెడుతూ తల్లిదండ్రులకు జాగ్రత్తలు సూచిస్తున్నాయి. బూస్టర్ టీకాలు అందించడం ఆరోగ్యకరమైన బాల్యానికి అవసరమైన ముందుజాగ్రత్తగా పేర్కొనవచ్చు.

## ఐటీసీ మంగళదీప్ సిక్స్త్ సెన్స్ ప్యానెల్ విస్తరణ



ఐటీసీ మంగళదీప్, దృష్టిలోపంతో బాధపడే వ్యక్తులకు సాధికారత కల్పించేందుకు రూపొందించిన "సిక్స్త్ సెన్స్ ప్యానెల్"ను 180 మందికి విస్తరించింది. వీరిలో వివిధ విద్యా, వృత్తిపరమైన నేపథ్యాలు ఉన్నవారు పాల్గొంటున్నారు. దృష్టి లోపం ఉన్నవారిలో అధిక ఘ్రాణ సామర్థ్యం ఉంటుందన్న వైద్య ఆధారాలను పరిగణలోకి తీసుకొని, వారిని సువాసన పరీక్ష ప్రక్రియలో భాగస్వాములుగా చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం.2021లో ప్రారంభించిన ఈ ప్యానెల్ ద్వారా చెన్నై, ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, కోల్‌కతా వంటి నగరాల్లో శిక్షణ ఇవ్వబడింది. ఈ సభ్యులు సహకారంతో మంగళదీప్ శాండల్, రోజ్, లావెండర్, మ్యాగ్నోలియా వంటి కొత్త సుగంధ వేరియంట్లను అభివృద్ధి చేయగలిగింది. ఇటీవల, శిక్షణ పూర్తి చేసిన 30 మందిని గౌరవించడం ద్వారా సంస్థ వారి పాత్రను గుర్తించింది. ఐటీసీ ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, కొత్త ఘ్రాణ శిక్షణ ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్తోంది.

# మయన్మార్‌లో మఠంపై దాడి.. 23 మంది మృతి

**గత కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్యుద్ధం . సైన్యం,ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం**

**స్థానిక మఠంలో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులైన ప్రజలు**

**మయన్మార్:**మయన్మార్ లో అంతర్యుద్ధం కొనసాగుతోంది. గత కొంతకాలంగా మయన్మార్ లో అంతర్యుద్ధం కొనసాగుతోంది. సైన్యం,ప్రజాస్వామ్య అనుకూల శక్తుల మధ్య తీవ్ర పోరాటం జరుగుతోంది. ఈ క్రమంలో నిరాశ్రయులైన సుమారు 200 మంది సామాన్య ప్రజలు స్థానికంగా ఒక మఠంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ మఠంపై శుక్రవారం తెల్లవారుజామున దాడి జరిగింది. దీంతో 23 మంది మరణించారు. మరణించిన వారంతా నిరాశ్రయులైన పౌరులే కావడం గమనార్హం. మయన్మార్‌లోని సాగింగ్ ప్రాంతంలో ఉన్న లింటాలూ గ్రామంలోని ఓ మఠంపై తెల్లవారు జామున ఈ దాడి జరిగింది.ఇవి వైమానిక దాడులుగా తెలుస్తోంది. మయన్మార్ పాలకుల సైనిక జుంటా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ వైమానికి దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే జుంటా నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సాగింగ్ డిస్ట్రిక్ట్ పీపుల్స్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ హ్లాయింగ్ బ్వా , స్థానిక నివాసితుల కథనం ప్రకారం..మయన్మార్ పాలకుల సైనిక జుంటా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ వైమానికి దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో 23 మంది మృతిచెందారు. ఇందులో నలుగురు పిల్లలు కూడా ఉన్నారు. ఇంకా చాలా మంది గాయపడినట్లు స్థానికులు చెబుతున్నారు. మయన్మార్ అవిర్భావం నుంచి ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉంది. 2012లో నోబెల్ బహుమతి గ్రహీత ఆంగ్ సాన్ సూకీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి మయన్మార్ లో తీవ్ర అంతర్యుద్ధంలో కొనసాగుతోంది. సైనిక పాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు, ఆ తర్వాత సాయుధ తిరుగుబాటు దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘర్షణలో పౌరులే ఎక్కువగా నష్టపోతున్నారు.



# నేడు భారీ రోజ్‌గార్ మేళా

**ప్రభుత్వ విభాగాలు - వివిధ సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు ప్రధాని అభినందనలు**

**51,000 కి పైగా నియామక లేఖలను పంపిణీ చేయనున్నా ప్రధానమంత్రి మోడీ - వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పంపిణీకి ఏర్పాట్లు**

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 12న ఉదయం 11:00 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలు మరియు సంస్థలలో కొత్తగా నియమితులైన యువతకు 51,000 కి పైగా నియామక లేఖలను పంపిణీ చేస్తారు.
ఈ సందర్భంగా నియామకం పొందిన వారిని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రధానమంత్రి నిబద్ధతను నెరవేర్చే దిశగా రోజ్‌గార్ మేళా ఒక అడుగు.
యువతకు వారి సాధికారత మరియు దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను అందించడంలో రోజ్‌గార్ మేళా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న రోజ్‌గార్ మేళాల ద్వారా ఇప్పటివరకు 10 లక్షలకు పైగా నియామక లేఖలు జారీ చేయబడ్డాయి.
దేశవ్యాప్తంగా 47 ప్రదేశాలలో 16వ రోజ్‌గార్ మేళా జరగనుంది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో నియామకాలు జరుగుతున్నాయి.
దేశవ్యాప్తంగా ఎంపికైన కొత్త ఉద్యోగులు రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఆరోగ్య 00కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం, కార్మిక - ఉపాధి మంత్రిత్వ శాఖతో పాటు ఇతర విభాగాలు మరియు మంత్రిత్వ శాఖలలో చేరనున్నారు.



# సీఎం సిద్ధూను అవమానించిన కాంగ్రెస్

**రాహుల్ గాంధీ పై భాజపా విమర్శలు**



**న్యూఢిల్లీ :** కర్ణాటకలో అధికార మార్పుపై వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని కలవడానికి దిల్లీ వెళ్లగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. సొంత పార్టీ సీనియర్ నేత, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సిద్ధరామయ్య దేశ రాజధానికి వస్తే.. రాహుల్ ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించి పంపించేశారని భాజపా నేత అమిత్ మాలవీయ అన్నారు.కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని మాలవీయ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీరేంద్ర పాటిల్ ను ఆ పార్టీ ఇదే విధంగా అవమానించిందన్నారు. ఆయనను అప్పట్లో రాజీవ్ గాంధీ .. అప్రజాస్వామికంగా సీఎం పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. అందువల్లే నాడు కర్ణాటకలో కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ సీఎం పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నా.. రాహుల్ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని అన్నారు. కర్ణాటకలో సీఎం పీఠం మార్పుపై గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం విమర్శలకు దారి తీసింది. అయితే ఇటీవల కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ కావడం గమనార్హం.

# అమెరికా స్వయంకృతాపరాధం

**ప్రస్తుతం డాలర్‌కు ప్రత్యామ్నాయ పరిస్థితి -గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ**



**వాషింగ్టన్ :** ప్రత్యర్థి దేశాలను బెదిరించేందుకు అమెరికా చేపట్టే ఆర్థిక చర్యలే.. వాటిని డాలర్ ప్రత్యామ్నాయం వైపు నెడుతున్నట్లు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటీవ్ సంస్థ అభిప్రాయపడింది. ముఖ్యంగా అంతర్జాతీయ పేమెంట్స్ వ్యవస్థ స్విఫ్ట్‌ను ఉపయోగించకుండా నిషేధానికి గురైన రష్యా, ఇరాన్, వెనుజువెలా వంటి దేశాలు డాలర్లలో చెల్లింపుల స్వీకరణను నిలిపేసేలా చేసిందని వెల్లడించింది. దీంతో భారత్, చైనా వంటి దేశాలు వాటి కరెన్సీల్లోనే ట్రేడింగ్ చేస్తున్నాయని పేర్కొంది.
డాలరేతర కరెన్సీల్లో ట్రేడింగ్ చేస్తున్నందుకు బ్రిక్స్ దేశాలపై 10 శాతం పన్నును ట్రంప్ ప్రతిపాదించారు. వాషింగ్టన్ ఒంటెద్దు పోకడల వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న విషయాన్ని గుర్తించడం లేదని జీటీఆర్ఐ శుక్రవారం వెల్లడించింది.
"వివిధ దేశాలు డాలర్ నుంచి దూరంగా జరగడం తిరుగుబాటు కాదు. వారికి మిగిలింది అదొక్కటే మార్గం. రష్యా-చైనాల మధ్య 90శాతం వాణిజ్యం రూబుల్ లేదా యువాన్‌లలో జరుగుతోంది. భారత్ రూపాయలు, దిర్హామ్‌ల్లో రష్యా చమురు కొనుగోలు చేసినందుకు గాను చెల్లింపులు చేస్తోంది. చివరికి పెట్రో డాలర్ ఒప్పందం చేసుకొన్న సౌదీఅరేబియా కూడా డాలరేతర చమురు వ్యాపారానికి తెర తీసింది. అమెరికా ఆంక్షలే ఆయా దేశాలను తొలుత డాలర్ ప్రత్యామ్నాయాలు వెతికేటట్లు చేస్తోంది. ఇక బ్రిక్స్ దేశాలపై 10శాతం పన్ను.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే 500శాతం టారిఫ్‌లు అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను మరింత జటిలం చేస్తున్నాయి" అని జీటీఆర్ఐ అజయ్ శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు.
ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లోని 11,000 బ్యాంక్‌లను స్విఫ్ట్ వ్యవస్థ అనుసంధానిస్తుందని శ్రీవాస్తవ వెల్లడించారు. ఇది తటస్థ వేదికగా చెబుతారు. కానీ, అమెరికా ఒత్తిడి కారణంగా ఇరాన్, వెనుజువెలా, రష్యాలకు స్విఫ్ట్ సేవలను నిలిపివేశారన్నారు. దీంతో ఈ దేశాల నుంచి చమురు, గ్యాస్ కొనేవారు.. డాలర్‌కు ప్రత్యామ్నాయాలను ఎంచుకొని చెల్లింపులు చేస్తున్నారని చెప్పారు. ఇవి ఆయా దేశాల డాలర్ వ్యతిరేక విధానాలు కాదని.. రక్షణాత్మక వ్యవస్థలని చెప్పారు. వీటిని ప్రేరేపించేవి అమెరికా ఆంక్షలే అని వెల్లడించారు.డాలర్ల కొరత ఉన్న దేశాలతో ట్రేడ్ సెటిల్మెంట్లు రూపాయల్లో చేసుకొనేందుకు 2022లో ఆర్‌బీఐ అనుమతించింది. ఈక్రమంలో రష్యా బ్యాంకులు చమురు చెల్లింపుల సెటిల్మెంట్లు కూడా రూపీ అకౌంట్స్‌ను తెరిచాయి. మరోవైపు బ్రిక్స్‌కు కామన్ కరెన్సీని తీసుకురావాలన్న ప్రతిపాదనను భారత్, చైనాలు తిరస్కరించాయి. స్థానిక కరెన్సీల్లో ట్రేడింగ్ చేసుకొంటే.. డబుల్ డాలర్ కన్వెర్షన్లను తప్పించుకోవచ్చు.. అప్పుడు కనీసం 4శాతం వరకు అయ్యే ఖర్చు ఆదా అవుతుందని జీటీఆర్ఐ నివేదికలో అభిప్రాయపడింది. ఈవిషయాన్ని ఆయా దేశాలు గ్రహించేకొద్దీ స్థానిక కరెన్సీల్లోనే ట్రేడింగ్ జరుగుతుందని వెల్లడించింది.

# లూజ్ ఫాస్టాగ్ లపై కేంద్రం నిషేధం

**న్యూఢిల్లీ :** నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 'లూజ్ ఫాస్టాగ్' లను నిషేధించనుంది. లూజ్ ఫాస్టాగ్ ల సమాచారాన్ని టోల్ గేట్ కలెక్టివ్ ఏజెంట్లు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకి రిపోర్ట్ చేయాలని సూచించింది. జనరల్ గా వాహనదారులు తమ ఫాస్టాగ్ ను వెహికిల్ విండ్ షీల్డ్ పై అతికిస్తారు. అపుడు టోల్ గేట్ వద్ద స్కానర్లు వాటిని ఈజీగా స్కాన్ చేసే అవకాశం ఉంటుంది. అయితే కొంతమంది వాహనదారులు మాత్రం ఫాస్టాగ్ లను టోల్ గేట్ వచ్చినపుడు పర్సుల్నుంచి తీసి చూపిస్తున్నారు. దీనినే లూజ్ ఫాస్టాగ్ అంటారు. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోంది. దీనిని కట్టడి చేసేందుకు జాతీయ రహదారుల సంస్థ అలాంటి లూజ్ ఫాస్టాగ్ లపై చర్యలకు దిగుతోంది. ఇకపై అలాంటి ఫాస్టాగ్ లను బ్లాక్ లిస్టులోకి చేర్చనుంది. ఇందుకోసం ప్రత్యేక ఈమెయిల్ ఐడీని టోల్ ప్లాజా నిర్వాహకులకు అందజేసింది.




# భారతీయ విద్యార్థులకు మళ్లీ ట్రంప్ షాక్



న్యూఢిల్లీ : అమెరికా వెళ్లాలనుకునే వారికి ట్రంప్ సర్కార్ గట్టి షాక్ ఇచ్చింది. ట్రంప్ సర్కార్ కొత్తగా ప్రవేశపెట్టిన వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ యాక్ట్ కింద నాన్ ఇమిగ్రేషన్ వీసాల ఫీజును పెంచింది. ఈ ఫీజును రూ. 26 వేలకు పెంచింది. ఇది వచ్చే ఏడాది అంటే.. 2026 నుంచి అమల్లోకి రానుంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయులు సైతం ఈ ఫీజు చెల్లించాల్సి ఉంది. అంటే.. యూఎస్‌లో పర్యటన, ఉన్నత విద్య, ఉద్యోగం కోసం వెళ్లే వారు ఈ ఫీజు తప్పక చెల్లించాల్సి ఉంటుంది.అయితే పర్యాటన కోసం వెళ్లే వీసా ఫీజును రూ. 16 వేల నుంచి రూ. 40 వేలకు పెంచింది. యూఎస్ వీసా ఇంటిగ్రిటీ ఫీజ్ కింద 250 అమెరికన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రూ. 21,400 చెల్లించాలి. అయితే వీటిని వెనక్కి ఇవ్వరు. దీనికి సర్ ఛార్జ్ సైతం అదనంగా వసూల్ చేస్తారు. వీసా జారీ సమయంలో ఈ మొత్తాన్ని తప్పక చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి ఏటా ద్రవ్యోల్బణం ఆధారంగా ఈ ఫీజు ధరల్లో హెచ్చు తగ్గులు ఉండనున్నాయి.

**ఈ ఫీజులు ఎవరి చెల్లించాలంటే..?**

బీ 1, బీ 2 అంటే.. పర్యాటకం, వ్యాపార వీసాలు.. ఎఫ్, ఎమ్ అంటే.. స్టూడెంట్ వీసాలు.. హెచ్ 1 బీ అంటే వర్క్ వీసాలు.. జె అంటే విజిటర్ వీసాలకు తప్పకుండా ఈ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇక డిప్లమాటిక్ వీసా కలిగిన వారికి అంటే.. ఏ, జీ వీసా కలిగి వారికి ఈ ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీంతో విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పర్యటకులు, వ్యాపారం కోసం ప్రయాణాలు చేసే వారిపై ఈ ఫీజుల ప్రభావం పడనుంది.

# భారత్‌కు నష్టం కలిగిందనే ఒక్క ఆధారం చూపండి

**అజిత్ దోభాల్ సవాల్**

న్యూఢిల్లీ : 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు.
పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన దోభాల్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు.
ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు.
సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను దోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు.
పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు.
రష్యా చమురును డిస్కౌంట్‌లో భారత్ కొనకపోయి ఉంటే..: కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు.
భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని దోభాల్ పేర్కొన్నారు.
ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు.
పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.



# 22 మంది మావోయిస్టులు లొంగుబాటు

**రాయ్‌పూర్:** చత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులు శుక్రవారంనాడు లొంగిపోయారు. అబూజ్‌మడ్ ప్రాంతల్లో చురుకుగా ఉన్న వీరంతా నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ గిరియా, సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వీరిలో ఒక జంట కూడా ఉంది. కుతుల్, ఆమ్‌దయీ ఏరియా కమిటీలకు చెందిన ఈ సభ్యులు బస్తర్ ప్రాంతంలోని అటవీ జోన్లలో చిరకాలంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.37 లక్షల రివార్డు ఉంది.




**స్వాగతించిన సీఎం :**హింసను వీడి ప్రగతి మార్గాన్ని ఎంచుకుంటూ మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. లొంగిపోయిన 22 మంది నక్సలైట్లపై రూ.37.5 లక్షల రివార్డు ఉందని చెప్పారు. వీరిలో రూ.50,000 నుంచి రూ.8 లక్షల వరకూ రివార్డు ఉన్న వారున్నారని చెప్పారు. వీరంతా ఇప్పుడు మిలిటెన్సీకి దూరంగా జనజీవన స్రవంతిలోకి వచ్చారని హర్షం వ్యక్తం చేశారు. ఇంతవరకూ 1,476 మంది మావోయిస్టులు ప్రభుత్వానికి లొంగిపోయారని, 2025లో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పునరావాస విధానం, సంక్షేమ చర్యలతో గిరిజనుల్లో విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. ప్రజలకు సాధికారత కల్పించి అభివృద్ధికి బాటలు వేయడం ద్వారా వీరంతా తిరిగి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. శాంతి పథాన్ని ఎన్నుకున్న వారి జీవితాలను బాగుచేసేందుకు తమ ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. 2026 మార్చి 31 కల్లా నక్సలిజాన్ని నిర్మూలించేందుకు తామంతా దృఢ సంకల్పంతో ఉన్నట్టు చెప్పారు.

# బిహార్ ఎన్నికలకు బీజేపీ కుట్ర..

**రాహుల్ గాంధీ సంచలన ఆరోపణ**



**న్యూఢిల్లీ :** మహారాష్ట్ర తరహాలోనే ఇప్పుడు బిహార్ ఎన్నికలనూ హైజాక్ చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. దీని కోసం ఎన్నికల సంఘం కొత్త కుట్రను ప్రారంభించిందని విమర్శించారు. ఒడిశాలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. 'లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య మహారాష్ట్రలో కోటి మంది కొత్త ఓటర్లు చేరారు. ఈ ఓటర్లు ఎవరో, వారు ఎక్కడి నుంచి వచ్చారో ఎవరికీ తెలియదు? ఓటర్ల జాబితాలు, పోలింగ్ వీడియోగ్రఫీని అందించాలని ఎన్నికల సంఘాన్ని చాలాసార్లు అడిగాం. కానీ వారు దానికి సమాధానం చెప్పలేదు. బిహార్‌లోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉంది' అని వ్యాఖ్యానించారు.
బిహార్‌లో అవతకవకలకు పాల్పడేందుకు ఎన్నికల సంఘాన్ని బీజేపీ ఉపయోగంచుకుంటుందని ఆరోపించారు. ఒడిశా ప్రభుత్వంపైనా రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ఒడిశా గవర్నమెంట్ పేదల డబ్బును దొంగిలిస్తోందని మండిపడ్డారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కోసం ప్రధాని మోడీ ప్రజల నుంచి, ప్రభుత్వాల నుండి సేకరించిన వేల కోట్ల రూపాయలను మూడు నుంచి నాలుగు పెద్ద కంపెనీలకు ధారాదత్తం చేశారని ఫైర్ అయ్యారు.

# 15న ఇండియాలో టెస్లా షోరూం ప్రారంభం

**ముంబయిలో తొలి షోరూం ఆరంభించనున్న టెస్లా**




**ముంబై:** ఇండియన్ మార్కెట్‌లోకి అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా రాక డేట్ ఫిక్స్ అయ్యింది. భారత్‌లో తమ కార్ల విక్రయాలు ప్రారంభించడానికి మస్క్ టెస్లా కంపెనీ జులై 15న ముంబయిలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో టెస్లా షోరూంను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే 5 వై మోడల్ కార్లు ముంబయికి చేరుకున్నాయట. చైనాలోని షాంఘై నుంచి వాటిని తీసుకొచ్చినట్లు సమాచారం. అనంతరం దిల్లీలోనూ మరో షోరూం ఏర్పాటుచేయడానికి మస్క్ ప్లాన్‌లో ఉన్నాడు.
టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు 2021 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఈవీలపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని మస్క్ కంపెనీ డిమాండ్ చేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలు కొనుగోలు చేయాలని కేంద్రం షరతు పెట్టింది. ఇందుకు మస్క్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో టెస్లా ఎంట్రీ ఆలస్యమవుతూ వచ్చింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు మస్క్ ఆయనతో భేటీ అయ్యారు. దీంతో ఈ బిజినెస్ డీల్ కుదిరింది. ఈ విషయంలో ఎలన్ మస్క్ ట్రంప్‌తో విభేధించాడు.

# ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ )లో మరోసారి భూకంపం సంభవించింది. శుక్రవారం ఎన్సీఆర్ పరిధిలో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 3.7గా నమోదైంది. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, గురువారం కూడా ఎన్ సీఆర్ ప్రాంతాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం 9.04కు నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, హర్యానాతోపాటు పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.4గా నమోదైంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. హర్యానాలోని జజ్జర్‌కు ఈశాన్య దిశగా 4కిలోమీటర్ల దూరంలో, భూమి నుంచి 10కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. మరోవైపు ఈ రెండు భూకంపాల వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకపోవడం భారీ ఉపశమనం. భూకంప సమయాల్లో ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లను ఉపయోగించాలని సూచించింది.



# ఉజ్జయిని మహంకాళి బోనాలు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: జులై 13న జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. "బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశాం.

భక్తులు క్యూ లైన్లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని చెప్పారు.

# అన్ని భాషలు గౌరవిస్తాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వికసిత భారత్ కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాజ భాషా స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగం చేశారు. జాతీయభాషా విభాగం ఏర్పాటై 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఈ స్వర్ణ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఢిల్లీలో నిర్వహించగా రెండో కార్యక్రమాన్ని హైదరాబాద్ లో నిర్వహిస్తుండటం మనందరికీ గర్వకారణం. ఏ సంస్థకైనా.. 50 ఏళ్ల ప్రయాణం చాలా ప్రత్యేకమైనది. ఈ 50 ఏళ్లలో సాధించిన ప్రయాణాన్ని గుర్తుచేసుకోవడం, సంబరాలు చేసుకోవడం ఒక ఎత్తయితే.. భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకోవడం మరో కీలకమైన అంశం. గత 50 సంవత్సరాలలో హిందీ భాషను పాలన వ్యవస్థలో ఒక సహజ భాషగా మార్చే క్రమంలో రాజభాషా విభాగం అనేక చర్యలు తీసుకుంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శనంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో.. దేశవ్యాప్తంగా హిందీ, భారతీయ భాషలకు స్వర్ణయుగంగా ఈ 11 ఏళ్ల కాలాన్ని చెప్పుకోవచ్చు.రాజభాషా విభాగం ద్వారా భారతీయ భాషలు, మాతృభాషలతోపాటుగా హిందీ ప్రాచుర్యాన్ని పెంచేందుకు అనేక ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టింది.మన భారతీయ సంస్కృతిని, సంపన్న సంప్రదాయాలను, ప్రాచీన వారసత్వాన్ని బలపరిచేందుకు విదేశీ భాషలకు బదులుగా మన భారతీయ భాషల వాడకం ఎంతో అవసరం. ఈ విషయాన్ని మహానుభావులెందరో చాలా స్పష్టంగా తెలియజేశారు. మాతృభాష స్థానాన్ని ఎలాంటి ఇతర భాషా తీసుకోలేదని మహాత్మాగాంధీ హిందీభాషాభివృద్ధి అవసరమని మహర్షి దయానంద సరస్వతి గారు, భౌతికశాస్త్రాన్ని మాతృభాషలో నేర్పాలని ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ గారు, నేను శాస్త్రవేత్తగా ఎదిగేందుకు కారణం మాతృభాషలో విద్యాబోధనే అని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పడం, మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పడం ఇవన్నీ ప్రాంతీయభాషలకు గౌరవాన్ని ఇస్తూనే.. ఒక జాతీయ భాష ఉండాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి.

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించి మన భాషకు అంతర్జాతీయ గౌరవం తీసుకొచ్చారు. మన దేశంలో అనేక భిన్న భాషలు ఉన్నప్పటికీ, అందులోని భావన మాత్రం ఒకటే. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో "వందేమాతరం" "భారత మాతాకీ జై" నినాదాలు దేశమంతా ప్రతిధ్వనించాయి. భాషలు వేరు-వేరు అయినా, భారతీయులందరి భావన ఒక్కటేననడానికి ఇదొక ఉదాహరణ.అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో హిందీ, ఇతర భారతీయ భాషల ద్వారా ప్రజలతో సమన్వయం చేసుకుంటూ 'వికసిత భారత్, ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలను చేరుకునేందుకు అందుకే మనమంతా కలిసి ప్రయత్నించాలి. మన దేశంలోని ప్రజలందరిని తమ తమ మాతృభాషల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలకు అనుసంధానించడం చాలా అవసరం. అప్పుడే ప్రతి ఒక్కరూ



దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారు.

భారత దేశంలోని ప్రతి భాష మన సంస్కృతికి ఆభరణం వంటివని, వీటి మధ్య పరస్పర సహకారం, పరస్పర అనుసంధానతే ఉంటుంది తప్ప.. పోటీ ఉండదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చాలా సందర్భాల్లో పేర్కొన్నారు. మాతృభాషలలో విద్యను ప్రోత్సహించేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం హిందీలో మెడికల్ ఎడ్యుకేషన్ కోర్సులను ప్రారంభించింది. ప్రధాని మోదీ తమ వికసిత భారత లక్ష్యాల్లో భాగంగా.. మన వారసత్వంపై గర్వించాలని, బానిసత్వపు భావననుంచి బయటకు రావాలని చాలా స్పష్టంగా చెప్పారు. అందుకే మనం భాషా బానిసత్వం నుంచి బయటపడాలి. మన భారతీయ భాషలపై గౌరవం చూపాలి. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు కూడా.. 'హిందీకి వ్యతిరేకంగా చేసే ఏ ఉద్యమమైనా అది దేశాభివృద్ధికి అడ్డంకే' అని స్పష్టంగా చెప్పారు. అందుకే భారతీయ భాషలు.. మన సంభాషణలకు వేదిక, మన సంస్కృతి కి ప్రాణం. సంస్కృతం, ఒడియా, తమిళం లాంటి భాషలు వేలాది ఏళ్ల చరిత్ర కలిగిన భాషలు. ఇవి దేశానికి గుర్తింపు తీసుకురావడంతోపాటుగా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. అందుకే భిన్నత్వంలో ఏకత్వం లాగానే.. భాషావైవిధ్యత.. మన భాషాఐకమత్యానికి బాటలు వేసింది. ఇదే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. నరేంద్రమోదీ ప్రభుత్వం 11 భారతీయ భాషలకు 'ప్రాచీన భాష' హోదాను కల్పించింది. ఈ భాషలన్నింటికీ.. కనీసం 1500-2000 సంవత్సరాల చరిత్ర ఉంది. 2020లో తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానంలోనూ ప్రాంతీయ భాషలకు పెద్దపీట వేసింది. ప్రధానమంత్రి మోదీ గారు కూడా విదేశీ పర్యటలనల్లో హిందీలోనే మాట్లాడటం, వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నప్పుడు అక్కడి భాషలో మాట్లాడటం ఇవన్నీ భారతీయ భాషల గౌరవాన్ని పెంచే దిశగా తీసుకున్న నిర్ణయాలే.

ఈ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మనమంతా మన మాతృభాషల్లో మాట్లాడటం, మన దేశ భాషలను గౌరవించుకోవడం, చాలా అవసరం. ఇది మనందరి నైతిక బాధ్యత కూడా. జాతీయ ఐక్యతకు, సామాజిక సమరసతకు భారతీయ భాషల వినియోగం చాలా కీలకం. కాబట్టి మనమంతా మన మాతృభాషల సంరక్షణకోసం సంకల్పం తీసుకుని ముందుకు కదులుదాం.

## తెలంగాణ ప్రభుత్వంకు కృతజ్ఞతలు

**ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పాతల ప్రసాద్ నాయుడు**



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం కేటాయించాలని శుక్రవారం తెలంగాణ మంత్రి వర్గం సమావేశంలో నిర్ణయం తీసుకుంది.. తెలంగాణ ప్రభుత్వానికి ఎప్పుడూ బీసీలందరూ రుణపడి ఉంటారని ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పాతల ప్రసాదు నాయుడు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నీ కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇప్పించడంలో ఓబీసీ జాతీయ అధ్యక్షుడు ప్రసాదు నాయుడు కష్టం మరువలేనిదని ఆయన తిరగలేని గడప లేదని అలాగే పాలకపక్షం, ప్రతిపక్షం నాయకుల దగ్గరకు వెళ్లి బీసీల పడుతున్న బాధను వెల్లబోసుకున్నారు. ఆ ఫలితమే శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చిందిని అన్ని రాష్ట్రాల విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఢిల్లీలో జర్నలిస్టుల సమావేశాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 12వ తేదీన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సమావేశం,14న నేషనల్ పెన్షన్ స్కీం పై సీనియర్ జర్నలిస్టుల సమావేశం జరుగుతుందని ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. ఈనెల 12న ఢిల్లీలోని కాన్స్టిట్యూషనల్ క్లబ్ ఆఫ్ ఇండియా భవన్ లో ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సమావేశం, ఐఎఫ్ డబ్ల్యూజే అధ్యక్షుడు దివంగత కె. విక్రమ్ రావు సంతాపసభ జరుగుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ వ్యవహారాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా 14వ తేదీన కేరళ భవన్ లో నేషనల్ పెన్షన్ స్కీంపై సీనియర్ జర్నలిస్టుల ఫోరం సమావేశం జరుగుతుందని, ఇందులో పెన్షన్ స్కీంపై చర్చ జరుగుతుందని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా 60 ఏళ్ళకు పైబడిన రిటైర్డ్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ స్కీం ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ సమావేశాల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని,తెలంగాణ రాష్ట్రం నుంచి సమావేశాల్లోపాల్గొనేందుకు ప్రతినిధి బృందం శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి ఢిల్లీకి బయలుదేరినట్లు తెలిపారు. తమతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు కంతేటి రమాదేవి, మహ్మద్ రఫీ తదితరులు సమావేశాల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. సమావేశాల అనంతరం ప్రతినిధి బృందం పెన్షన్ స్కీం, జర్నలిస్టుల రైల్వే పాస్ పునరుద్ధరణ, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**● మైనింగ్‌లో వాటా ఇవ్వాలి ● రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి ● త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనలు ● వడ్డెర సంఘం జాతీయ నాయకుల డిమాండ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యా, ఉద్యోగ, రాజకీయపరంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి వడ్డెరులకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. వడ్డెరులను చైతన్య పర్చేందుకు రాష్ట్రవ్యాప్త పర్యటన చేయనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. శుక్రవారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ సంతాప సభలో 33 జిల్లాల ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు ఏడుకొండలు, పీట్ల శ్రీధర్, వేముల రామకృష్ణ, మొగిలి, వల్లెపు శివ, పిట్ల గోపాల్, లక్ష్మీకాంతయ్య, లోకనాథం, మారయ్య, వల్లెపు గణేష్ ,పల్లెకు, రమేష్, భవాని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో వెలిగి పోతున్న ఈ సమయంలో కూడా వడ్డెరుల బతుకులు ఆధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రెక్కాడితే కాని, డొక్కాడని బతుకులు మావి అన్నారు. ప్రభుత్వాలు, మారినా, పాలకులు మారినా మా బతుకులు మారడం లేదన్నారు. రాజ్యాంగపరమైన హక్కులు కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి తమ డిమాండ్లు సాధించుకుంటామని వారు పేర్కొన్నారు.



# ఇంజినీరింగ్ కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురు

**● ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుంది ● ఉత్తర్వులు జారీ చేసిన న్యాయస్థానం**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతివ్వాలని ఆయా కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై టీఏఎఫ్ఆర్సీ (తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ) నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆరువారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా ఓ తంతు నడుస్తోందంటూ టీఏఎఫ్ఆర్సీ తీరుపై నిన్న విచారణ సందర్భంగా హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏటా కాలేజీలు ఫీజుల పెంపునకు ప్రతిపాదనలు చేయడం, కౌన్సెలింగ్ పూర్తయి అడ్మిషన్లు చేపట్టేదాకా దానిపై టీఏఎఫ్ఆర్సీ సిఫారసులు చేయకపోవడం, కాలేజీలు కోర్టును ఆశ్రయించడం అన్నది ఏటా కొనసాగుతోందని వ్యాఖ్యానించింది. ఇంజినీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్ పీరియడ్ ఫీజులే 2025-26కు వర్తిస్తాయంటూ జారీ చేసిన జీవో 26ను సవాలు చేస్తూ గురునానక్, గోకరాజు రంగరాజు కాలేజీలతో పాటు సుమారు 11 కళాశాలలు గురువారం లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి పెంపుపై నిర్ణయం తీసుకోలేకపోవడం సరికాదన్నారు. డిసెంబరులో ప్రతిపాదనలు వస్తే జూన్ వరకు నిర్ణయం తీసుకోలేదని, 15 మంది సభ్యులదాకా ఉన్న కమిటీ నిర్ణయంలో జాప్యమెందుకన్నారు. టీఏఎఫ్ఆర్సీపై ఎందుకు ఒత్తిడి తీసుకురాలేదని, కౌన్సెలింగ్ పూర్తయ్యాక పిటిషన్లు వేయడమేమిటని కాలేజీలను ప్రశ్నించారు. కళాశాలల తరపున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ గత డిసెంబరులో ప్రతిపాదనలు సమర్పించామని, మార్చిలో కమిటీ సమావేశమైందని, అందులో తమ ప్రతిపాదనలు ఆమోదించిందని, దీనికి రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలే నిదర్శనమన్నారు. టీఏఎఫ్ఆర్సీ తరపు సీనియర్ న్యాయవాది పి.శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ కాలేజీలు 5,000 పేజీలతో ప్రతిపాదనలు సమర్పించాయని, వీటిని పరిశీలించడానికి సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో గత బ్లాక్ పీరియడ్లో వసూలు చేసిన మొత్తాన్నే ఈ ఏడాదికి సిఫారసు చేసిందన్నారు. ప్రభుత్వం తరపున రాహుల్రెడ్డి వాదనలు వినిపిస్తూ కాలేజీల్లో కొన్ని గత ఏడాది కంటే సుమారు 70 నుంచి 90 శాతం పెంపు అడుగుతున్నాయన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# కాళేశ్వరం ప్రాజక్టులో ఎలాంటి తప్పు జరుగలేదు

**● కమిషన్ను తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం ● కమిషన్ను కలిసి అదనపు సమాచారం అందించాం మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు అన్నారు. పీసీ ఘోష్ కమిషన్కు అదనపు సమాచారం అందించిన అనంతరం హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. కమిషన్ను కలిసి అదనపు సమాచారం అందించాం. కమిషన్ నిన్న సమయం ఇచ్చారు. నిన్న కేసీఆర్కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నాను అని కమిషన్ను రిక్వెస్ట్ చేయగా అంగీకరించారు. వారిచ్చిన సమయం ప్రకారం, ఈరోజు కమిషన్ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందించాం. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దృష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని హరీశ్రావు తెలిపారు. మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీ గారికి లేఖ రాశాను. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగాను.

కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారం క్రోడీకరించి నోట్ రూపంలో ఇవ్వడం జరిగింది. మా సమాచారం అధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆరు సార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్కు అందించాం. అంతే కాదు మూడు సార్లు శాసన సభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలను కమిషన్కు అందించాం. లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమం అయినటువంటిది.

ఆరు సార్లు క్యాబినెట్ అప్రూవల్ వివరాలను, మూడు సార్లు అసెంబ్లీ ఆమోదం, చర్చ వివరాలను కమిషన్కు డాక్యుమెంట్లతో సహా అందించామని హరీశ్రావు తెలిపారు. కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి, కానీ ప్రభుత్వం మాకు అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు. కమిషన్ను తప్పుదోవ పట్టించేలా వివరాలను ఈ ప్రభుత్వం అందిస్తుందనే అనుమానం మాకు ఉంది అని హరీశ్రావు పేర్కొన్నారు.

## కల్తీ కల్లు ఘటన ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే

**● సరియైన సమయంలో తనిఖీలు నిర్వహిస్తే ఈ ఘటన జరిగేది కాదు ● బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..బాధిత కుటుంబాలను ఆదుకోవాలి ● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కల్తి కల్లు ఘటన ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిందని, దీంతో 7మంది అమాయకుల ప్రాణాలు పోయాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ ఆరోపించారు. సరియైన సమయంలో సంబంధిత అధికారులు కల్లు కౌంపౌండ్లల్లో తనిఖీలు నిర్వహించి ఉంటే ఇలాంటి ఘటన జరిగేది కాదన్నారు.కూకట్ పల్లి లోని మద్యం కల్లు కాంపౌండ్ జరిగిన కల్తీ కల్లు తాగి 7 మంది అమాయక మధ్యతరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోయినా.. ఎక్సైజ్ శాఖ ఉన్నత స్థాయి అధికారులలో ఎలాంటి చలనం లేదన్నారు. సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉండాలని, ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని, అధికార యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని దశరథ్ డిమాండ్ చేశారు.



# పంచాయతీ స్థలాలపై తప్పుడు కథనం

**● ప్రతికూల వార్తను ఖండించిన సంబంధిత శాఖ ● పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ వివరణ**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: పంచాయతీ స్థలాలు ప్రైవేటుపరం?" అనే శీర్షికతో ఒక పత్రికలో వచ్చిన వార్తా కథనంలో హరిత సౌభాగ్యం (తెలంగాణ) ప్రాజెక్టు పలు ఆందోళనలు వ్యక్తం చేసారు. ఈ ప్రాజెక్ట్ కింద పంచాయతీ భూములు 30 సంవత్సరాలు కార్బన్ క్రెడిట్ పథకం ద్వారా ప్రైవేట్ సంస్థ కి అప్పగిస్తారనే ఆందోళన వ్యక్తమైంది. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పచ్చదనం 24% నుంచి 33%కి పెంచాలనే సంకల్పంతో పనిచేస్తోంది. పచ్చదనం పెరిగితే పర్యావరణానికి మేలు కలగడంతో పాటు గ్రామాల్లో రైతులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. హరిత సౌభాగ్యం ప్రాజెక్ట్ కేవలం మొక్కల పెంపకం ద్వారా కార్బన్ క్రెడిట్లు సంపాదించడం కోసం రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భూములపై ఎలాంటి హక్కులు ప్రైవేట్ సంస్థలకు ఇవ్వడం లేదు. భూముల యాజమాన్యంపై పంచాయతీలకు, భూ యజమానులకే పూర్తి హక్కులు ఉంటాయి.కేవలం రెండు సంవత్సరాల వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ ఒప్పందం కింద ఐఓఆర్ఏ కేవలం సాంకేతిక సహాయం మాత్రమే అందిస్తుంది. భూములపై ఏలాంటి హక్కులు ఐఓఆర్ఏకి లేవు. కేవలం కార్బన్ ప్రాజెక్టు నమోదు చేయడం, పర్యవేక్షించడం, పంచాయతీలకు, భూ యాజమానులకు లాభాలను ఆర్జించడం మాత్రమే ఆ సంస్థ పని. పంచాయతీలు తమ భూములపై సర్వ హక్కులను కలిగి ఉంటాయి. అన్ని జిల్లాలకు పంపిణీ చేసిన ఫార్మాట్లో స్పష్టంగా పేర్కొనబడింది: "ఈ ప్రాజెక్ట్ ద్వారా భూముల హక్కులు, వినియోగ హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితమయ్యేలా ఉండవు."

గ్రామ సభా సమావేశాల మినిట్స్, పంచాయతీ తీర్మానాలు, ఎన్వోసీలు వంటి పత్రాలు పూర్తిగా పారదర్శకత కోసం, సమాజపు భాగస్వామ్యం కోసం, కార్బన్ క్రెడిట్ నమోదు ప్రక్రియ కోసం అవసరమయ్యే విధంగా సేకరించబడుతున్నాయి. ప్రాజెక్ట్ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన సూచనలతో సమగ్రంగా, పారదర్శకంగా అమలు చేయబడుతోంది. గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద పెంచిన మొక్కల వివరాలను అప్లోడ్ చేయడానికి, వాటికి సంబంధించిన కార్బన్ క్రెడిట్లు గ్రామ పంచాయతీకి లభించే విధంగా సమ్మతం పొందుతున్నారు. ప్రాజెక్ట్ ద్వారా వచ్చే కార్బన్ ఆదాయం గ్రామ పంచాయతీలకే వస్తుంది.

భూమి హక్కులకు నష్టం లేకుండా, ఇది గ్రామాలకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారుతుంది. అందువల్ల, సాక్షి కథనం పేర్కొన్నట్లుగా భూ హక్కుల బదిలీ, 30 ఏళ్లపాటు ఐఓఆర్ఏకి కేటాయింపు వంటి ఆరోపణల్లో ఏలాంటి వాస్తవం లేదు. హరిత సౌభాగ్యం ప్రాజెక్ట్ లక్ష్యాలను, అమలు కు విరుద్దంగా సాక్షి కథనం ఉంది.

**పేదవారి కళను నెరవేర్చడమే**

## ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

**మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు.

**శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో**

ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫిజికల్ ఫిట్నెస్ కోసం సీఐఎస్సీఈ కీలక నిర్ణయం

**● 'యాక్టివ్ సీఐఎస్సీఈ' కార్యక్రమం జులై 15 నుంచి ప్రారంభం ● ఐసీఎస్సీ, ఐఎస్సీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఫిట్నెస్ పోర్టల్ ● ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి విద్యార్థులకు అమలు ● వెల్లడించిన ఏపీ, తెలంగాణ సీఐఎస్సీఈ రీజనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ థెరిసా**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డిజిటల్ స్క్రీన్లు, సెల్ఫోన్ గేమింగ్ వంటి కార్యకలాపాలతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించి, వారి శారీరక ఫిట్నెస్, క్రమశిక్షణ, మానసిక శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ (సీఐఎస్సీఈ) 'యాక్టివ్ సీఐఎస్సీఈ' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని జులై 15,నుంచి అమలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఐఎస్సీఈ రీజనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్. థెరిసా వెల్లడించారు.

ఈ కార్యక్రమం కింద ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు అన్ని విద్యార్థులకు ప్రత్యేక ఫిట్నెస్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయనున్నారు. ఈ పోర్టల్ ద్వారా విద్యార్థుల ఫిట్నెస్ స్కోర్లు, జీవనశైలి సూచికలు (ఆహారం, స్క్రీన్ టైమ్, నిద్ర), క్రీడా నైపుణ్యాల అభివృద్ధిని ట్రాక్ చేస్తూ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల (పీఈటీ) పర్యవేక్షణలో ఆన్లైన్ ఫిట్నెస్ రిపోర్ట్ కార్డులను జారీ చేయనున్నారు. ఈ రిపోర్ట్ కార్డులు విద్యార్థుల బేస్లైన్ ఫిట్నెస్ స్కోర్, విద్యా సంవత్సరాల్లో పురోగతి, క్రీడా నైపుణ్య బ్యాడ్జ్లు, ప్రతిభ గుర్తింపును సులభతరం చేస్తాయి.

సీఐఎస్సీఈ అనుబంధ పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలుకు డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బలోపేతం చేస్తూ, డేటా ఏకీకరణ ద్వారా విద్యార్థుల పర్యవేక్షణను సమర్థవంతంగా నిర్వహించనున్నారు. ఐసీఎస్ఈ (10వ తరగతి), ఐఎస్సీ (12వ తరగతి) పరీక్షల రిజిస్ట్రేషన్కు 'యాక్టివ్ సీఐఎస్సీఈ' కార్యక్రమంలో పాల్గొనడం తప్పనిసరి షరతుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమం కోసం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు ఆన్లైన్, ఆఫ్లైన్ శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు.

"'యాక్టివ్ సీఐఎస్సీఈ' ద్వారా ప్రతి విద్యార్థి శారీరక సామర్థ్యం, క్రీడా ప్రతిభను వెలికితీసి, చురుకైన, ఆరోగ్యకరమైన స్కూల్ వాతావరణాన్ని సృష్టిస్తాం. ఇది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుంది," అని థెరిసా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా ఉన్న 2,975కు పైగా సీఐఎస్సీఈ అనుబంధ పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు సీఐఎస్సీఈ అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020 లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడమే కాక, క్రీడలు, శారీరక శిక్షణ ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని పెంపొందించే దిశగా కీలక



అడుగుగా నిలుస్తుందని సీఐఎస్సీఈ రీజనల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పేర్కొన్నారు.

# జంగిల్ సఫారీ.. డాల్ఫిన్లతో విహారి



**విభిన్న పర్యాటకానికి సిద్ధమవుతున్న టూరిజం శాఖ**
**మారేడుమిల్లిలో జంగిల్ సఫారీ నిర్వహణకు సన్నాహాలు**
**అరకులోయ అందాలు - జలపాతాల సవ్వడులు**
**రుషికొండ తీరం నుంచి 2 కిమీ లోపల డాల్ఫిన్ల సందడులు**
**సందర్శకుల్ని తీసుకెళ్లేలా ప్రత్యేక ప్రాజెక్టుకు రూపకల్పన**

**పచ్చని అడవి.. అందాల సాగర తీరం.. చూస్తే ప్రకతి ప్రేమికులెవరైనా ఫిదా కావాల్సిందే. అడవుల్లో సాగే జంగిల్ సఫారీని ఆస్వాదించేందుకు ఆరాటపడే వారుండరంటే అతిశయోక్తి కాదు. మరి సాగర తీరంలో సుదూరం వెళ్లి. అక్కడ కాసేపు డాల్ఫిన్ల మధ్యలో గడిపితే.. వినడానికి ఎంతో ఉల్లాసంగా అనిపిస్తోంది కదా.. ఈ రెండు ప్రాజెక్టులపై విశాఖపట్నం టూరిజం అధికారులు కసరత్తులు చేస్తున్నారు. జంగిల్ సఫారీ మాదిరిగా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలోనూ.. డాల్ఫిన్ల విహారం రుషికొండ తీరంలోనూ ఎంజాయ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు .మరిన్ని వివరాలలోకి వెళితే...**





దట్టమైన అటవీ ప్రాంతంలో పచ్చని పచ్చిక బయళ్ల నడుమ వన్యప్రాణుల్ని వీక్షిస్తూ పర్యటిస్తుంటే ఆనందమే వేరు. ఓ వైపు సాగరతీరం, మరో వైపు చుట్టూ కొండలు, పచ్చని అందాలతో పర్యాటకులను ఆకట్టుకొనే నగరంగా విశాఖ పెట్టింది పేరు. బొర్రా, అరకు లోయల అందాలు, ఆహ్లాదాన్ని కల్గించే సాగరతీరాలు, గలగల పారే జలపాతాలు, ఆధ్యాత్మిక శోభను సంతరించే సింహాద్రి అప్పన్న ఆలయం, కైలాసగిరి, ఎర్ర మట్టిదిబ్బలు పర్యాటకుల మదిని ఇట్టే దోచుకుంటాయి. అందుకే విశాఖను ఆంధ్రా వూటీగాను, ఈస్ట్కోస్ట్ గోవాగానూ చెబుతుంటారు. ఎవరైనా విశాఖ వెళ్లారంటే చాలు.. బీచ్కు వెళ్లావా?.. అరకు అందాలను చూసొచ్చావా అంటూ అడుగుతుంటారు. అంటే, ఈ పర్యాటక ప్రాంతాలు ఎంతటి ప్రాచుర్యం పొందినవో, వాటి అందాలతో ఎంతమంది మదిని దోచుకున్నాయో చెప్పేందుకు ఇదో ఉదాహరణ మాత్రమే. సాగర జలాల్లో సందడి చేసే డాల్ఫిన్లని దగ్గరి నుంచి చూస్తే ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఉమ్మడి విశాఖలో ఇలాంటి విభిన్న అనుభవాల్ని సొంతం చేసుకోవాలని అనుకుంటున్న సందర్శకులకు టూరిజం శాఖ సరికొత్త డెస్టినీలను పరిచయం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకు మారేడుమిల్లి అటవీ ప్రాంతంతో పాటు విశాఖ రుషికొండ సమీపంలోని సాగరతీరాన్ని ఎంపిక చేసింది.

**ఎకో టూరిజంతో.. జంగిల్ సఫారీ...**

వైల్డ్ లైఫ్ని టూరిజం సెక్టార్లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్ని డిజైన్ చేశారు. జంగిల్ సఫారీ మాదిరిగా.. ఏపీలో మొట్టమొదటి సారిగా దీన్ని ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు మారేడుమిల్లి అటవీ ప్రాంతం సరైనదిగా గుర్తించారు. అడవిని ఏ మాత్రం ధ్వంసం చేయకుండా.. కొంత మేర రక్షణ వలయం ఏర్పాటు చేస్తారు. ఈ రక్షణ వలయంలోకి వాహనంలో పర్యాటకులు వెళ్తారు. అడవిలో ఉండే జంతువుల్ని దగ్గర నుంచి చూసి ఎంజాయ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. అనంతరం.. జంగిల్ సఫారీ నుంచి బయటికి వచ్చి.. కాసేపు రిఫ్రెష్ అయ్యేలా రెస్టారెంట్స్, కేఫ్లు రానున్నాయి. వీటన్నింటిలో స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకు కూడా టూరిజం అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జంగిల్ సఫారీని పర్యాటకులకు పరిచయం చేసేందుకు అధికారులు కూడా అడుగులు వేస్తున్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జంగిల్ సఫారీ కోసం 60 ఎకరాలు కేటాయించాలని అటవీ శాఖకు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు లేఖలు రాశారు. దీనిపై చర్చలు జరుపుతున్నారు. దీనికి అనుమతులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నారు.

**డాల్ఫిన్ల ప్రపంచానికి...**

విశాఖ రుషికొండ తీరం నుంచి సముద్రంలోకి కొంత దూరం వెళ్తే డాల్ఫిన్లు సందడి చేస్తుంటాయి. ఈ అరుదైన దశ్యాలు చాలాసార్లు స్కూబాడైవర్లు, సముద్ర సాహసికులు, మత్స్యకారులకు కనిపించాయి. ఈ ప్రాంతానికి సాధారణ ప్రజలు కూడా వెళ్లి.. డాల్ఫిన్లతో కాసేపు గడిపేలా కొత్త అనుభూతిని అందించే ప్రాజెక్టుకు కూడా అడుగులు పడుతున్నాయి. రుషికొండలో సూర్యోదయం అయిన తర్వాత. ఉదయం 7 నుంచి 8 గంటల ప్రాంతంలో బోటులో 2 కిలోమీటర్లు వెళ్లి.. డాల్ఫిన్లు సందర్శించే ప్రాంతంలో నిలుపుతారు. అక్కడ సందడి చేస్తున్న డాల్ఫిన్లని చూసి మురిసిపోయేలా పర్యాటకులకు అనుభూతి కలిగిస్తారు. అనంతరం తిరుగుపయనమైన టూరిస్టుని తీరానికి తీసుకురానున్నారు. అక్కడ.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టెంట్లలో సేదతీరుస్తారు. తీరం వెంబడే ఆర్టిఫిషియల్ సీ పాండ్ తయారు చేసి.. చేపల్ని, పీతల్ని పెంచుతారు. వాటిని లైవ్క్యాచింగ్ ఫిష్ గా పర్యాటకులే పట్టుకునే థ్రిల్ని అందిస్తారు. ఏ పర్యాటకులు పట్టుకున్న చేపలతో వారికే వండి.. రుచి చూపిస్తారు. ఇలా కొత్త ఆనందాల్ని పర్యాటకులకు పరిచయం చేయనున్నారు. అంతేకాకుండా.. ప్రొటెక్షన్ ఆఫ్ వైల్డ్ లైఫ్ కింద.. స్థానికులకు శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి కూడా కల్పించనున్నారు. ఇలా.. ఈ తరహా విభిన్న ప్రాజెక్టుకు సంబంధించి.. సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నారు. వీటికి వీలైనంత త్వరలో అనుమతులు తీసుకువచ్చేందుకు పర్యాటక శాఖ అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

**ట్రెక్కింగ్ మజా..**

అరకులోయకు వెళ్లాలంటే ఘాట్ రోడ్డే మార్గం. ఈ రోడ్డు పైనుంచి వెళుతున్నప్పుడు ఇరువైపులా కనిపించే దట్టమైన అడవులు మనసును తట్టిలేపుతాయి. సాహసం కోరుకునే వారికి ట్రెక్కింగ్ ఉండనే ఉంది. లోయలోకి వెళ్లే మార్గంలో కనిపించే అనంతగిరి కొండలు కాఫీ తోటలకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయి. అరకులోయ నుంచి 29 కిలోమీటర్ల దూరంలో ఉండే బొర్రా గుహల అందాలే వేరు. పర్యాటకుల కోసం కాటేజీలు, విడిది గృహాలు దొరుకుతాయి. అరకులోయను సందర్శించాలనుకునే పర్యాటకుల కోసం ఏపీ టూరిజం ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటిస్తోంది.

**ఎం.ఎస్. ప్రసాద్**
**ఉత్తరాంధ్రా ప్రత్యేక ప్రతినిధి, విశాఖపట్నం**









## అరకులోయ అందాలు



జలపాతాల సవ్వడి, సెలయేళ్ల హొరు.. ఎత్తైన కొండలు, కళ్ల తిరిగే లోయలు. కొండలన్నీ పచ్చని దుప్పటి కప్పుకున్నట్టు.. అడవంతా చిలకాకుపచ్చ చీర సింగారించుకున్నట్టు.. ఆహా ప్రకృతి అంటే ఇదేనేమో.. అనిపించేంత అందం.. మనసును మరో తీరాల్లోకి తీసేకెళ్లి ఆనందానుభూతులు పంచే ప్రదేశం ఏదైనా ఉంది అంటే.. అది తప్పకుండా అరకు మాత్రమే. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్టణానికి అతి దగ్గరలో ఉన్న ఈ ప్రదేశం వేసవిలో సేదదీరాలనుకునేవారికి అతి చక్కని చోటు. ఇక్కడి ప్రకృతి రమణీయత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలలో అరకులోయకు ఉన్న ప్రాముఖ్యం అంతా ఇంతా కాదు. ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయలో గడిపే ఒక్కరోజైనా ఏళ్ల తరబడి ఆ జ్ఞాపకాలు పదిలంగా ఉండిపోతాయి. స్టీల్ సిటీ విశాఖపట్నం నుంచి అరకులోయకు 112 కిలోమీటర్లు. నగరానికి తూర్పున ఉన్న కొండల్లో 3200 అడుగుల ఎత్తులో ఉందిది. దారిపొడవునా కనిపించే దట్టమైన అడవులు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తాయి. మల్బరీ తోటలు ఇక్కడ పెద్ద ఎత్తున కనిపిస్తాయి. ఇక పద్మాపురంలో ఉన్న బొటానికల్ గార్డెన్ను కూడా చూడాల్సిందే. అరకులో చూడాల్సిన వాటిలో మొదటి వరుసలో నిలిచేది గిరిజన మ్యూజియం. గిరిజనుల సంస్కృతీసంప్రదాయాలను ఈ మ్యూజియంలో మనం చూడొచ్చు. గిరిజనులు నిత్య జీవితంలో చేసే పనులు, వారు వాడే వస్తువులు, జీవం ఉట్టిపడే శిల్పాలు ఈ మ్యూజియంలో దర్శనమిస్తాయి. ఇక గిరిజనులు చేసే నృత్యాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. అరకు వెళ్లే దారిలో ఉన్న బొర్రా గుహల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వాటి అందం చూస్తే తప్ప ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. 1807లో ఈ గుహలను కనుగొన్నారు. గోస్తనీ నదీ ప్రవాహాలు వేల ఏళ్లపాటు సున్నపు రాయిని ఒరుసుకుంటూ ప్రవహించడం వల్ల ఈ గుహలు ఏర్పడ్డాయని పరిశోధనకారులు చెబుతారు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో లక్షలాది సంవత్సరాలకు పూర్వం ఆదిమానవులు నివసించినట్టు చరిత్ర కథనం. పర్యాటకులకు కనువిందు చేసే వీటిని గిరిజనులే కనుగొన్నారట. పర్యాటకులకు భూతల స్వర్గమైన అరకులోయను సందర్శించేందుకు దేశవ్యాప్తంగా పర్యాటకులు తరలివస్తారు. ఈ కారణంగానే అరకులోయ ఖ్యాతి ప్రపంచవ్యాప్తమైంది. సముద్రమట్టానికి 900 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ప్రాంతంలో అణువణువూ ప్రకృతి రమణీయతతో తొణికిసలాడుతుంటుంది. 36 కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ఈ అద్భుత ప్రదేశాన్ని జీవితంలో ఓసారైనా సందర్శించాల్సిందే.







# వన్డే కెప్టెన్‌గా గిల్?



గతేడాది నుంచి టీమిండియాలో భారీ మార్పులే జరుగుతున్నాయి. టీ20 ప్రపంచకప్‌-2024లో భారత్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ తో పాటు దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. హార్దిక్ పాండ్యాకు ఊహించని షాకిస్తూఈ క్రమంలో మరో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు ఊహించని షాకిస్తూ పవర్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్‌తో రోహిత్ స్థానాన్ని భర్తీ చేసింది భారత క్రికెట్ నియంత్రణ మండలి . టీమిండియా టీ20 కొత్త కెప్టెన్‌గా సూర్యకు పగ్గాలు అప్పగించగా.. అతడు ద్వైపాక్షిక సిరీస్‌లలో వరుస విజయాలు అందిస్తూ దూసుకుపోతున్నాడు.ఇక టీ20ల నుంచి తప్పుకొన్న తర్వాత టెస్టు, వన్డే జట్టు కెప్టెన్‌గా కొనసాగిన రోహిత్ శర్మకు వన్డేల్లో మోదం, టెస్టుల్లో ఖేదం అన్నట్లుగా పరిస్థితి మారింది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా టెస్టుల్లో 3-0తో క్లీన్‌స్వీప్ కావడంతో పాటు.. ఆస్ట్రేలియా పర్యటనలోనూ 3-1తో ఓడి పదేళ్ల తర్వాత బోర్డర్‌- గావస్కర్ ట్రోఫీని . టెస్టు రిటైర్మెంట్ ప్రకటనఈ రెండు సిరీస్‌లలో బ్యాటర్‌గా, కెప్టెన్‌గా పూర్తిగా విఫలమైన రోహిత్ శర్మ.. ఇంగ్లండ్ పర్యటనకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్‌లోనూ టెస్టులకు సారథిగా అతడే ఉంటాడని ముందుగా బీసీసీఐ లీకులిచ్చినా.. అనూహ్యంగా రోహిత్ నుంచి టెస్టు రిటైర్మెంట్ ప్రకటన వచ్చింది. అయితే, వన్డేల్లో మాత్రం తాను కొనసాగుతానని రోహిత్ శర్మ చెప్పగా.. బీసీసీఐ కూడా తమ వన్డే కెప్టెన్ అంటూ ఈ విషయాన్ని ధ్రువీకరించింది.టీమిండియా టెస్టు సారథిగా గిల్ ఇక రోహిత్ శర్మ తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి కూడా టెస్టులకు గుడ్‌బై చెప్పాడు. వీరిద్దరి కంటే ముందే.. అంటే ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నపుడే స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ కూడా వీడ్కోలు పలికాడు. ఈ క్రమంలో టెస్టుల్లో ప్రస్తుత టీమిండియాలో రవీంద్ర జడేజా సీనియర్‌గా ఉండగా.. జస్‌ప్రీత్ బుమ్రాకు పగ్గాలు అప్పగిస్తారని అంతా భావించారు.అయితే, పనిభారాన్ని తగ్గించే నిమిత్తం బుమ్రా నిర్ణయానుసారమే అతడి పేరును బోర్డు కెప్టెన్సీకి పరిగణనలోకి తీసుకోలేదు. ఈ క్రమంలో అనూహ్య రీతిలో యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ టీమిండియా టెస్టు సారథిగా ఎంపికయ్యాడు.చారిత్రాత్మ?క విజయంతో..ఇక కెప్టెన్‌గా తొలి టెస్టులోనే సెంచరీ బాది రికార్డులు సృష్టించిన గిల్.. తొలి ప్రయత్నంలో గెలుపును మాత్రం అందుకోలేకపోయాడు. అయితేనేం.. రెండో టెస్టులోనే చారిత్రాత్మ?క విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో డబుల్ సెంచరీ (269), సెంచరీ (161)తో చెలరేగి.. ఈ వేదికపై తొలిసారి భారత్‌కు గెలుపు అందించాడు.తదుపరి వన్డే సిరీస్‌లో కెప్టెన్‌గా గిల్! ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఆసక్తికర వార్త తెరమీదకు వచ్చింది. రెవ్‌స్పోర్ట్స్ జర్నలిస్టు ఒకరు.. "తదుపరి వన్డే సిరీస్‌లో గిల్ కెప్టెన్‌గా ఉండబోతున్నాడు" అని ట్వీట్ చేశారు. దీంతో రోహిత్ శర్మను తప్పించి గిల్‌కు వన్డే పగ్గాలు కూడా అప్పగిస్తారా? అనే చర్చ నడుస్తోంది. వన్డే వరల్డ్‌కప్‌-2027లో జరుగనున్న విషయం తెలిసిందే.అప్పటికి రోహిత్ శర్మకు 40 ఏళ్లు వస్తాయి గనుక.. అతడు ఆడకపోవచ్చని కొంత మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్‌తో పాటు.. కోహ్లి కూడా వరల్డ్‌కప్ టోర్నీ కంటే ముందే వన్డేలకూ గుడ్‌బై చెబుతాడంటూ కామెంట్లు చేస్తున్నారు. వీరిద్దరు ఇప్పటికే కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వాలని పేర్కొంటున్నారు.ఇకపై ఐపీఎల్‌లో మాత్రమే రో-కో కొనసాగితే చాలని అంటున్నారు. కాగా టెస్టు రిటైర్మెంట్ తర్వాత బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్ సందర్భంగా వీరిద్దరు రీఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. అయితే, బీసీసీఐ మాత్రం సెప్టెంబరులో జరగాల్సిన ఈ సిరీస్‌ను వాయిదా వేసింది. ఈ క్రమంలో నవంబరులో ఆస్ట్రేలియాతో పరిమిత ఓవర్ల సిరీస్ సందర్భంగా రోహిత్, కోహ్లి పునరాగమనం చేయనున్నారు. ఇంతలోనే రోహిత్ నుంచి పగ్గాలు గిల్ చేపట్టబోతున్నాడనే వదంతి సోషల్ మీడియాలో వ్యాపిస్తోంది.

# బుమ్రా దెబ్బకు బెయిల్స్ అవుట్



జస్ప్రీత్ బుమ్రా.. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్లలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రా బౌలింగ్ చేస్తున్నాడంటే ప్రత్యర్థి గుండెల్లో వణుకు పుట్టాల్సిందే. అతడు మరోసారి తన సత్తా ఎంటో నిరూపించుకున్నాడు.లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో జస్ప్రీత్ బంతితో మ్యాజిక్ చేస్తున్నాడు. రెండో రోజు ఆటలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌ను బుమ్రా ఔట్ చేసిన విధానం గురుంచి ఎంతచెప్పుకున్న తక్కువే. స్టోక్స్‌ను అద్భుతమైన బంతితో జస్ప్రీత్ క్లీన్ బౌల్డ్ చేశాడు.స్టోక్స్ మైండ్ బ్లాంక్..ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 86 ఓవర్ వేసిన బుమ్రా.. రెండో బంతిని రౌండ్‌ది వికెట్ నుంచి గుడ్ లెంగ్త్ డెలివరీగా సంధించాడు. ఆ బంతిని స్టోక్స్ డిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించాడు. ఔట్ సైడ్ ఆఫ్ దిశగా పడిన బంతి కొంచెం స్వింగ్ అవుతూ ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది.దీంతో ఒక్కసారిగా స్టోక్స్ బిత్తరపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. తొలి రోజు ఆటలో కూడా ఇదే తరహాలో హ్యారీ బ్రూక్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. స్టోక్స్‌ను ఔట్ చేసిన అనంతరం జో రూట్(104), క్రిస్ వోక్స్‌ను పెవిలియన్‌కు పంపాడు. మొత్తంగా ఇప్పటివరకు బుమ్రా నాలుగు వికెట్లు పడగొట్టాడు.లంచ్ బ్రేక్‌కు భారత స్కోరంతంటే?రెండో రోజు లంచ్ విరామం సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 353 పరుగులు చేసింది. క్రీజులో జేమీ స్మిత్(51), బ్రాడైన్ కార్స్(33) ఉన్నారు.జస్ప్రీత్ బుమ్రా.. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్లలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బుమ్రా బౌలింగ్ చేస్తున్నాడంటే ప్రత్యర్థి గుండెల్లో వణుకు పుట్టాల్సిందే. అతడు మరోసారి తన సత్తా ఎంటో నిరూపించుకున్నాడు.లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో జస్ప్రీత్ బంతితో మ్యాజిక్ చేస్తున్నాడు. రెండో రోజు ఆటలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌ను బుమ్రా ఔట్ చేసిన విధానం గురుంచి ఎంతచెప్పుకున్న తక్కువే. స్టోక్స్‌ను అద్భుతమైన బంతితో జస్ప్రీత్ క్లీన్ బౌల్డ్ చేశాడు.స్టోక్స్ మైండ్ బ్లాంక్..ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 86 ఓవర్ వేసిన బుమ్రా.. రెండో బంతిని రౌండ్‌ది వికెట్ నుంచి గుడ్ లెంగ్త్ డెలివరీగా సంధించాడు. ఆ బంతిని స్టోక్స్ డిఫెన్స్ ఆడటానికి ప్రయత్నించాడు. ఔట్ సైడ్ ఆఫ్ దిశగా పడిన బంతి కొంచెం స్వింగ్ అవుతూ ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది.దీంతో ఒక్కసారిగా స్టోక్స్ బిత్తరపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. తొలి రోజు ఆటలో కూడా ఇదే తరహాలో హ్యారీ బ్రూక్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. స్టోక్స్‌ను ఔట్ చేసిన అనంతరం జో రూట్(104), క్రిస్ వోక్స్‌ను పెవిలియన్‌కు పంపాడు. మొత్తంగా ఇప్పటివరకు బుమ్రా నాలుగు వికెట్లు పడగొట్టాడు.లంచ్ బ్రేక్‌కు భారత స్కోరంతంటే?రెండో రోజు లంచ్ విరామం సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 353 పరుగులు చేసింది. క్రీజులో జేమీ స్మిత్(51), బ్రాడైన్ కార్స్(33) ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆడాలి: కోచ్ హరేంద్ర సింగ్



న్యూఢిల్లీ: యువ క్రీడాకారిణులు మరింత బాధ్యతగా ఆడాల్సిన అవసరముందని భారత మహిళల హాకీ జట్టు ప్రధాన కోచ్ హరేంద్ర సింగ్ అన్నాడు. లేకుంటే జట్టు సీనియర్ ప్లేయర్లపై ఎక్కువ ఆధారపడాల్సి ఉంటుందని పేర్కొన్నాడు. మ్యాచ్‌కు ముందు ఎంత బాగా శిక్షణ పొందినా... ఒక్కసారి మైదానంలో అడుగు పెట్టాక అప్పటికప్పుడు వ్యూహాలు మార్చుకుంటూ ముందుకు సాగితేనే ఫలితాలు అనుకూలంగా వస్తాయని ఆయన వెల్లడించాడు. అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) ప్రొ లీగ్ యూరప్ అంచె పోటీల్లో భారత మహిళల హాకీ జట్టు ఎనిమిది మ్యాచ్‌ల్లోనూ ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.ఈ నేపథ్యంలో హరేంద్ర సింగ్ మాట్లాడుతూ... 'ప్రొ లీగ్‌లో యువ జట్టుతో బరిలోకి దిగాం. పలువురు అనుభజ్ఞులైన ప్లేయర్లు గాయాలతో యూరప్ అంచె పోటీలకు దూరమవడం ఫలితాలపై ప్రభావం చూపింది. ముఖ్యంగా డిఫెన్స్ మరీ బలహీనంగా మారింది. దీంతో ప్రత్యర్థులు సులువుగా గోల్స్ చేస్తూ జట్టుపై ఒత్తిడి పెంచారు. దీనిపై మరింత కృషి చేయాల్సిన అవసరముంది. అనుభవరాహిత్యం కారణంగా యువ ప్లేయర్లు తాము మైదానంలో ఎక్కడ ఉన్నాం... తమ బాధ్యత ఏంటి అనే విషయంలో కాస్త అయోమయానికి గురయ్యారనేది సుస్పష్టం. అందుకే పరిస్థితులకు తగ్గట్లు ముందుకు సాగాలి. లేకుంటే తిరిగి సీనియర్ ఆటగాళ్లపైనే భారం మోపాల్సి ఉంటుంది. ఫీల్డ్‌లో నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం పనికిరాదు. ఎంత వేగంగా స్పందిస్తే అంత మెరుగైన ఫలితం సాధించవచ్చు. ప్రత్యర్థి సర్కిల్‌లోకి ప్రవేశిస్తే... గోల్ పోస్ట్‌పై దాడులు చేసేందుకు వెరవకూడదు. పదేపదే దాడులు చేస్తూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడితేనే మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది' అని అన్నాడు. సీనియర్లు అందుబాటులో లేకే... అంతర్జాతీయ స్థాయిలో అపార అనుభవం ఉన్న ప్లేయర్లు వేర్వేరు కారణాలతో జట్టుకు దూరం కావడంతోనే యూరప్ అంచె పోటీల్లో భారత ఆటతీరు మరీ తీసుకట్టులా మారిందని హరేంద్ర సింగ్ అన్నాడు. 'ప్రొ లీగ్ ప్రారంభానికి ముందు సుశీలా చాను జట్టుకు దూరమైంది. నిక్కీ ప్రధాన్, ఉదిత గాయాలతో ఇబ్బంది పడుతుండటంతో వారికి విశ్రాంతినివ్వాల్సి వచ్చింది. దీంతో ముగ్గురు ప్రధాన డిఫెండర్లు లేకపోవడంతో మన రక్షణ పంక్తి బలహీనపడింది. యువ స్ట్రయికర్ సంగీత కుమారి కూడా గాయం కారణంగా జట్టుకు దూరమైంది' అని హరేంద్ర వెల్లడించాడు. ప్లేయర్ల మానసిక బలాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హరేంద్ర అన్నాడు. ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ప్లేయర్లకు మానసికంగా దృఢంగా ఉండేవిధంగా శిక్షణ ఇచ్చిన మోహన్ అనే వ్యక్తిని జట్టు సహాయక సిబ్బందిలో చేర్చినట్లు తెలిపారు. ఒత్తిడిని అధిగమించడం, తక్షణం స్పందించే గుణం వంటి పలు కీలక అంశాల్లో అతడి శిక్షణ మన ప్లేయర్లకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి 15 వరకు హాంగ్జౌ వేదికగా ఆసియ కప్ జరగనుండగా... ఆ లోపు ప్లేయర్లను మానసికంగా మరింత సంసిద్ధం చేస్తామని హరేంద్ర అన్నాడు. అవకాశాలను వినియోగించుకుంటేనే... ప్రొ లీగ్ యూరప్ అంచె పోటీల్లో భారత జట్టుకు ఎన్నో అవకాశాలు వచ్చినా... వాటిని సద్వినియోగ పరుచుకోలేకపోయింది. అనుభజ్ఞులు లేకపోవడంతో డిఫెన్స్ విభాగంలో వెనుకబడిన టీమిండియా... అటాకింగ్‌లోనూ ఆకట్టుకోలేకపోయింది. ముఖ్యంగా పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలచడంలో మనవాళ్లు మరింత దృష్టి పెట్టాల్సిన అవసరముంది. పెనాల్టీ కార్నర్‌ల విషయంలో చాలా మెరుగపడాల్సి ఉంది. మెరుగైన ప్రత్యర్థులతో తలపడుతున్నప్పుడు ప్రతి అంశంలో పక్కాగా ఉండాలి. అది లోపించడం వల్లే ప్రొ లీగ్ నుంచి ఉద్వాసన ఎదురైంది. అయితే ఇక్కడితో ఆగిపోము. ఈ లోపాలను సవరించుకొని మరింత బలంగా పుంజుకుంటాం. ప్రత్యర్థికి పదే పదే పెనాల్టీ కార్నర్ అవకాశాలు ఇవ్వడం దెబ్బకొట్టింది. అయితే సానుకూల అంశాలు కూడా ఉన్నాయి. మనకంటే మెరుగైన జట్లతో మ్యాచ్‌ల్లో సైతం అమ్మాయిలు ఆకట్టుకున్నారు. కొన్ని తప్పిదాలను పక్కన పెడితే ప్రపంచ స్థాయి ఆటతీరు కనబర్చారు. ఆసియా కప్ ప్రారంభానికి ముందే ఈ తప్పులను సరిదిద్దుకుంటాం. ప్లేయర్లకు పెద్దగా అనుభవం లేదు. వారిని నిందించాలనుకోవడం లేదు. ఏడుగురు ఆటగాళ్లకు ఇదే తొలి ప్రొ లీగ్' అని హరేంద్ర అన్నాడు.

# ఆరు స్థానాలు పడిపోయిన భారత్ ఫుట్‌బాల్ జట్టు



న్యూఢిల్లీ: అంతర్జాతీయస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫలమవుతోన్న భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు ప్రపంచ ర్యాంకింగ్స్‌లోనూ దిగజారింది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) గురువారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో భారత జట్టు ఆరు స్థానాలు పడిపోయి 133వ ర్యాంక్‌లో నిలిచింది. గత తొమ్మిదేళ్లలో భారత్‌కిదే అత్యల్ప ర్యాంక్ కావడం గమనార్హం. ఈ ఏడాది జూన్ 4న థాయ్‌లాండ్‌తో జరిగిన అంతర్జాతీయ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత బృందం 0-2 గోల్స్ తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో హాంకాంగ్ చేతిలో 0-1తో పరాజయం పాలైంది. భారత జట్టు నిరాశాజనక ప్రదర్శన నేపథ్యంలో హెడ్ కోచ్ మనోలో తన పదవి నుంచి వైదొలిగాడు. 2016 డిసెంబర్‌లో భారత జట్టు అత్యల్పంగా 135వ ర్యాంక్‌లో నిలువగా... 1996 ఫిబ్రవరిలో అత్యుత్తమంగా 94వ స్థానాన్ని దక్కించుకుంది. 1113.22 రేటింగ్ పాయింట్లతో భారత జట్టు ఆసియాలో 24వ స్థానంలో ఉంది. 210 దేశాలు ఉన్న 'ఫిఫా' ర్యాంకింగ్స్‌లో ప్రపంచ చాంపియన్ అర్జెంటీనా టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా... స్పెయిన్, ఫ్రాన్స్, బ్రెజిల్ జట్లు వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నాయి.

# మటుయిడి జువెంటస్ దాడిలో ఇద్దరు ఆటగాళ్ల పేర్లను బ్లేజ్ చపాడు



లీగ్ 1లో ఉన్న సమయంలో డేవిడ్ యూరప్‌లో అత్యంత డిమాండ్ ఉన్న స్ట్రైకర్లలో ఒకరిగా పరిగణించబడ్డాడు, అక్కడ అతని స్థిరమైన ప్రదర్శనలు అనేక అగ్ర క్లబ్‌ల నుండి ఆసక్తిని ఆకర్షించాయి. అతని బలమైన ఫామ్ ఉన్నప్పటికీ, లిల్లే అతని ఒప్పందాన్ని ముగించడానికి అనుమతించాడు, ఈ వేసవిలో అతన్ని ఉచిత బదిలీపై అందుబాటులో ఉంచాడు.అతని ప్రతినిధులు సాధ్యమయ్యే గమ్యస్థానాలను అన్వేషించడంతో బహుళ జట్లు ఫార్వర్డ్‌లో ఆసక్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. చివరికి, డేవిడ్ జువెంటస్‌తో దీర్ఘకాలిక ఒప్పందానికి కట్టుబడి ఉండాలని ఎంచుకున్నాడు, ఇది కొత్త ప్రచారానికి ముందు వారి దాడి ఎంపికలను రిఫ్రెష్ చేయడానికి క్లబ్ యొక్క వ్యూహంలో కీలక అడుగు.జువెంటస్ వారి ఫార్వర్డ్ లైన్‌ను తిరిగి రూపొందించాలని చూస్తోందిడేవిడ్ రాకతో, జువెంటస్ ఇప్పుడు వారి ర్యాంకుల్లోని ఇతర ఫార్వర్డ్‌ల గురించి నిర్ణయాలు తీసుకుంటుందని భావిస్తున్నారు. దుసాన్ వ్లాహోవిక్ బదిలీ ఊహాగానాలకు గురవుతున్నాడు మరియు క్లబ్‌లో అతని భవిష్యత్తు అనిశ్చితంగా ఉంది. అతను నిష్క్రమిస్తే, డేవిడ్ దాడిలో ప్రముఖ పాత్ర పోషించే స్థితిలో ఉంటాడు.భవిష్యత్తు ఇంకా పరిష్కరించబడని మరో ఆటగాడు రాండల్ కోలో మువానీ. గత సీజన్ రెండవ భాగంలో ఫ్రెంచ్ స్ట్రైకర్ జువెంటస్‌తో విజయవంతమైన రుణ వ్యవధిని ఆస్వాదించాడు. క్లబ్ ప్రపంచ కప్ ముగిసిన తర్వాత పారిస్ సెయింట్-జర్మైన్‌కు తిరిగి వచ్చిన తర్వాత, జువెంటస్ అతన్ని తిరిగి టురిన్‌కు తీసుకురావడంలో ఆసక్తిని కొనసాగిస్తోంది. క్లబ్ దాని ఎంపికలను అంచనా వేస్తున్నందున చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు.మటుయిడి డేవిడ్ మరియు కోలో మువానీ భాగస్వామ్యాన్ని ఆమోదించాడుబ్లేజ్ మటుయిడి కోలో మువానీ యొక్క సంభావ్య పునరాగమనానికి మద్దతుగా నిలిచాడు, అతని మరియు డేవిడ్ మధ్య భాగస్వామ్యం ఏమి అందించగలదో దానిపై విశ్వాసాన్ని వ్యక్తం చేశాడు. టుట్టోమెర్కాటోవెబ్ ఉదహరించినట్లుగా, మటుయిడి ఇలా అన్నాడు:"నేను అతని స్థానంలో ఉంటే నేను అక్కడే ఉంటాను. జువేలో మీరు ప్రతిరోజూ మెరుగుపడే అవకాశం ఉంది. జోనాథన్ డేవిడ్ రాకతో, వారు పరిపూర్ణ జంటను ఏర్పరచగలరని నేను ఆశిస్తున్నాను. అవి రెండు పరిపూరక ప్రొఫైల్‌లు."కోలో మువానీ తన రుణ వ్యవధిలో చేసిన సహకారాలు గుర్తించబడకుండా పోలేదు మరియు అతని పునరాగమనం రాబోయే సీజన్‌కు విలువైన బలోపేతం కావచ్చు. డేవిడ్ ఇప్పుడు జట్టులో ఉండటంతో, జువెంటస్ అత్యున్నత స్థాయిలో పోటీ పడగల దాడి చేసే లైన్‌ను నిర్మించడానికి కృషి చేస్తోంది.

# సెమీఫైనల్లో జ్యోతి సురేఖ, పర్ణీత్



మాడ్రిడ్: ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్‌%-%4 టోర్నమెంట్ మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ, పర్ణీత్ కౌర్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి జ్యోతి సురేఖ 147%-%144తో హజల్ బురున్ (తుర్కియే)పై, పర్ణీత్ కౌర్ 142%-%141తో క్యూర్ గిరిడి (తుర్కియే)పై విజయం సాధించారు. మరోవైపు రికర్వ్ విభాగంలో భారత జట్లకు నిరాశ ఎదురైంది. భారత పురుషుల, మహిళల జట్లు కనీసం మూడో రౌండ్‌కు కూడా చేరుకోలేకపోయాయి. ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ బొమ్మదేవర ధీరజ్, రాహుల్, నీరజ్ చౌహాన్‌లతో కూడిన భారత పురుషుల జట్టు రెండో రౌండ్‌లో 2%-6 (55-56, 54-57, 57-56, 54-%56) సెట్ పాయింట్ల స్కోరుతో జ్విక్ ఎలీ, మార్కస్ అల్మీదా, మథియాస్ గోమ్స్‌లతో కూడిన బ్రెజిల్ జట్టు చేతిలో ఓడిపోయింది. దీపిక కుమారి, అంకిత, గాథ ఖడకేలతో కూడిన భారత మహిళల జట్టు కూడా రెండో రౌండ్‌లోనే వెనుదిరిగింది. తొలి రౌండ్‌లో 'బై' పొందిన భారత జట్టు రెండో రౌండ్‌లో 3%-5 (58-54, 55-55, 54-55, 53-%54) సెట్ పాయింట్ల స్కోరుతో అమెలీ కార్డెయు, లీసా బార్బెలిన్, విక్టోరియా సెబాస్టియన్‌లతో కూడిన ఫ్రాన్స్ జట్టు చేతిలో ఓటమి పాలైంది.

# మూడో రౌండ్‌లో హారిక, హంపి



బతూమి (జార్జియా): మహిళల ప్రపంచకప్ చెస్ నాకౌట్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు, తెలుగు తేజాలు ద్రోణవల్లి హారిక, కోనేరు హంపి మూడో రౌండ్‌లోకి ప్రవేశించారు. నందిత (భారత్)తో జరిగిన రెండో రౌండ్‌లో హారిక 1.5%-%0.5తో... హంపి 1.5%-%0.5తో అఫ్రూజా ఖామ్‌దమోవా (ఉజ్బెకిస్తాన్)పై గెలుపొందారు. గురువారం జరిగిన రెండో రౌండ్ రెండో గేమ్‌లో హారిక 37 ఎత్తుల్లో నందితను ఓడించగా... అఫ్రూజాతో గేమ్‌ను హంపి 44 ఎత్తుల్లో 'డ్రా' చేసుకుంది. బుధవారం జరిగిన తొలి గేమ్‌లో అఫ్రూజాపై హంపి నెగ్గగా... నందితతో గేమ్‌ను హారిక 'డ్రా' చేసుకుంది. భారత్‌కే చెందిన వైశాలి, దివ్య దేశ్‌ముఖ్ కూడా మూడో రౌండ్‌కు చేరుకున్నారు. మరో ముగ్గురు భారత ప్లేయర్లు వంతిక అగర్వాల్, పద్మిని రౌత్ మూడో రౌండ్‌లో చోటు కోసం నేడు టైబ్రేక్ గేమ్‌లు ఆడనున్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## హైదరాబాద్‌లో 'ఆంధ్రా కింగ్ తాలూకా'

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. నెల రోజుల కొత్త షూటింగ్ షెడ్యూల్ హైదరాబాద్‌లో నిర్మించిన సెట్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం, రామ్, భాగ్యశ్రీ బోర్సే పై ప్రేమ సన్నివేశాలను నైట్ బ్యాక్ డ్రాప్ లో చిత్రీకరిస్తున్నారు. ఈ నైట్ షెడ్యూల్ 10 రోజుల పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత క్లైమాక్స్, ఇతర కీలక సన్నివేశాలను చిత్రీకరించడానికి టీం20 రోజులు దే లైంకి షూటింగ్ షిఫ్ట్ అవుతుంది. ఈ చివరి షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ పూర్తవుతుంది. ఈ సినిమాలో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలని పెంచింది. టాప్ టెక్నీషియన్స్ తో ఈ ప్రాజెక్ట్ అత్యున్నత స్థాయి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా.



## 'ఓజీ' షూటింగ్ పూర్తి



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్ర గంభీరగా అలరించనున్న చిత్రం 'ఓజీ'. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ 'ఓజీ' చిత్రీకరణ పూ-ర్తయిందని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్మాతలు ఒక ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేశారు. వర్షంలో తడుస్తూ కారు దిగి గన్ తో ఫైర్ చేస్తున్న పవన్ కళ్యాణ్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

సుజీత్ దర్శకత్వం వహిస్తున్న 'ఓజీ' ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో అడుగు పెట్టనుంది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుల్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియ రెడ్డి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్ తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న 'ఆర్ఆర్ఆర్'ను నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ లో ఈ చిత్రం రూపొందుతోంది. డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. 2025లో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా ఇప్పటికే 'ఓజీ' ప్రశంసించబడుతోంది. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఫ్రేమ్ ని అద్భుతంగా మలిచేలా సాంకేతిక బృందం కృషి చేస్తోంది. పవన్ కళ్యాణ్ సరైన యాక్షన్ సినిమా చేస్తే బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు నమోదవుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అలాంటి సంచలన చిత్రంగా 'ఓజీ' రూపుదిద్దుకుంటోంది.

## 'కేడీ ది డెవిల్' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది

కన్నడ యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా హీరోగా కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మాత వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ ఎత్తున నిర్మించిన చిత్రం 'కేడీ ది డెవిల్'. ఈ సినిమాను ప్రేమ్ తెరకెక్కించారు. ఈ



మూవీలో ధృవ సర్జాకు జోడిగా రీష్మా నానయ్య నటించారు. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సంజయ్ దత్, శిల్పా శెట్టి, నోరా ఫతేహి వంటి వారంతా ముఖ్య పాత్రల్ని పోషించారు. గురువారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో.. ధృవ సర్జా మాట్లాడుతూలి .. "కేడీ' కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా కెమెరామెన్ విలియం, మా నిర్మాత వెంకట్, సుప్రిత్, మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ అందరికీ ధన్యవాదాలు. నాకు సంజయ్ దత్ గారు అంటే ఎంతో ఇష్టం. ఆయనతో పని చేయడం ఆనందంగా ఉంది. శిల్పా శెట్టి వంటి యాక్టర్లతో పని చేయడం ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. సెట్స్ మీద ఆమె మా యాక్టింగ్‌ను కరెక్ట్ చేస్తుంటారు. రీష్మా మంచి నటి. మా మూవీ త్వరలోనే రాబోతోంది. అందరూ చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

## " K-ర్యాంప్" గ్లింప్స్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " 'K-ర్యాంప్" ". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " 'K-ర్యాంప్" ' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఓ స్పెషల్ వీడియోతో "K-ర్యాంప్" సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 14న ఈ గ్లింప్స్ రిలీజ్ చేయబోతున్నారు. కొచ్చి పోర్ట్ లొకేషన్ లో కిరణ్ అబ్బవరం, దర్శకుడు జైన్స్ నాని మధ్య సరదా సంభాషణతో రూపొందిం చిన ఈ అనౌన్స్ మెంట్ వీడియో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న ""K-ర్యాంప్" మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

### బెస్ట్ ఫిల్మ్ గా

## ఓ భామ అయ్యో రామ

ఆడియన్స్ మనసు గెలిచిన ఎమోషనల్ ఎంటర్‌టైనర్. "ఓ భామ అయ్యో రామ" చిత్రం థియేటర్లలో సందడి చేస్తోంది. దర్శకుడు అవుదామనుకున్న సుహాస్ పాత్ర ని భామ పాత్ర లో నటించిన మాళవిక ఎలా తన ప్రయత్నానికి తొడ్పడింది, ఎలా సుహాస్ ని దర్శకుడిగా నిలబెట్టింది అనేది సినిమా లో ముఖ్యాంశం.. ఈ సినిమా లో మళయాల భామ మాళవిక అందానికి , నటనకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.. సుహాస్ ని దర్శకుడి గా చేసే ప్రోసస్ లో మాళవిక, సుహాస్ ల మద్య వచ్చే సన్నివేశాలు థియోటర్స్ లొ విజిల్స్ పడేలా చేస్తున్నాయి.. మధ్యలొ వచ్చే కొన్ని ప్యారడి కథ లు కడుపుబ్బ నవ్విస్తున్నాయి.. మళయాలం లొ జో చిత్రం తొ యువత



హ్రుదయాల్లొ విపరీతమైన క్రేజ్ ని సంపాయించిన మాళవిక ఈ సారి తెలుగు చిత్రం ఒ భామ అయ్యో రామ తొ కుర్రకారు హర్టు లొ ప్లేస్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ ఒక్కసారైనా మాళవిక కొసం దియెటర్స్ కి వెళ్ళాలని ఫిక్స్ అయ్యిపోయారు.. మెదటి సారి కమెడియన్ ఆలీ చాలా ఎమోషనల్ పాత్ర లొ కన్నీళ్ళు తెప్పించారు.. సినిమా నేపధ్యం లొ సాగే ఈ కథ లొ క్రేజి దర్శకులు మారుతి, హరీష్ శంకర్ లు చక్కటి మెసెజ్ ఇచ్చే పాత్రలొ కనిపించారు.. ఈ ప్రపంచం లొ నేనొక్కదాన్నే అందగత్తే ని అని హీరోయిన్ చెబుతుంటే కుర్రకారు మనసు పులకిరించిపోతుంది.. మాళవిక క్యూట్ నెస్ కి ఫిదా అయిపోయారు..

### ఆగస్ట్ 29న

## "మైనే ప్యార్ కియా"

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మలయాళ చిత్రం మైనే ప్యార్ కియా ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఇటీవల అధికారికంగా ఆవిష్కరించింది, ఇది రొమాన్స్, కామెడీ మరియు సస్పెన్స్‌లతో కూడిన



థ్రిల్లర్, ఫన్నీ ఎలిమెంట్స్ తో కూడిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు మరియు రచయిత ఫైజల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని స్పైర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సంజు ఉన్నితన్ నిర్మించారు, ఈ చిత్రం ఇండస్ట్రీ హిట్ మందాకిని తర్వాత కంపెనీ యొక్క నాల్గవ ప్రధాన వెంచర్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. రిచ్ మేకింగ్ వాల్యూస్‌తో ఎంటర్టైనర్‌గా ఈ సినిమా రూపొందించ బడింది. ప్రేక్షకులకు ఎంగేజింగ్‌గా ఫీల్ అయ్యే అంశాలు ఈ సినిమాలో చాలా ఉండబోతున్నాయి. హీరో, హీరోయిన్ హృదు హరూన్ మరియు ప్రీతి ముకుందన్ రిలీజ్ పోస్టర్ లో డిఫరెంట్ లుక్ కనిపిస్తున్నారు. అలాగే వాళ్ళ ఫ్రెండ్స్ గ్యాంగ్ కూడా పోస్టర్ లో ఒక ప్రమాదంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. పోస్టర్ చూస్తుంటే సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఉంది. ఒక లవ్ స్టోరీలో ఉండాల్సిన అన్ని అంశాలు ఈ సినిమాలో ఉండబోతున్నాయి. ఆగస్ట్ 29న థియేటర్లలో విడుదల కానున్న మైనే ప్యార్ కియా ఒక రొమాంటిక్ కామెడీ-థ్రిల్లర్‌గా నిలుస్తుంది, హృదయాన్ని హత్తుకొనే అంశాలతో పాటు, హాస్యం మరియు ఉత్కంఠభరితమైన అంశాలు ఈ సినిమాలో ఉ ండబోతున్నాయి.

## 'సార్ మేడమ్' టైటిల్ టీజర్



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. "%ూా =బస్త్రవఎ ాశీజవ హ్శీతీఎ%" అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'సార్ మేడమ్' టైటిల్ విడుదల చేశారు. ఈ టీజర్ పెళ్లికి ముందు ఓ అమ్మాయికి మెట్టినింటి వాళ్లు చెప్పే మాటలతో మొదలై.. భార్యభర్తల మధ్య జరిగే ఫన్నీ గొడవతో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ మధ్య సాగే సంభాషణలు ప్రేక్షకుల్ని అలరించాయి. టీజర్ ప్రారంభంలో వంట మాస్టర్‌లా కనిపించిన విజయ్ సేతుపతి చివర్లో గన్ పట్టుకొని మాస్ యాక్షన్ లుక్ కనిపించడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. టీజర్ విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ పెర్ఫార్మెన్స్ హైలెట్ గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్ ఫ్యామిలీ జానర్ లో ఒక యూనిక్ స్టోరీతో వస్తున్నారని టీజర్ చూస్తే అర్ధమౌతోంది. టైటిల్ టీజర్ కి సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో యోగి బాబు, ఆర్.కె. సురేష్, చెంబన్ వినోద్ జోస్, శర్వణన్, దీప ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'సీతా పయనం' నుంచి ఏ ఊరికెళ్తావే పిల్లా సాంగ్

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్, నిరంజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. గద్దర్ భార్య విమలా గద్దర్ ఈ సినిమా నుంచి ఏ ఊరికెళ్తావే పిల్లా పాటను లాంచ్ చేసారు. కనకవ్వ, గంగవ్వ, జోగిని శ్యామల, బేబీ లాంటి జానపద కళాకారుల సమక్షంలో సీత పయనం టీం అందరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నల గద్దర్ కూడా పాల్గొన్నారు. అనూప్ రూబెన్స్ ఈ సాంగ్ ని ఎనర్జిటిక్ ఫోక్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాహుల్ సిప్లిగంజ్, మధు ప్రియ హై ఎనర్జీ వోకల్స్ కట్టిపడేశారు. చంద్రబోస్ సాహిత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## 'జూనియర్' హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్



జూనియర్' సినిమాతో సిల్వర్ స్క్రీన్‌లోకి అరంగేట్రం చేస్తున్న కిరీటి రెడ్డి టీజర్‌లో తన ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్ తో స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశాడు. ఈ యూత్ అండ్ హై-ఎనర్జీ ఎంటర్‌టైనర్ కు రాధా కృష్ణ దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించారు. జూలై 18న రిలీజ్ కానుండటంతో టీం ప్రమోషన్స్ దూకుడు పెంచింది. పాటలు కూడా చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ఈరోజు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అభిని తల్లిదండ్రులు చాలా గారభంగా చూసుకుంటారు. తండ్రి అభిని ఎంతో ప్రేమతో చూస్తాడు. కాలేజ్‌కి వచ్చిన తర్వాత క్లాస్‌మేట్ స్ఫూర్తిని ప్రేమించేస్తాడు. అప్పటి వరకు అభి జీవితం హ్యాపీగా, ఎలాంటి బాధ్యతలూ లేకుండా సాగుతుంది. కానీ, తన తండ్రి ఊరిలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్న తర్వాత జీవితం పూర్తిగా మారుతుంది. దర్శకుడు రాధాకృష్ణ ఈ సినిమాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్, రొమాన్స్, మంచి ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఫాదర్-సన్ ఎమోషనల్ ట్రాక్, జెనీలియా పాత్ర, ఊరి బ్యాక్‌డ్రాప్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను ఒక మాస్ అండ్ క్లాస్ ఆడియన్స్‌కి నచ్చే కమర్షియల్ ఎంటర్‌టైనర్ గా నిలబెట్టాయి.

## 'VISA - వింటారా సరదాగా'

ఒక వైపు అగ్ర కథానాయకులతో భారీ చిత్రాలు చేస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్యమైన చిత్రాలను నిర్మిస్తోంది ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. సితార సంస్థ నుంచి వస్తున్న మరో విభిన్న చిత్రం '%ఎ×ూూ% - వింటారా సరదాగా'. '%ఎ×ూూ% - వింటారా సరదాగా' ఫస్ట్ లుక్ తాజాగా విడుదలైంది. వినోదం, ప్రేమ, భావోద్వేగాలతో నిండిన ఓ సరికొత్త యూత్‌ఫుల్ రైడ్‌ను వాగ్దానం చేస్తున్నట్టుగా ఈ ఫస్ట్ లుక్ ఉంది. అమెరికా నేపథ్యంలో సాగే ఈ చిత్రం.. విదేశాలలో చదువుతున్న భారతీయ విద్యార్థుల జీవితాలను, వారి కలలను, సందిగ్ధతలను, స్నేహాలను మరియు మధుర క్షణాలను ప్రేక్షకుల మనసుకి తాకేలా చూపించనుంది. యువత మెచ్చేలా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి నూతన దర్శకుడు ఉద్భవ్ దర్శకత్వం వహిస్తున్నారు. అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం విదేశాల్లోని విద్యార్థి జీవితంలోని ఎత్తుపల్లాలను ప్రతిబింబిస్తుంది. చదువు, సాంస్కృతిక మార్పులు, ప్రేమ, భావోద్వేగం ఇలా ప్రతి అంశాన్ని సృజిస్తూ ఈ తరానికి నచ్చేలా పూర్తి వినోదాత్మకంగా ఉంటుంది. హృద్యమైన కథతో రూపొందుతోన్న ఈ యూత్‌ఫుల్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



## పూజా హెగ్డే ది ఎక్స్‌ప్లోజివ్ స్పెషల్ నంబర్ మోనికా

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. మోనికా అనే ఈ పాట ఎక్స్‌ప్లోజివ్ నెంబర్ గా అదరగొట్టింది. సముద్ర నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ పాటలో పూజా హెగ్డే రెడ్ కలర్ డ్రెస్ లో, ప్రతి ఫ్రేమ్‌ను తన అద్భుతమైన మూవ్స్ తో కట్టిపడేసింది. ఆమెతో పాటు సౌబిన్ షాహిర్ కూడా కనిపించడం ట్రాక్‌కు ఫన్ ఎనర్జీ తీసుకువచ్చింది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మరో చార్ట్‌బస్టర్‌ను కంపోజ్ చేశారు. అనిరుధ్, శుభలక్ష్మి కలసి హై ఎనర్జీతో పాడిన ఈ సాంగ్ లో అసల్ కోలార్ రాప్ ఫ్రెస్ నెస్ యాడ్ చేసింది. కూలీ మూవీలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్ వంటి పవర్‌హౌస్ స్టార్స్ నటించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.